www.suryaa.com
సూర్య 19 వ వసంతంలోకి ...

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ https://www.suryaepaper.com
మంగళవారం | 27 జనవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 97
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం నవమి సా.4.53, భరణి ఉ.9.28, వర్జ్యం రా.8.38 నుంచి 10.07 వరకు రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు
దుర్ముహూర్తం ఉ.8.48 నుంచి 9.31 వరకు తిరిగి రా.10.47 నుంచి 11.39 వరకు

## భారత్ విజయంతో
# ప్రపంచం సుస్థిరం

● గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా ● నేడు ప్రధాని మోడీతో శిఖరాగ్ర భేటీ ● భారత్ ఈయూ వాణిజ్య ఒప్పందంపై కీలక ప్రకటనకు అవకాశం



భారత్ విజయం ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సంపన్నంగా, సురక్షితంగా ఉంచుతుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లేయెన్ వ్యాఖ్యానించారు. దిల్లీలోని కర్తవ్య పథ్లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉర్సులా వాన్ డర్ లేయెన్తో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం తన జీవితంలో గౌరవకరమైన క్షణమని ఉర్సులా తెలిపారు. " భారత్ విజయం ప్రపంచాన్ని మరింత స్థిరంగా మారుస్తుంది. దాని ఫలితాలు మనందరికీ లాభమే" అంటూ ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మోదీతో కీలక భేటీ : మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఉర్సులా వాన్ డర్ లేయెన్, ఆంటోనియో కోస్టా కలిసి శిఖరాగ్ర స్థాయి చర్చలు జరపనున్నారు.

వివరాలు-6లో

## కర్తవ్యపథ్‌లో ఘనంగా 77వ
# గణతంత్ర వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము ● వేడుకలపై పూలవర్షం కురిపించిన 4 ఎంఐ-17 హెలికాప్టర్లు ● పరేడ్‌లో పాల్గొన్న ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక బృందం ● ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థను ప్రదర్శించిన త్రివిధదళాలు


6 లో

దేశ రక్షణ సామర్థ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ 77వ గణతంత్ర వేడుకలు దేశ రాజధాని దిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. తొలుత రాష్ట్రపతి భవన్ నుంచి విదేశీ అతిథులతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి కర్తవ్యపథ్‌కు బయలుదేరారు. కర్తవ్య పథక్‌కు చేరుకున్న రాష్ట్రపతికి, విదేశీ అతిథులు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్కు ఉపరాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు స్వాగతం పలికారు. వేదికపైకి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు.

## ఎర్రకోటలో
# భారత్ పర్వ్


6 లో

● 31 వరకు శకటాల ప్రదర్శన 10 ఏళ్లుగా నిర్వహణ! ● ఆరు రోజుల పాటు సాంస్కృతిక, పర్యాటక మహోత్సవం

## బాలికల విద్యకు
# అధిక ప్రాధాన్యత


2 లో

● పేద పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నదే చంద్రబాబు లక్ష్యం ● విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది ● ఉద్యోగ సాధనే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడి చదవాలి ● మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



## వికసిత్ భారత్ కోసం మన
# సంకల్పం బలపడాలి

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అమరావతిలో ఘనంగా
# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాష్ట్ర స్థాయి 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజధాని అమరావతి నేలపాడులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పెరేడ్‌ను పరిశీలించి, తన సందేశాన్ని అందించారు.




వివరాలు-2లో

## ఆదర్శ నియోజకవర్గంగా
# మంగళగిరి

● పరీక్షలు పెట్టే దేవుడు.. వాటిని జయించే శక్తి కూడా ఇస్తాడు ● కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలుద్దాం ● మంగళగిరిలో లూథరన్ చర్చి ప్రతిష్ట మహోత్సవంలో మంత్రి లోకేష్ ● లూథరన్ క్రీస్తు కరుణాలయాన్ని ప్రారంభించిన మంత్రి


2 లో

అందరం కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి రూపుదిద్దుకుంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం ఆత్మకూరు ప్యారిష్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చి ప్రతిష్ట మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## అంతా ఇంతే!




నాయకుల సేవలు కూడా పెరగాలని చెప్పండి సార్ !

## రిపబ్లిక్ డే పరేడ్‌లో ఆకట్టుకున్న
# 30 శకటాలు

● గణతంత్ర వేడుకల్లో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన శకటాలు ● కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలకు చెందిన 13 శకటాలు ప్రదర్శన



6 లో

భారత 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్ దిల్లీలోని కర్తవ్య పథ్?లో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈసందర్భంగా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విభాగాలు ప్రదర్శించిన 30 శకటాలు అలరించాయి. వీటిలో 4 శకటాలు వందేమాతరం థీమ్‌తో, మరో 7 శకటాలు ఆత్మనిర్భర్ భారత్ థీమ్‌తో ఆకట్టుకున్నాయి. మిగతా శకటాలను రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, కళలను అద్దంపట్టేలా, ప్రభుత్వ పథకాల విజయాన్ని చాటిచెప్పేలా కళాత్మకంగా రూపొందించారు.

## ఆడబిడ్డలకు రూ.1500
# ముహూర్తం ఫిక్స్


2 లో

● సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం ● కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి నూతన పథకం ● వడివడిగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం ● త్వరలో ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో విధివిధానాలు వెల్లడి

## పాలనలో సాంకేతిక అత్యవసరం

● ఉద్యోగులపై పని భారం తగ్గించండి ● టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఏడాదిగా 2026 ● ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు


3 లో

## సూర్య ప్రధాన కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




నేటి దిన పత్రిక సూర్య ప్రధాన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సూర్య పత్రిక డైరెక్టర్ కె. రామచంద్రరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన జాతీయ పతాకానికి వందనం చేసి, దేశానికి సేవ చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ గణతంత్ర వేడుకలలో సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పలువురికి స్వీట్స్ పంపిణీ చేశారు.




# అమరావతిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర స్థాయి 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రాజధాని అమరావతి నేలపాడులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవనీయులు రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పెరేడ్?ను పరిశీలించి, తన సందేశాన్ని అందించారు. వేడుకల్లో ఇండియన్ ఆర్మీ, కర్నూలు ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్, సీఆర్పీఎఫ్, కేరళ రాష్ట్ర పోలీస్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్, ఎన్సీసీ (బాయ్స్), ఎన్సీసీ (గరల్స్), ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ (బాయ్స్ అండ్ గరల్స్), భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ (బాయ్స్ అండ్ గరల్స్), యూత్ రెడ్ క్రాస్ (బాయ్స్) కంటింజెంట్స్ కవాతును నిర్వహించారు. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఇండియన్ ఆర్మీ కంటింజెంట్ కు మొదటి స్థానం, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు రెండో స్థానం, కాన్సులేషన్ ప్రైజ్ గా కేరళ రాష్ట్ర పోలీస్ కంటింజెంట్ కు అందించారు. పెరేడ్ లో ప్రధానంగా బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్ ఆహుతులను అలరించాయి. పెరేడ్ కు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీపీ బీ. రాజకుమారి నోడల్ ఆఫీసర్ గాను, డీఐజీ డా. కె. ఫకీరప్ప కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గాను వ్యవహరించారు. పెరేడ్ కమాండర్ గా జంగారెడ్డి గూడెం ఏపీఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్. సుస్మిత, పెరేడ్ సెకండ్ ఇన్ కమాండ్ ఏపీఎస్పీ మొదటి ఐఆర్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ టీ.ఎన్. శ్రీనివాసరావు, పెరేడ్ అడ్జుటెంట్ కాకినాడ ఏపీఎస్పీ 3 వ బెటాలియన్ ఎం. శివరామకృష్ణ లు వ్యవహరించారు. రిపబ్లిక్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దంపతులు, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు, పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ జే. శ్యామలరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా,ఎస్పీ వకుల్ జిందాల్, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరయ్యారు. అమరావతి రాజధానిలో నిర్వహించిన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్ర ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ ఘనంగా ముగిశాయి.

**ఆకట్టుకున్న అలంకృత శకటాలు :**

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సాంస్కృతిక వారసత్వం, సామాజిక అవగాహన అంశాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలు కనువిందు చేశాయి. శకటాల్లో వందేమాతరం-150 సంవత్సరాల ఇతివృత్తంగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ శకటానికి ప్రథమ, మహిళా సంక్షేమమే చంద్రన్న ధ్యేయం తో రూపొందిన సెర్ప్ శకటానికి ద్వితీయ, పెట్టుబడుల ద్వారా ఉపాధి ఇతివృత్తంగా రూపొందిన పరిశ్రమల శాఖ శకటానికి తృతీయ స్థానాల్లో నిలిచాయి. వీటితోపాటు జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, నైపుణ్యం, ఉపాధి ) స్కిల్ దవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పర్యాటక శాఖ, జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖ లు, రైతు-వ్యవసాయ సాంకేతికతతో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ లు, మౌలిక వసతులు డ పెట్టుబడులు, సముద్ర మరియు వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ ) -- శక్తి, ఇంధనం నెడ్కాప్ ఉత్పత్తి పరిపూర్ణత చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ, స్వచ్ఛ ఆంధ్ర పట్టణాభివృద్ధి శాఖ పంచాయతీరాజ్ డ గ్రామీణాభివృద్ధి శాఖ, ఆర్టీజీఎస్ శాఖల శకటాలు ప్రభుత్వ సంకల్పం, ప్రజా సంక్షేమ లక్ష్యాలను స్పష్టంగా ఆవిష్కరించాయి. ఆధునిక సాంకేతికతతో పాటు సంప్రదాయ కళారూపాల మేళవింపుతో రూపొందిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.










## బాలికల విద్యకు అధిక ప్రాధాన్యత



ప్రకాశం / కొండపి, జనవరి 26 : బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు కొండపిలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి డిఎస్ బీవీ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల్ని తిలకించిన అనంతరం మంత్రి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. పేద పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10కి పెంచాం. ఐఐటి నీట్ లో త్రుటిలో అవకాశం కోల్పోయిన విద్యార్థులకు ఉచితంగా లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని ఉద్యోగ సాధనే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడి చదవాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## చట్టసభే ప్రజాస్వామ్య గుండెకాయ



అమరావతి : గణతంత్ర రాజ్యానికి మూలం ప్రజలేనని, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు వారి ఆకాంక్షలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. చట్టసభలు ప్రజాస్వామ్యానికి గుండెకాయ వంటివని, ఇక్కడ జరిగే చర్చలు, సంప్రదింపుల ద్వారానే దేశానికి అవసరమైన చట్టాలు రూపుదిద్దుకుంటాయని ఆయన వివరించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్ద జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, చట్టసభల గౌరవాన్ని పెంచుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన బాధ్యత శాసనసభ్యులపై ఉందని తెలిపారు. సమగ్ర అభివృద్ధి, సామాజిక సామరస్యం, ప్రజల ఐక్యతతో బలమైన, స్వయం సమృద్ధి కలిగిన, సుభిక్షమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యోగి రాజ్యాంగానికి అనుగుణంగా నడుచుకుని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దాకా సమర్థవంతంగా చేర్చే బాధ్యతను నిర్వర్తించాలని, అప్పుడు మాత్రమే రాష్ట్రం నిర్దేశించిన లక్ష్యాలను సాధించగలమని అన్నారు. ఈ మధ్య లక్నోలో జరిగిన 86వ అఖిల భారత స్పీకర్ల సదస్సులో పాల్గొని మూడు ప్రధాన అంశాలను ప్రస్తావించిన అయ్యన్నపాత్రుడు తెలిపారు. శాసనసభలు ప్రతి సంవత్సరం కనీసం 60 రోజులు పని చేయాలని, శాసన సభ్యులకు "నో వర్క్ -- నో పే" విధానం ఉండాలని, అలాగే తీరు మార్చుకోని సభ్యులపై ప్రజలకు "రైట్ టు రీకాల్" హక్కు కల్పించాలని ప్రతిపాదించినట్లు ఆయన వెల్లడించారు. గత ఏడాది తిరుపతిలో నిర్వహించిన తొలి జాతీయ మహిళా సాధికార సదస్సు విజయవంతంగా సాగిందని, మహిళా సాధికారతను మరింత విస్తరించడానికి అవసరమైన తీర్మానాలు ఆమోదించబడ్డాయని తెలిపారు. ఇటీవల బార్బడోస్?లో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సులో "ప్రజాస్వామ్యానికి ఉత్తమవ్యవస్థ శాసన వ్యవస్థలను బలోపేతం చేయడం" అనే అంశంపై ప్రసంగించానని, లండన్?లో హౌస్ ఆఫ్ కామన్స్ మరియు హౌస్ ఆఫ్ లార్డ్స్ సభాధ్యక్షులను కలిసి వ్యవస్థల పనితీరుపై చర్చించానని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం డీఎస్సీ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధ్యాయ నియామకాలను విజయవంతంగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. శాసనసభ ప్రాంగణంలో నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ' ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను దేశం మొత్తానికి పరిచయం చేసినందుకు ఆనందంగా ఉన్నారు. ఇకపై రాష్ట్రంలో శాసన సభలు జరిగే సమయంలో ఉన్నత, కళాశాల విద్యార్థులను సందర్శకులుగా అనుమతించి, శాసన సభ్యుల పనితీరును అంచనా వేసే అవకాశం వారికి కల్పిస్తామన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా కొనసాగుతోందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వెన్నెముకగా నిలిచే పోలవరం ప్రాజెక్టు త్వరలో పూర్తికానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కె. రఘురామకృష్ణ రాజు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్. ప్రసన్నకుమార్, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు రూ.1500 - ముహూర్తం ఫిక్స్?

- సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం
- కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి నూతన పథకం
- వడివడిగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం
- త్వరలో ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో విధివిధానాలు వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం ఎన్నికలు ముగిసి 20 నెలలు కావస్తుండటం, త్వరలో స్థానిక ఎన్నికలకు వెళ్లనుండటం వల్ల ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో జోరు పెంచనుంది? సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి త్వరలో కీలకమైన పథకానికి శ్రీకారం చుట్టబోతోందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఆర్థిక పరిస్థితుల కారణంగా అమలుకాకుండా ఆడబిడ్డ నిధి పథకంపై ఇన్నాళ్లు దాటవేస్తూ వస్తోంది. దీనిపై ప్రతిపక్షాల దాడి ఎక్కువగా ఉండటం, లబ్ధిదారులు సైతం ఈ పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారా? అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తుండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఆడబిడ్డ పథకం అమలు చేయాలంటే ప్రభుత్వం భారీగా వెచ్చించాల్సివస్తుంది. రాష్ట్రంలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు ఉన్న మహిళలు అందరికీ నెలకు రూ.1,500 చొప్పున ఈ పథకం ద్వారా పంపిణీ చేస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇదే కాకుండా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని హామీఇచ్చారు. ఈ రెండింటిని ఇప్పటికే అమలు చేస్తున్నారు. ప్రతిరోజు లక్షల మంది మహిళలు ఉచిత బస్సును వినియోగిస్తున్నారు. ఇదే సమయంలో ఆడబిడ్డ నిధి కింద ఇస్తామన్న రూ.1500 ఎప్పటి నుంచి అమలు చేస్తారని ఎదురుచూస్తున్నారు. ఎన్నికలు ముగిసి 20 నెలలు కావస్తుండటం, త్వరలో స్థానిక ఎన్నికలకు వెళ్లనుండటం వల్ల ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. దీనిపై ఇప్పటికే ప్రభుత్వ స్థాయిలో చర్చలు జరిపినట్లు ప్రచారం జరుగుతోంది. పథకం అమలుకు అవసరమయ్యే విధి విధానాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ప్రభుత్వ పెద్దలు సూచించినట్లు సమాచారం. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు నెలనెలా డబ్బు జమ చేయాలా? లేక ఏడాదికి ఒకసారి చొప్పున ఇవ్వాలా? అన్నదానిపై చర్చలు జరుపుతున్నట్లు చెబుతున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం త్వరలో ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల్లో ఆడబిడ్డ నిధిపై ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ.సారి.ఏపీ అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థిక బడ్జెట్ తోపాటు వ్యవసాయ బడ్జెట్, జెరోజెండర్ కేటాయింపులపై ప్రత్యేక పద్దులు చూపించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో సంక్షేమ కార్యక్రమాలపైనా ప్రభుత్వం పెద్దగా ఫోకస్ చేసిందని అంటున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఆడబిడ్డ నిధిపై విపక్షం నుంచి విమర్శలు వస్తుండటం, ఈ ఏడాది ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ఏదో ఒక విధంగా రెండేళ్లు అమలు చేసే వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందొచ్చని అంచనాతో ప్రభుత్వం పనిచేస్తోందని అంటున్నారు. దీంతో ఈ బడ్జెట్లో ఆడబిడ్డ నిధికి కేటాయింపులు ఉంటాయనే నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే బడ్జెట్ లో కేటాయింపులు చేసినా, ఆర్థిక సంవత్సరంలో ఎప్పటి నుంచి అమలు చేస్తారన్నదే ఉత్కంఠ రేపుతోంది.

# ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

- పరీక్షలు పెట్టే దేవుడు.. వాటిని జయించే శక్తి కూడా ఇస్తాడు
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలుద్దాం
- మంగళగిరిలో లూథరన్ చర్చి ప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి లోకేష్
- లూథరన్ క్రీస్తు కరుణాలయాన్ని ప్రారంభించిన మంత్రి



మంగళగిరి: అందరం కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి రూపుదిద్దుకుంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి పట్టణం ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ సంఘం ఆత్మకూరు పారిష్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చి ప్రతిష్ఠ మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించారు. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. లూథరన్ చర్చి ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని మెక్కును నాటారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎవరూ ఊహించని విధంగా మన మందిరాన్ని పునర్ నిర్మించుకోవడం జరిగింది. నేను ఎన్నోసార్లు మన గ్రామానికి వచ్చాను, చర్చికి వచ్చాను, దేవాలయానికి వచ్చినా ఒక్కటే చెబుతాను. దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. ఆ పరీక్షలు జయించే శక్తి కూడా దేవుడు మనకు ఇస్తాడు. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. వారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ మందిరం పునర్ నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం దేవుడు కల్పించాడు. చర్చి నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తిచేయాలని చెప్పాను. ఏ పని చేసినా సంకల్పం, పట్టుదల ముఖ్యం. పునర్ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో అద్భుతంగా మందిరాన్ని నిర్మించారు. ఇందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సంకల్పం, పట్టుదలకు ఇదో ఉదాహరణ. చేయి చేయి కలిపితే మనం అనుకున్నది సాధించగలుగుతాం. రికార్డుస్థాయిలో పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని ఈ రోజు సమాజాన్ని చూస్తే.. చిన్న చిన్న విషయాలకే ఆందోళన చెందుతున్నారు. పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దేవుడు పరీక్ష పెడితే.. సంకల్పంతో జయించాలి. 2019లో మంగళగిరి నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యాను. ఏ పని అయినా నేను భయపడలేదు. కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. అందరం కలిసికట్టుగా పనిచేస్తే మన గ్రామాన్ని, నియోజకవర్గాన్ని దేవుడి ఆశీస్సులతో దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోగలుగుతాం. మంగళగిరిని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం. కులాలు వేరైనా, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు వెళదామని, కష్టాలను కలిసికట్టుగా ఎదుర్కొందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్? నందం అబద్ధయ్య, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏఈఎల్సీ డైరెక్టర్ కనకట్ల చిరంజీవి, ఒకేరెండ్ డాక్టర్ కొదాలి విజయ్, కేరళ రిటైర్డ్ సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.ఎస్ జోసెఫ్, ఏఈఎల్సీ మాజీ మద్దయ్య గుంటూరు సినడ్ బిషప్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ జే.ఏసురత్నంతో పాటు సంఘ పెద్దలు, పాస్టర్లు, పెద్దఎత్తున క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

### తిరుమల కొండపై రెపరెపలాడిన

# మువ్వన్నెల జెండా



తిరుమల : తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి. రాజ్యాంగ స్ఫూర్తితో టీటీడీలో వ్యవస్థాగత మార్పులు, పటిష్టమైన పాలన దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేసిన టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, రాజ్యాంగ స్ఫూర్తితో టీటీడీలో వ్యవస్థాగత మార్పులు, పటిష్టమైన పాలన దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విచక్షణ అధికారాలను తగ్గించి, పూర్తిగా రూల్ బేస్డ్ అడ్మినిస్ట్రేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు. టీటీడీలో పారదర్శకత పెంపొందించడమే లక్ష్యంగా క్యాండిల్ పాలసీ, కాటేజ్ డొనేషన్ పాలసీ వంటి సమగ్ర విధానాలను రూపొందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో క్యాష్ డొనేషన్ పాలసీ, ప్రొక్యూర్మెంట్ మాన్యువల్?ను కూడా తీసుకురానున్నామని పేర్కొన్నారు. లెండర్లు, వేలం పాటల్లో పారదర్శకత కోసం ప్రత్యేక పోర్టల్?ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వైకుంఠ ఏకాదశి, రథసప్తమి వంటి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని వెంకయ్య చౌదరి అన్నారు. భక్తుల నుంచి అభిప్రాయాలను స్వీకరించేందుకు వాట్సాప్, ఐవీఆర్ఎస్, శ్రీవారి సేవకుల సేవలను వినియోగిస్తున్నట్లు వివరించారు. అన్నప్రసాదంలో నాణ్యత మరింత మెరుగుపరిచేందుకు ఏఐ కెమెరాలను వినియోగిస్తున్నామని, గత 8 నెలలుగా అన్నప్రసాదంపై ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని స్పష్టం చేశారు. ఇది టీటీడీలో అమలు చేస్తున్న నాణ్యత ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం వి.ఐ.పి (-5)ను ఆధునీకరించామని, మిగిలిన వి.ఐ.పి లలో కూడా మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్?లో కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ఏర్పాటు చేయడం ద్వారా భక్తులకు సుమారు 20 గంటల నిరీక్షణ సమయం ఆదా అయిందన్నారు. వైకుంఠ ద్వార దర్శనంలో రికార్డు స్థాయిలో 7.83 లక్షల మంది భక్తులకు దర్శనం కల్పించినట్లు వెల్లడించారు.

### జనసేన కేంద్ర కార్యాలయంలో

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

### పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్



మంగళగిరి : జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. పార్టీ నేతలకు, కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు సయ్యద్ జిలానీ, నయబ్ కమల్, గంజి చిరంజీవి, బేతపూడి విజయ శేఖర్, గరికపాటి శివశంకర్, శ్రీమతి రావి సౌజన్య, శ్రీమతి పార్వతి నాయుడు, శ్రీమతి శివ పార్వతి, మండలి రాజేష్, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ లోక్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం



విజయవాడ: రిపబ్లిక్ డే సందర్భంగా ఏపీ లోక్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అతిథులకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్?కు నేతలు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. నేతల మధ్య సరదా సంభాషణలతో లోక్ భవన్ ప్రాంగణమంతా ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. అనంతరం గవర్నర్, సీఎం చంద్రబాబు స్వాతంత్ర్య సమరయోధులతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. మంత్రి నారా లోకేశ్, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మధ్య సరదా సంభాషణ జరిగింది. ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పద్మ పురస్కార గ్రహీతలు, కళాకారులు, క్రీడాకారులతో ఆత్మీయంగా సంభాషించారు. ఈ సందర్భంగా లోక్ భవన్‌ను విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న అధిపతులంతా ఒకచోట చేరిన ఈ కార్యక్రమం, రాష్ట్రంలో పరిపాలన సామరస్యాన్ని ప్రతిబింబించింది.

గత ఏడాది కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, గణతంత్ర స్ఫూర్తి గురించి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సవిత, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జడ్జీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్?కు నేతలు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. నేతల రాకతో లోక్‌భవన్ సందడిగా మారింది. ఈ సందర్భంగా గవర్నర్?కు నేతలు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు.




# పాలనలో సాంకేతిక అత్యవసరం

- ఉద్యోగులపై పని భారం తగ్గించండి
- టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఏడాదిగా 2026
- ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాలనలో టెక్నాలజీని విస్తృతంగా వినియోగించి క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారం తగ్గించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సమగ్ర డేటాతో శిక్షణ ఇచ్చి, నిరంతరం పర్యవేక్షించాలని.. తద్వారా ఫలితాలు సాధించవచ్చన్నారు. సాంకేతికతతో గవర్నెన్స్‌లో చాలా సమస్యలు పరిష్కరించవచ్చని, సాంకేతికతను ఉద్యోగులు, అధికారులు విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. 2026 సంవత్సరం టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్‌గా మారాలని, ప్రభుత్వ సేవల్లోనూ ఏఐ పాత్ర పెరగాలని స్పష్టం చేశారు. ఏఐ వినియోగించుకుని గ్రీవెన్సులు సత్వరంగా పరిష్కరించాలని నిర్దేశించారు. క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఇక డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. మన మిత్ర - వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 ప్రభుత్వ సేవలను అందించగలుగుతున్నట్టు...ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు.

# పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో అమరావతికి చట్టబద్ధత బిల్లు

- కేంద్రంపై ఏపీ ప్రభుత్వం ఒత్తిడి
- ఈ సెషన్‌లోనే బిల్లు పెట్టాలని కేంద్రం నిర్ణయం



అమరావతి: అమరావతికి రాజధాని హోదా కల్పించే ప్రక్రియ ఊపందుకుంది. ఈ మేరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా పావులు కదుపుతున్నాయి. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పెద్దలతో చర్చిస్తూ ఒత్తిడి పెంచుతున్న సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియలో భాగంగా సవరణ బిల్లును ఈ పార్లమెంట్‌లో తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 5(2)లో సవరణ ద్వారా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ఈ నిర్ణయానికి కేంద్ర న్యాయశాఖ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. పార్లమెంట్ ఆమోదం పొందిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేయనుంది.

**పునర్విభజన చట్టాన్ని సవరించేది ఇలా!**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాలంటే పునర్విభజన చట్టం 2014ను సవరించాల్సి ఉంటుంది. తెలంగాణకు రాజధానిగా హైదరాబాద్‌ను పొందుపరిచినట్లే ఏపీ రాజధాని అమరావతి అని చూపలేదు. ఈ క్రమంలోనే ఏపీ పునర్విభజన చట్టం 2014ను సవరించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే అమరావతి రాజధానిగా గెజిట్ ఇవ్వాల్సి ఉంటుంది. పునర్విభజన చట్టం పార్ట్-2 కింద 5(1) ప్రకారం నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది. పార్ట్ 2 కింద 5(2) సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఏర్పాటు అవుతుంది. ఈ క్రమంలో అమరావతిని ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు. పార్ట్ 2 5(2) సబ్ సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఏర్పాటవుతుంది అనే చోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారు. దీనికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఆ తర్వాత పార్లమెంట్‌కు సవరణ బిల్లు ఆమోదం తెలపాలి. అనంతరం గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుంది. వీటన్నింటిపై ఫోకస్ పెట్టిన కేంద్రం శరవేగంగా అడుగులు వేస్తోంది.

**టీడీపీ హయాంలో అమరావతి పనుల్లో దూకుడు**

తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది. 2014లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమరావతిని రాజధానిగా గుర్తించి పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. . ఈ రాజధాని ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు 29 గ్రామాలకు చెందిన రైతులు ముందుకు వచ్చారు. రాజధాని కోసం త భూములను దాదాపుగా 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ప్రభుత్వానికి ఇచ్చారు. దీంతోనాటి టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాజధాని పనులు చేపట్టింది. సింగపూర్ ప్రభుత్వం రూపొందిచిన మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు చేపట్టింది. అసెంబ్లీ, సచివాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సైతం నిర్మించింది. అంతేకాదు వాటిలోనే కార్యకలాపాలను సైతం చేపట్టింది. అలాగే రాజధాని ప్రాంతంలో మౌలిక సదుపాయాల నిమిత్తం రహదారులు, విద్యుత్, తాగునీరు ఇతర వసతులను సైతం కల్పించింది. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, ప్రభుత్వ ఆఫీసులు సైతం నిర్మించింది.

**వైసీపీ ప్రకటనతో గందరగోళంగా రాజధాని అంశం**

2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో టీడీపీ ఓడిపోయింది. వైసీపీ అధికారంలోకి వచ్చింది. అయితే వైసీపీ రాజధాని విషయంలో కొత్త వ్యూహాన్ని అమలు చేసింది. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు ప్రకటించింది. వైసీపీ అమరావతిని శాసన రాజధానిగా...కర్నూలును న్యాయరాజధానిగా...విశాఖపట్నంను పాలనా రాజధానిగా వైసీపీ ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఏపీ రాజధాని ఏది అనేదానిపై స్పష్టత లేకుండా పోయింది. వైసీపీ నిర్ణయాన్ని అమరావతి రైతులతోపాటు పలు పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి.అమరావతి రైతులు అయితే పెద్ద ఎత్తున పోరాటం చేశారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేశారు. అయినప్పటికీ వైసీపీ వెనక్కి తగ్గలేదు.

**ఎన్డీఏ అధికారంలోకి రావడంతో చిగురించిన ఆశలు**

2024 ఎన్నికల్లో అటు పార్లమెంట్ ఇటు ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటులో సీఎం చంద్రబాబు నాయుడు కీలకం అయ్యారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై ఒత్తిడి పెంచారు.తాజాగా అమరావతికి సంబంధించి రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేపట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు రాజధానికి భూములు ఇచ్చిన రైతులు సైతం అమరావతికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోసీఎం చంద్రబాబు నాయుడు కేంద్రంపై ఒత్తిడి పెంచడంతో కేంద్ర ప్రభుత్వం రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును రూపొందించే పనిలో నిమగ్నమైంది.

**అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ**

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఇటీవలే సీఎం చంద్రబాబు నాయుడు కోరారు. జనవరి 7న ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించుకున్నారు. అమరావతికి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. దీని వల్ల రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగడంతో పాటు... రాష్ట్ర ప్రజల ఆశ నెరవేర్చినట్టు అవుతుందని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు నాయుడు వివరించిన సంగతి తెలిసిందే.

**ఏపీకి అమరావతి గుండె**

అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుండెలా పనిచేస్తోంది అని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అమరావతి ప్రాంతం రాష్ట్రానికి మధ్యలో ఉంది. అమరావతి అంటే కేవలం ఒక చిన్న గ్రామం కాదు. విజయవాడ, గుంటూరు, గన్నవరం, మంగళగిరి ఇలా చుట్టుపక్కల ప్రాంతాలన్నీ కలిసి ఒక పెద్ద నగరంగా మారనుంది అని ప్రభుత్వం చెప్తోంది.

**రెండో దశ ల్యాండ్‌పూలింగ్ ప్రక్రియ**

రెండో దశ ల్యాండ్ పూలింగ్ విధానంలో మొత్తం 7 గ్రామాల్లో భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో పల్నాడు జిల్లా అమరావతి మండలంలో వైకుంఠపురం, పెదమద్దూరు, ఎండ్రాయి, కర్లపూడి, లేమల్లె గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలో వడ్డమాను,హరిశ్చంద్రపురం,పెదపరిమి గ్రామాలు ఉన్నాయి. ఇప్పటివరకు 4 గ్రామాల్లో ప్రక్రియ ప్రారంభమైంది అని అధికార యంత్రాంగం తెలిపింది. ఈ భూములను అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా నగరం (ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ), స్మార్ట్ పరిశ్రమలు, రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి పెద్ద ప్రాజెక్టుల కోసం ఉపయోగించనున్నట్టు పేర్కొంది.మొదటి దశలో 34,000 ఎకరాలు ఇప్పటికే పూల్ అయ్యాయని తాజాగా రెండో విడత ల్యాండ్ పూలింగ్‌తో అమరావతి ఒక మహానగరంగా విస్తరించే అవకాశం ఉంది.

## ఏపీ సిఆర్‌డిఏలో జెండా ఆవిష్కరించిన కమిషనర్ కె.కన్నబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయపూడిలోని ఏపిసిఆర్డిఏ ప్రధాన కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడుకలలో కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. గారు, అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవ తేజ ఐ.ఏ.ఎస్. గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కమిషనర్ గారు జెండా ఆవిష్కరించి, మన రాజ్యాంగం, అది నేర్పిన విలువలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని నడుచుకోవాలని, రాజ్యాంగ స్పూర్తితో విధులు నిర్వర్తించాలని దిశానిర్దేశం చేశారు. అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్నందుకు ఉద్యోగులుగా గర్వించాలన్నారు. ఈ బృహత్తర నిర్మాణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ పరిధి మేరకు పాల్గొని ప్రతిభ కనబరుస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, రాష్ట్ర పురపాలక ? పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ గారి సూచనల మేరకు రాజధాని అమరావతిలో వేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఆధ్వర్యంలో బహుముఖ అభివృద్ధికి కేంద్రంగా మన ప్రజారాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని, అమరావతిని వివిధ రంగాలలో పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. సిఆర్‌డిఏ ఆఫీసులోని అన్ని విభాగాల్లోనూ ప్రతిభ కనబర్చిన పలువురు ఉద్యోగులకు కమిషనర్, అడిషనల్ కమిషనర్ గారు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌డిఏ ప్రధాన కార్యాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతిలో గణతంత్ర వేడుకలతో వైకాపాలో వణుకు

### ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



అమరావతి: గణతంత్ర వేడుకలను అమరావతిలో నిర్వహించడంతో.. వైకాపాకు వణుకు పుట్టిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. రాజకీయ భవిష్యత్తుపై బెంగతోనే కూటమిపై ఆ పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. “ఏపీ రాజధాని అమరావతిలో జరిగిన 77వ గణతంత్ర వేడుకలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయి. రాష్ట్ర ప్రజలు గర్వపడేలా రాజధానిలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిని చూసి బెంగళూరు, తాడేపల్లి ప్యాలెస్‌లలో ఉన్న జగన్ సహా ఆ పార్టీ నేతలకు వణుకు పుట్టింది.రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రధాని మోదీ సైతం ప్రశంసిస్తున్నారని, దేశ విదేశాల నుంచి ప్రముఖులు, పెట్టుబడిదారులు మళ్లీ ఆంధ్రా వైపు చూస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు విజన్‌తో ఎన్డీయే ప్రభుత్వం బంగారు బాటలు వేస్తోంది. ఇప్పటికైనా వైకాపా నేతలు బురద జల్లడం మానుకొని ఆత్మవిమర్శ చేసుకోవాలి ” అని కలిశెట్టి హితవు పలికారు.

## పార్టీ సంస్థాగత నిర్మాణంపై టీడీపీ అధిష్టానం ఫోకస్..

- ఇటీవల జిల్లా కమిటీల నియామకం పూర్తిచేసిన అధిష్టానం
- టీడీపీ రాష్ట్ర కమిటీ ఎంపికపై కొనసాగుతోన్న కసరత్తు
- రేపు టీడీపీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శులకు వర్క్‌షాప్




అమరావతి: తెలుగుదేశం పార్టీ జనసేన-బీజేపీతో జతకట్టి ఆంధ్రప్రదేశ్‌లో తిరుగులేని విజయాన్ని అందుకుంది తెలుగుదేశం పార్టీ.. ఓవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించింది కూటమి ప్రభుత్వం.. మరోవైపు.. కూటమిలోని పార్టీలు.. ఆయా పార్టీల నిర్మాణంపై కూడా ఫోకస్ పెట్టాయి.. మరోవైపు.. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంపై టీడీపీ అధిష్టానం దృష్టి సారించింది. ఇటీవల జిల్లా కమిటీల నియామక ప్రక్రియను పూర్తి చేసిన అధిష్టానం, ప్రస్తుతం రాష్ట్ర కమిటీ ఎంపికపై కసరత్తు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో రేపు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జిల్లా కార్యదర్శుల కోసం ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. అలాగే 25 పార్లమెంటరీ పార్టీ కమిటీల నేతలకు ఇప్పటికే ఆహ్వానాలు అందాయి. వర్క్‌షాప్‌లో నాయకత్వ లక్షణాలు, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై నేతలకు అధిష్టానం దిశానిర్దేశం చేయనుంది. ఈ కార్యక్రమానికి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు.

# ప్రకాశంలో త్రివర్ణ పతాకం రెపరెపలు



సూర్యప్రతినిధి, ఒంగోలు : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజాస్వామ్య ఆత్మను ప్రతిబింబిస్తూ ఘనంగా జరిగాయి. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలకు గుర్తుగా త్రివర్ణ పతాకం ఆకాశాన్ని తాకుతూ గర్వంగా ఎగిరింది. ప్రతి ఛోటా జరిగిన కార్యక్రమం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. కొండెపిలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలే నేటి స్వేచ్ఛకు పునాదులని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు బాధ్యతలను కూడా ప్రతి పౌరుడు గుర్తించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఒంగోలు పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారుల పాత్ర సేవాభావంతో ఉండాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ జెండా ఆవిష్కరించి దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుమల అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి పాల్గొని గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం సుమారు రెండు శతాబ్దాల పాటు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని నాయకులు గుర్తు చేశారు. అహింసా సిద్ధాంతాన్ని ఆయుధంగా చేసుకుని మహాత్మాగాంధీ నేతృత్వంలో లక్షలాది మంది భారతీయులు స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని అపార త్యాగాలు చేశారని పేర్కొన్నారు. ఆ త్యాగాల ఫలితంగానే భారతదేశం 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా అవతరించిందని, ప్రపంచ దేశాల మధ్య అతిపెద్ద ప్రజాస్వామ్యంగా గుర్తింపు పొందిందని వివరించారు. రాజ్యాంగమే భారతదేశానికి మార్గదర్శకమని, అదే దేశ ఐక్యతకు మూలస్తంభమని స్పష్టం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



**తూర్పునాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో..**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంప్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. 1950 జనవరి 26న భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఒంగోలు నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు జిల్లా ప్రగతి పై ప్రసంగిస్తూ, పారదర్శకతతో కూడిన సుపరిపాలన అందించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికి అందించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా తలసరి అంచనా ఆదాయం 2,15,240 రూపాయలు ఉండగా 15 శాతము వృద్ధి రేటుతో 2028-29 కు 4,27,409 రూపాయలకు పెంపొందించేందుకు తగు ప్రణాళికలు తయారుచేయటమైనదని వివరించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని రాబోయే 5 సంవత్సరాలలో 15 శాతం వృద్ధి రేటు సాధించడానికి తయారుచేసిన డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్ రాష్ట్ర స్థాయిలో 2వ స్థానం పొందినదని, అదేవిధముగా జిల్లాలోని 6 నియోజకవర్గాలకు “విజన్ యాక్షన్ ప్లాన్ అమలుకొరకు శాసన సభ్యుల వారి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడమైనదని, అదేవిదముగా మండల స్థాయిలో కూడా మండల విజన్ యాక్షన్ ప్లాన్ ను తయారుచేసి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు స్వర్ణాంధ్ర సాధనకై ప్రవేశపెట్టిన 10 సూత్రాలు అమలు చేయుట ద్వారా వృద్ధిరేటు సాధించటానికి కృషిచేయటం జరుగుతుందని తెలిపారు.



**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ఒంగోలు లోని డ్రీమ్స్ హై స్కూల్ విద్యార్థులు, అపెక్స్ హై స్కూల్ విద్యార్థులు, ఒంగోలు అన్నవరపాడు లోని సూర్య హై స్కూల్ విద్యార్థులు, కొత్తపట్నం, తాళ్ళూరు, ముండ్లమూరు, పొన్నలూరు, కే బిట్రగుంట కెజిబివి విద్యార్థులు, టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు జడ్పి ఉన్నత పాటశాల విద్యార్థులు, క్విస్ మరియు పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కొత్తపట్నం, తాళ్ళూరు, ముండ్లమూరు, పొన్నలూరు కే బిట్రగుంట కెజిబివి విద్యార్థులు ప్రదర్శించిన రెపరెపలాడే జెండా ప్రదర్శనకు మొదటి బహుమతి లభించగా, డ్రీమ్స్ హై స్కూల్ మరియు టంగుటూరు మండలం లోని ఆలకూరపాడు జడ్పి ఉన్నత పాటశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలకు సంయుక్తంగా ద్వితీయ బహుమతి, ఒంగోలు అన్నవరపాడు లోని సూర్య హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనకు తృతీయ బహుమతి లభించగా, అపెక్స్ హై స్కూల్ విద్యార్థులు, క్విస్ మరియు పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులచే ప్రదర్శించిన ప్రదర్శనలకు ప్రోత్సాహక బహుమతులు లభించగా, సంబంధిత విద్యార్థులకు, స్కూల్ యాజమాన్య ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ శ్రీ రాజాబాబు మెమొంటోలను అందచేశారు. ఈ సందర్భంగా పోలీస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు నేడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశంలోనే మునుపెన్నడూ లేని విధంగా అత్యాధునిక ఎలక్ట్రానిక్ పద్ధతిలో 105 అడుగుల ఎత్తున జాతీయ జెండాను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. జాతీయ జెండాను ఎలక్ట్రానిక్ పద్ధతిలో రిమోట్ సహాయంతో ఆవిష్కరించేలా రూపొందించారు. జెండా ఆవిష్కరణ అనంతరం నేతలందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, మాజీ మంత్రి, ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పీతల సుజాత, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, నేతలు పర్చూరి కృష్ణ, వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముందుగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం మన పార్లమెంట్ ఆమోదం పొంది అమల్లోకి వచ్చిన ఈ రోజు అత్యంత పవిత్రమైనది. నిన్ననే మనం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకున్నాం. ఎన్నికల ప్రక్రియను, రాజ్యాంగ బద్ధమైన ఓటు హక్కును గౌరవించడమే దీని ముఖ్య ఉద్దేశం. రాజ్యాంగ గొప్పతనాన్ని, దాని విలువలను భవిష్యత్ తరాలకు అందించడమే ఈ గణతంత్ర వేడుకల ప్రధాన లక్ష్యం. రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విలువ ఇవ్వాలి. పదవులు దక్కిన తర్వాత ప్రజల హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తించడం రాజ్యాంగ విరుద్ధం. అంబేద్కర్ గారు చెప్పినట్లుగా.. రాజ్యాంగం తన లక్ష్యాన్ని చేరాలంటే పాలకులు నిజాయితీగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ నడుచుకోవాలి. గత ఐదేళ్ల పాలనలో మనం నియంతృత్వ పోకడలను చూశాం. అలాంటి వారికి ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పి పక్కన కూర్చోబెట్టారు. భారతదేశంలో కానీ, మన రాష్ట్రంలో కానీ ప్రతి ఒక్కరూ ప్రాథమిక హక్కులను, న్యాయపరమైన హక్కులను కాపాడాల్సిన అవసరం ఉంది. అధికారంలో ఉన్నవారు, అధికారాన్ని ఆశించే వారు రాజ్యాంగాన్ని నిజాయితీగా అమలు చేసే ప్రయత్నం చేయాలి. హక్కులను కాలరాసే వారికి భవిష్యత్తులోనూ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు. నందమూరి తారకరామారావు గారు పార్టీని స్థాపించిన నాటి నుండి నేటి వరకు గత 40 ఏళ్లుగా గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీని నడిపిస్తున్న తీరు అందరికీ ఆదర్శం. యువ నాయకులు నారా లోకేష్ గారి ఆలోచనలు కూడా అదే బాటలో ఉన్నాయి. మేమంతా రాజ్యాంగ హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ఎప్పుడూ ముందుంటాం. రాజ్యాంగం ఏ ఉద్దేశంతో అయితే రూపొందించబడిందో, ఆ లక్ష్యాన్ని చేరుకునేలా తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.



# మరోసారి అద్దె బస్సుల యజమానుల చర్చలు

- ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీ సమావేశం
- భారీ ఆశలు పెట్టుకున్న అద్దె బస్సుల యజమానులు
- స్పష్టమైన నిర్ణయం రాకపోతే మరోసారి సమ్మె బాట పట్టే అవకాశం

విజయవాడ : విజయవాడలో మరోసారి అద్దె బస్సుల యజమానులతో ఏపీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే నాలుగు సార్లు చర్చలు జరిగినప్పటికీ ప్రధాన డిమాండ్లపై ఎలాంటి తుది నిర్ణయం వెలువడకపోవడంతో.. ఈ సమావేశంపై అద్దె బస్సుల యజమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. ప్రధానంగా ఎం ఎస్ టిసి 1, 2, 3, 4 టెండర్లలో పాల్గొన్న హైర్ బస్సుల యజమానుల డిమాండ్లే చర్చల కేంద్రబిందువుగా మారాయి. ‘స్త్రీశక్తి’ పథకం అమలుతో ప్రయాణికుల సంఖ్య పెరగడం వల్ల బస్సులపై మెయింటెనెన్స్ భారం గణనీయంగా పెరిగిందని హైర్ బస్సుల ఓనర్లు చెబుతున్నారు. దీనికి అనుగుణంగా నిబంధనల్లో మార్పులు అవసరమని వారు డిమాండ్ చేస్తున్నారు.మైలేజీ అంశంలో కూడా ఇరువర్గాల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీఎస్‌ఆర్టీసీ 1.8 వరకు అంగీకరించేందుకు సిద్ధంగా ఉండగా, హైర్ బస్సుల యజమానులు కనీసం 2.5 కావాలని పట్టుబడుతున్నారు. అలాగే హైర్ బస్సుల డ్రైవర్లకు చెల్లించే జీతాలు కూడా ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల డ్రైవర్లకు సమానంగా ఉండాలని వారు కోరుతున్నారు. మూడు వేర్వేరు అసోసియేషన్‌లు ఉండటం వల్ల టెండర్ కాలంలో అనేక ఇబ్బందులు తలెత్తాయని యజమానులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఓవర్‌లోడ్ సమస్యపై స్పష్టమైన, నిర్దిష్ట నిర్ణయం తీసుకుంటేనే మిగతా అంశాలపై చర్చ కొనసాగిస్తామని వారు స్పష్టం చేస్తున్నారు. బస్సుల్లో ఎంతమందిని అనుమతించాలి, అలాగే నిర్దిష్ట స్టేజీలపై స్పష్టమైన మార్గదర్శకాలతో కూడిన లేఖను జారీ చేయాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది.పాయింట్ల వ్యవస్థలో మార్పులు చేయాలని కూడా హైర్ బస్సుల యజమానులు కోరుతున్నారు. ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు సర్వీసులకు 0.50 పాయింట్లు, సిటీ ఆర్డినరీ సర్వీసులకు 0.65 పాయింట్లుగా మార్చాలని సూచిస్తున్నారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ‘స్త్రీశక్తి’ కారణంగా ఓఆర్ (ఓవర్ రన్నింగ్) పెరిగి బస్సుల తరుగుదల కూడా ఎక్కువైందని యజమానులు వాపోతున్నారు. ఈ అన్ని అంశాలపై ఇవాళ జరిగే ఎండీ సమావేశంలో స్పష్టమైన నిర్ణయం రాకపోతే మరోసారి సమ్మె బాట పట్టే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సమావేశం ఏపీఎస్‌ఆర్టీసీకి, అద్దె బస్సుల యజమానులకు కీలకంగా మారింది.




## ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్‌రావుకు నోటీసులు

- మంగళవారం విచారణకు రావాలని సంతోష్‌రావుకు సిట్ ఆదేశం
- ఇప్పటికే కేటీఆర్, హరీష్‌రావును విచారించిన సిట్



హైదరాబాద్ : హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్అ ధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్?లో నమోదైన క్రైమ్ నంబర్ 243/2024 కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం , ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.




# పాలనలో సాంకేతిక అత్యవసరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాలనలో టెక్నాలజీని విస్తృతంగా వినియోగించి క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారం తగ్గించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సమర్థత లేకపోతే శిక్షణ ఇచ్చి, నిరంతరం పర్యవేక్షించాలని.. తద్వారా ఫలితాలు సాధించవచ్చన్నారు. సాంకేతికతతో గవర్నెన్స్‌లో చాలా సమస్యలు పరిష్కరించవచ్చని, సాంకేతికతను ఉద్యోగులు, అధికారులు విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రోత్సహించేలా కోరారు. 2026 సంవత్సరం టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్‌గా మారాలని, ప్రభుత్వ సేవల్లోనూ ఏఐ పాత్ర పెరగాలని స్పష్టం చేశారు. ఏఐ వినియోగించుకుని గ్రీవెన్సులు సత్వరంగా పరిష్కరించాలని నిర్దేశించారు. క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఇక డేటా డ్రివెన్ గవర్నెన్స్‌పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. మన మిత్ర - వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 ప్రభుత్వ సేవలను అందించగలుగుతున్నట్టు...ఇప్పటివరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వైద్యం, వ్యవసాయం, రెవెన్యూ, రహదారులు, ఆర్టీసీ, అగ్నిమాపక శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు.


AU SMALL FINANCE BANK A SCHEDULED COMMERCIAL BANK

# AU SMALL FINANCE BANK LIMITED A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

## అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660002405543, యెల్లు రమేష్, యెల్లు జ్యోతి | 08-Jul-25 10,46,583/- 08-జూలై-25 నాటికి పది లక్షల నలభై ఆరు వేల ఐదు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - అల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ - విడవలూరు మండలం - చౌకచరాల గ్రామ పంచాయతీ మరియు గ్రామం - ఎల్.పి. నెం. 949 గల స్థిరాస్తి యొక్క పూర్తి భాగం మరియు దాని సరిహద్దులు: అసెస్‌మెంట్ నెం. 200, సర్వే నెం. 347-2 గల ఆర్.సి.సి. ఇల్లు. 20 అంకణములు లేదా 160 చదరపు గజాల స్థలంలో, 6 1/2 అంకణములు లేదా 468 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్.సి.సి. ఇల్లు, దానితో పాటు నిర్మాణాలు మరియు ఫిక్చర్లు, విద్యుత్ సర్వీస్ నెం. 3251402000835 మొదలైనవి.. తూర్పు: జి. రాజమ్మ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: కె. చిన్న వెంకయ్య ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000013527, సోడం భారతి, సోడం సుధీర్ | 01-Sep-25 3,10,011/- 01-సెప్టెంబర్-25 నాటికి మూడు లక్షల పది వేల పదకొండు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విడవలూరు మండలం, విడవలూరు పంచాయతీ, విడవలూరు గ్రామం, సర్వే నెం. 1362, వార్డు నెం. 12, హరిజనవాడ (వడ్డిపాలెం), ఇంటి నెం. 12-198, అసెస్‌మెంట్ నెం. 2347 గల స్థిరాస్తి యొక్క సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 16 అంకణములు లేదా 128 చదరపు గజములు లేదా 107.04 చదరపు మీటర్ల స్థలం, అందులో 4.85 అంకణములు లేదా 349.20 చదరపు అడుగుల విస్తీర్ణంలో స్లాబ్ ఇల్లు, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా, తూర్పు: గోనె నరసింహం ఇల్లు, పడమర: ఆర్ అండ్ బి రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: సోదం ప్రభుదాసు ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23630000101990, అన్నం రవి, అన్నం తిరపతమ్మ | 08-Jul-25 10,29,368/- 08-జూలై-25 నాటికి పది లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల అరవ ఎనిమిది రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విడవలూరు మండలం, దండిగుంట గ్రామ పంచాయతీ, దండిగుంట గ్రామం, సర్వే నెం. 123, అసెస్‌మెంట్ నెం. 110, 17 1/2 అంకణములు లేదా 140 చదరపు గజాల స్థలం. ఈ సరిహద్దుల లోపల ఉన్న 17 1/2 అంకణములు లేదా 140 చదరపు గజాల స్థలం, దానిపై ఉన్న అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: పొట్లూరు ప్రసాద్ ఇల్లు, ఉత్తరం: ఆలపాక పెంచల ప్రసాద్ ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660001604064, ఈదురు రోహిత్‌కుమార్, కాకి యామిని | 01-Sep-25 9,02,887/- 01-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విడవలూరు మండలం, వవిళ్ల గ్రామ పంచాయతీ, వవిళ్ల మజరా, ఉప్పలపాడు గ్రామం, ఎల్.పి. నెం. 557, సర్వే నెం. 324-2, ఇంటి నెం. 6-576, ఇంటి అసెస్‌మెంట్ నెం. 576 గల స్థిరాస్తి, స్థలం యొక్క సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 18 అంకణములు లేదా 144 చదరపు గజముల స్థలం, అందులో 288 చదరపు అడుగుల స్లాబ్ మరియు 72 చదరపు అడుగుల షీట్ల ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి, ఒక అడుగు వైపు గోడ, విద్యుత్ కనెక్షన్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, విద్యుత్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, మరుగుదొడ్డి, స్నానాల గది మొదలైనవి మరియు దానికి సంబంధించిన అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: పిండి ఆనంద్ ఇల్లు, దక్షిణం: డక్కా యేసేబు ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000883114, యానంబాకు జానకి రామయ్య, యానంబాకు తిరుపతమ్మ | 01-Jul-25 10,40,413/- 30-జూన్-25 నాటికి పది లక్షల నలభై వేల నాలుగు వందల పదమూడురూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్ రిజిస్ట్రార్, విడవలూరు మండలం, వవిళ్ల గ్రామ పంచాయతీ, సర్వే నెం. 324-2, ఎల్.పి. నెం. వవిళ్ల గ్రామం, ఎస్.టి. కాలనీ, అసెస్‌మెంట్ నెం. 716లో గల 18 అంకణములు లేదా 144 చదరపు గజముల స్థలంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్‌లో 216 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి ఇల్లు మరియు 180 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏసిసి ఇల్లు, వాటి నిర్మాణాలతో మరియు అమరికలతో సహా, చుట్టూ సరిహద్దులు: తూర్పు: ఎం. మల్లికార్జున ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: వి. కృష్ణయ్య ఇల్లు, దక్షిణం: రోడ్డు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000262584, పైదతల కోటేశ్వర రావు, పెడితల రాణి | 01-Jul-25 6,50,125/- 25-జూన్-25 నాటికి ఆరు లక్షల యాభై వేల నూట ఇరవై ఐదు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎన్.టి.ఆర్. జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రీ, జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో, ఆర్.ఎస్. నెం. 311/1Bలో ఉన్న 169.4 చదరపు గజాల స్థలంలో గల స్థిరాస్తి మొత్తం భాగం, దీనికి సరిహద్దులు: తూర్పు: మట్టి రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: చింతారెడ్డి మల్లారెడ్డి మరియు పిడతల కోటేశ్వరరావుల ఆస్తి, దక్షిణం: పిడతల కోటేశ్వరరావు ఆస్తి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001830150, పాతూరి అంజమ్మ, పాతూరి లక్ష్మయ్య | 22-Aug-25 5,93,204/- Rs. 20-ఆగస్టు-25 నాటికి ఐదు లక్షల తొంబై మూడు వేల రెండు వందల నాలుగు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
110.0 చ.గజాల భూమిపై స్థిరాస్తి, సర్వే నెం. 455-2లో, బేరింగ్ డోర్ నెం. 2-871 పెద్దవరం గ్రామం వద్ద ఉంది, పెద్దవరం గ్రామపంచాయతీ ప్రాంతం, నందిగామ మండలం, పెద్దవరం, క్రిష్ణా జిల్లా, నందిగామ మండలం, పెద్దవరం, గ్రా. తూర్పు: ప్లాట్ నెం.42, పశ్చిమం: బజార్, ఉత్తరం: పాతూరి చిన్నారి ఆస్తి, దక్షిణం: బజార్

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660002521783, పెసరమిల్లి గురవయ్య, పెసరమిల్లి సీతమ్మ | 03-Oct-25 7,92,457/- 26-సెప్టెంబర్-25 నాటికి ఏడు లక్షల తొంబై రెండు వేల నాలుగు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
0.02 సెంట్లు లేదా 96.8 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న నివాస స్థలం, దానిపై ఉన్న ఆర్‌సిసి పైకప్పు గల నివాస గృహంతో పాటు, అన్ని సులభతర హక్కులతో సహా, ఆర్.ఎస్. నెం. 193, డోర్ నెం. 3-440, అసెస్‌మెంట్ నెం. 440, అడవిరావులపాడు గ్రామం, అడవిరావులపాడు గ్రామ పంచాయతీ పరిధి, నందిగామ మండలం, నందిగామ సబ్ రిజిస్ట్రార్, ఎన్.టి.ఆర్ జిల్లాలో ఉంది మరియు ఈ క్రింది సరిహద్దులను కలిగి ఉంది. ఆర్‌సిసి భవనం 483 చదరపు అడుగులు. తూర్పు: రహదారి, పడమర: వెల్పుల శ్రీనివాసరావు గారి ఆస్తి, ఉత్తరం: వెల్పుల వెంకటేశ్వర్లు గారి ఆస్తి, దక్షిణం: వెల్పుల చిన్న కటయ్య గారి ఆస్తి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000075287, పెసరమిల్లి జోజి, పెసరమిల్లి దేవమాత | 06-Aug-25 4,53,021/- 05-ఆగస్టు-25 నాటికి నాలుగు లక్షల యాభై మూడు వేల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, నందిగామ సబ్ రిజిస్ట్రీ పరిధిలోని అడవిరావెలపాడు గ్రామం మరియు గ్రామపంచాయతీ ప్రాంతంలో, ఆర్ఎస్ నెం. 193, అసెస్మెంట్ నెం. 462, డోర్ నెం. 4-462 గల 193.6 చదరపు గజాల భూమికి తూర్పున: వెల్పుల శివయ్య ఆస్తి, పడమరన: రోడ్డు, ఉత్తరాన: కమ్యూనిటీ హాల్, దక్షిణాన: పెసరమల్లి చిన లక్ష్మయ్య ఆస్తి సరిహద్దులుగా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24630000047009, పగడాల శ్రీనివాస్, పగడాల రాంబాయమ్మ, పగడాల చిన్నప్ప | 12-Sep-25 9,87,344/- 10-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ముంగలపల్లి గ్రామం, ముంగలపల్లి గ్రామ పంచాయతీ పరిధి, చంద్రలపాడు మండలం, నందిగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఎన్టీఆర్ జిల్లాలో గల, సర్వే నెం. 121, ఇంటి నెం. 1-225, అసెస్‌మెంట్ నెం. 225 కలిగిన, 0.05 సెంట్లు లేదా 242 చదరపు గజాల నివాస స్థలం మరియు దానిపై ఉన్న ఆర్‌సిసి పైకప్పు గల నివాస భవనం, అన్ని సులభతర హక్కులతో సహా. సరిహద్దులు: తూర్పున: సిమెంట్ రోడ్డు, పడమరన: పగడాల సౌద్ గారి ఇల్లు, ఉత్తరాన: పంచాయతీ రోడ్డు, దక్షిణాన: పెరుమల్లపల్లి ఉద్రమ్మ గారి ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001718542, కోట శ్రీనివాస రావు, కోట మణెమ్మ | 01-Sep-25 4,59,044/- 01-సెప్టెంబర్-25 నాటికి నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల నలభై నాలుగు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తోటరావులపాడు గ్రామం తోటరావులపాడు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న సర్వే నెం 197-1Cలో ఆస్తి మరియు భూమి కొలత 96.7994 చదరపు గజాలు చంద్రాలపాడు మండలం తోటరావులపాడు గ్రామ సచివాలయ సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా పశ్చిమం, కోటాకు పశ్చిమాన బెంజర్ రోడ్డు: బలుసుపాటి ఇస్సాకు ఆస్తి, దక్షిణం: కోట నూకయ్య ఆస్తి

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000765289, కొనకల జానయ్య, కొనకల సుజాత | 06-Sep-25 4,63,379/- 02-సెప్టెంబర్-25 నాటికి నాలుగు లక్షల అరవై మూడు వేల మూడు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
తోటరావులపాడు గ్రామం తోటరావులపాడు గ్రామపంచాయతీ ప్రాంతం చందర్లపాడు మండలం తోటరావులపాడు గ్రామ సచివాలయంలో ఉన్న సర్వే నెం 186-1 బేరింగ్ డోర్ నెం 4-184లో 120.7639 చదరపు గజాల భూమిపై ఆస్తిసబ్ రిజిస్ట్రీ చీతీ జిల్లా సరిహద్దులో ఉంది (ప్లింత్ ఏరియా 121.94) తూర్పు: జఢ రోడ్, పశ్చిమం: దంతమల మంగయ్య ఆస్తి, ఉత్తరం: రామాల సౌ రి ఆస్తి, దక్షిణం: కొనకల గురవయ్య ఆస్తి

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660002365195, కోట నరేష్, కోట బుల్లెమ్మ | 06-Sep-25 10,66,236/- 02-సెప్టెంబర్-25 నాటికి పది లక్షల అరవై ఆరు వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఆర్.ఎస్. నెం. 48, డోర్ నెం. 2-58, అసెస్‌మెంట్ నెం. 208, కసరబాడ గ్రామం గ్రామ కంఠం, కసరబాడ గ్రామ పంచాయతీ పరిధి, చందర్లపాడు మండలం, నందిగామ సబ్ రిజిస్ట్రార్, ఎన్.టి.ఆర్ జిల్లాలో ఉన్న, 0.04 1/2 సెంట్లు లేదా 217.8 చదరపు గజాలు లేదా 182.109 చదరపు మీటర్ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలతో పాటు, అన్ని సులభతర హక్కులతో కూడిన ఆస్తి యొక్క సరిహద్దులు: తూర్పు: పంచాయతీ సిమెంట్ రోడ్డు, పడమర: ఉతుకూరి విజయబాబు గారి ఆస్తి, ఉత్తరం: 33 అడుగుల పంచాయతీ సిమెంట్ రోడ్డు, దక్షిణం: దుగ్గి నాగేశ్వరరావు గారి ఆస్తి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24630000071563, మార్కాపుడి ప్రేమ్ కుమార్, మార్కపుడి లక్ష్మీ కుమారి | 01-Sep-25 5,10,511/- 01-సెప్టెంబర్-25 నాటికి ఐదు లక్షల పది వేల ఐదు వందల పదకొండు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
98.2222 చ.గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం అక్కడ నిర్మాణాలతో పాటు బేరింగ్ డోర్ నెం. 1-315, అసెస్‌మెంట్ నెం. 315, పొక్కునూరు గ్రామంలోని ఆర్ఎస్ నెం. 59, పొక్కునూరు పంచాయతీ ప్రాంతం, చందర్లపాడు మండలం, కృష్ణయ్య గ్రామ సచివాలయం జిల్లా. Rcc రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనాలు, సేల్ డీడ్ నం. 63021/2022 కింద కవర్ చేయబడిన ఆస్తి యొక్క షెడ్యూల్, తేదీ. 06/01/2022. 96.8056 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మాణాలతో పాటు బేరింగ్ డోర్ నెం. 2-139, అసెస్‌మెంట్ నెం. 390, పొక్కునూరు గ్రామంలోని ఆర్ఎస్ నెం. 59, పొక్కునూరు పంచాయితీ ప్రాంతం, చందర్లపాడు మండలం, పొక్కునూరు మండలం, పొక్కునూరు జిల్లా, తూర్పు ఆంధ్రో గ్రామం: బి. ఆంధ్రో గ్రామం. అబ్రహం, పశ్చిమం: కోట ఇస్సాక్, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వెం ఉ ల వీరరాఘవులు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001689264, అడిమల్ల వెంకటరత్నం, అడిమల్ల నీలమ్మ | 22-Aug-25 5,41,879/- 20-ఆగస్టు-25 నాటికి ఐదు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
139.6219 చ.గజాల భూమిపై స్థిరాస్తి., సర్వే నెం. 298-1లో, బేరింగ్ డోర్ నెం. 1-75 కొడవటికల్లు గ్రామం, కొడవటికల్లు గ్రామ పంచాయతీ ప్రాంతం,చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామ సచివాలయ సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా ప్లింత్ ఏరియా 375 చదరపు అడుగుల తూర్పు: జఢ రోడ్డు, పశ్చిమం: ఆదిమల్ల దాసు ఆస్తి, ఉత్తరం: ఆదిమల్ల ప్రభుదాసు ఆస్తి, దక్షిణం: ఆదిమల్ల చిన్నబాబు ఆస్తి

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001019477, చావల వీరయ్య, చావల మరియమ్మ | 08-Jul-25 4.49.054/- 08-జూలై-25 నాటికి నాలుగు లక్షల నలభై తొమ్మిది వేల యాభై నాలుగు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
99.7500 చదరపు అడుగుల భూమిపై స్థిరాస్తి మొత్తం ఆ పైస్ మరియు పార్శిల్. యార్డులు., సర్వే నెం. 298-1లో, బేరింగ్ డోర్ నెం. 1-96 కొడవటికల్లు గ్రామం, కొడవటికల్లు గ్రామపంచాయతీ ప్రాంతం, చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామ సచివాలయ డబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా ప్లింత్ ఏరియా, తూర్పు సిపిఆర్టీ 4 వెస్ట్ రోడ్ ద్వారా సరిహద్దులుగా ఉంది. నిమ్మయ్య, ఉత్తరం: కరిసె పాపమ్మ ఆస్తి, దక్షిణం: చింక కుమారి ఆస్తి

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001292111, గుర్రం గోపాల్, వీడగిరి తిరుష | 11-Jun-25 7,78,631/- 04-జూలై-25 నాటికి ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
242.0 చ.గజాల భూమిపై ఆస్తి R.S.No.220/1,ాంర్.చీశీ.43, బేరింగ్ డోర్ నం.1-42 చందర్లపాడు గ్రామం, చందర్లపాడు గ్రామపంచాయతీ ప్రాంతంలో ఉంది,చందర్లపాడు మండలం, నందిగామ సబ్ రిజిస్ట్రీ, N.T.R జిల్లా సరిహద్దులో ఉంది: తూర్పు: గద్దె వెంకట్రావు మరియు ఇతరుల ఆస్తి, పశ్చిమం: జ.0 రోడ్డు, ఉత్తరం: కోటారు వెంకటేశ్వరులు ఆస్తి, దక్షిణం: రాపాల వెంకటేశ్వర్లు ఆస్తి

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000114514, బత్తుల అశోక్, బత్తుల సుజాత | 08-Oct-25 5,66,451/- 04-జూన్-25 నాటికి ఐదు లక్షల అరవై ఆరు వేల నాలుగు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
96.50 చ.గజాల స్థలంలో ఆస్తి., సర్వే నెం.280-1ూలో, బేరింగ్ డోర్ నం.34-147 నందిగామ, మధిరరోడ్-01 మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, నందిగామ మండలం, మధిరరోడ్-01 మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, నందిగామ మండలం, మధిరరోడ్-01 గ్రామ్ సచివాలయ ప్రాంతం, తూర్పు జిల్లా, బి. జిల్లా. బత్తుల రమేష్, పశ్చిమం: దొండ యేసు దాసు ఆస్తి, ఉత్తరం: డక్కమడుగుల బుల్లయ్య ఆస్తి, దక్షిణం: బత్తుల శ్రీనివాసరావు ఆస్తి

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23630000009143, చిలకపాటి పద్మావతి, చిలకపాటి బాల దుర్గా ప్రసాద్ | 18-Jul-24 10,63,300/- 17-జూన్-24 నాటికి పది లక్షల అరవై మూడు వేల మూడు వందల రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విడవలూరు మండలం, విడవలూరు గ్రామ పంచాయతీ, విడవలూరు గ్రామం, సర్వే నెం. 442-సి, వార్డు నెం. 5, కామాక్షి నగర్ ప్రాంతం, ఇంటి నెం. 5-51 సమీపంలో, అసెస్‌మెంట్ నెం. 897 గల ఇల్లు మరియు స్థలం, ఈ క్రింది సరిహద్దుల లోపల 20 అంకణములు లేదా 160 చదరపు గజాల స్థలంలో, 5 అంకణములు లేదా 360 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, అందులోని అన్ని సులభతర హక్కులతో పాటు. తూర్పు: ఇండియా కృష్ణ ఇల్లు, పడమర: వీధి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గంపల రమణయ్య ఇల్లు.

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23630000048999, దర్ల కామాక్షి, దర్ల వంశీ | 08-Jul-25 10,01,932/- 08-జూలై-25 నాటికి పది లక్షల ఒక్క వెయ్యి తొమ్మిది వంవదల ముప్పై రెండు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా కోవూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కొడవలూరు మండలం రామన్నపాలెం గ్రామ పంచాయతీ పరిధి రామన్నపాలెం గ్రామం సర్వే నెం. 59 వార్డు నెం. 1 హరిజనవాడ డోర్ నెం. 1-443తో అసెస్‌మెంట్ నెం. 443 హౌస్ సైట్ బౌండ్ చేయబడింది. ఈ సరిహద్దుల పరిధిలో 15 అంకనాలు లేదా 120 చ.మీ. గజాలు లేదా 100.35 చ. సైట్ యొక్క మీటర్లు 6.50 అంకనాలు లేదా 468 చ.మీ. Rcc స్లాబ్ హౌస్ యొక్క అడుగులు అన్ని ఫిక్స్‌చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో అందులో అన్ని సౌలభ్యం హక్కులను కలిగి ఉంటాయి. తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సుకుపల్లి కాంతమ్మ ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000588542, గంగపట్నం శ్రీధర్ రెడ్డి, గంగపట్నం సుప్రియ | 13-Nov-24 11,72,877/- 14-అక్టోబర్-24 నాటికి పదకొండు లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా కోవూరు సబ్-రిజిస్ట్రార్ కొడవలూరు మండలం రామన్నపాలెం గ్రామ పంచాయితీ రామన్నపాలెం గ్రామం సర్వే నెం. 124 పాతూరు ఏరియా 17 1/2 అంకనాలలో 37 1/2 అంకనాములు 37 1/2 అంకనాములు సైట్ అసెస్‌మెంట్ నెం. ప్రకటన కొలిచే 17 1/2 అంకనాలు లేదా 140 చదరపు. గజాల స్థలం మరియు దానిలో 648 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించబడింది. అడుగులు ఆర్‌సిసి ఇంటి నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ మొదలైనవి, తూర్పు: మేకల మునుస్వామి స్థలం, పశ్చిమం: రాజా వీధి, ఉత్తరం: జి పద్మావతి & జి శశిధర్ రెడ్డి, దక్షిణం: ములుమూడి శేషయ్య యొక్క స్థలం

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000665579, అరకొనం కుమార్ రాజ, అరకొనం దుర్గా | 19-11-2024 8,84,030/- 23-10-2024 నాటికి ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ముప్పై రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
స్థిరాస్తి బేరింగ్ సంఖ్య మరియు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా- కోవూరు సబ్-రిజిస్ట్రేషన్ - కొడవలూరు మండలం కొడవలూరు పంచాయితీ- కొడవలూరు గ్రామం- వార్డ్ నెం.5 రైల్వే గేట్ D.No.412/10- అసెస్‌మెంట్ నెం.661-అంకనాలు 18 ఉత్తరం మొత్తంలో 18 మొత్తం సర్వే నెం.412/1- కూల్చివేసిన ఇల్లు- ఈ సరిహద్దుల పరిధిలో 10 అంకనాలు లేదా 80 చదరపు విస్తీర్ణంలో కొత్తగా నిర్మించబడిన Rcc ఇల్లు. గజాలు లేదా 66.9చ.మీ. స్థలం , గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఇనిట్ Rcc సీలింగ్ హౌస్ తూర్పు వెంబడి 465 చదరపు అడుగుల విస్తీర్ణం: రాజా వీధి, పశ్చిమం: హౌస్ ఆఫ్ సి.అమరావతి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎ.మునెమ్మ ఇల్లు మరియు స్థలం

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000467308, పుండ్ల సుమంత్, పుండ్ల రాజేశ్వరి | 06-Aug-25 7,67,342/- 05-ఆగస్టు-25 నాటికి ఏడు లక్షల అరవై ఏడు వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు నగరం, అల్లిపురం మజారా, నవలకుల తోటలు, సర్వే నెం. 221, రెవెన్యూ సబ్-వార్డు నెం. 28/1ూా, డోర్ నెం. 3-92, అసెస్‌మెంట్ నెం. 1031141529 గల ఏ.సి.సి. షీట్ల ఇల్లు, స్థలం మొదలైనవి, ఈ క్రింది సరిహద్దుల లోపల (అఫిడవిట్ ప్రకారం డోర్ నెం. 28/1A-3-92): ఈ సరిహద్దుల లోపల 22 అంకణములు లేదా 176 చదరపు గజముల స్థలం, అందులో 04 అంకణములు లేదా 288 చదరపు అడుగుల ఏ.సి. షీట్ల ఇల్లు, ఆ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపు చట్రాలు, కిటికీలు, సీలింగ్ సామగ్రి, ఒక అడుగు స్థలం, హెచ్.ఎస్.సి. నెం. 3511226002465, కరెంట్ మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, విద్యుత్ ఉపకరణాలు, వైరింగ్, మరుగుదొడ్డి, స్నానాల గది, నాలుగు వైపులా ప్రహరీ గోడలు, చేతి పంపు మొదలైనవి, మరియు వాటికి సంబంధించిన అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: దాదా శేషయ్య ఇల్లు, పడమర: కొంతవరకు దాదా సుబ్బారావు స్థలం, 10 అడుగుల దారి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పుండ్ల సుబ్బారావు స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001580769, తిరువీధి రామమూర్తి, తిరువీధి వెంకట రమణమ్మ | 08-Jul-25 6,64,714/- 08-జూలై-25 నాటికి ఆరు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విడవలూరు మండలం, పర్లపల్లి గ్రామ పంచాయతీ, పర్లపల్లి గ్రామం, సర్వే నెం. 470-2, గిరిజన కాలనీ ప్రాంతం, ఇంటి స్థలం యొక్క అసెస్‌మెంట్ నెం. 158 (ఆస్తి పన్ను రసీదు ప్రకారం డోర్ నెం. 1-58) ఈ సరిహద్దుల లోపల ఉన్న 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలంలో, 3 అంకణములు లేదా 216 చదరపు అడుగుల స్లాబ్ ఇల్లు, 3 అంకణములు లేదా 216 చదరపు అడుగుల షీట్ల ఇల్లు, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి, కరెంట్ సర్వీస్ నెం. 3251405001094, విద్యుత్ అమరికలు, మరుగుదొడ్డి, స్నానాల గది మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: నాటకరాణి రమణయ్య ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: పిచ్చుక రమణయ్య ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24630000007715, చెముడుగుంట గోవర్ధన్, దగ్గోలు కమలాకుమారి | 08-Jul-25 5,80,865/- 08-జూలై-25 నాటికి ఐదు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కొడవలూరు మండలం, అల్లూరుపాడు పంచాయతీకి చెందిన, సర్వే నెం. 37లోని సైట్‌లో, ల్యాండ్ సర్వేయర్ నివేదిక ఎల్.పి. నెం. 13 ప్రకారం, 12 అంకణములు లేదా 96 చదరపు గజములు లేదా 80.28 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు అందులో 5 అంకణములు లేదా 360 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న అసంపూర్తి స్లాబ్ ఇల్లు, డోర్ నెం. 1-58, అసెస్‌మెంట్ నెం. 58లో ఉన్న ఇంటి స్థలం మొదలైన స్థిరాస్తి మొత్తం భాగం. సరిహద్దులు:- ఈ సరిహద్దుల లోపల 12 అంకణములు లేదా 96 చదరపు గజములు లేదా 80.28 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం. అందులో 05 అంకణములు లేదా 360 చదరపు అడుగుల స్లాబ్ ఇల్లు ఉంది. ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, విద్యుత్ ఫిట్టింగ్‌లు, కరెంట్ సర్వీస్ నెం. 3251202000283 మొదలైనవి మరియు అందులోని అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: విడవలూరు వెంకయ్య ఇల్లు, పడమర: రాజా వీధి, ఉత్తరం: పొంగులూరు రమణయ్య ఇల్లు, దక్షిణం: రోల్లా ఆడెమ్మ ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000053231, పొంతగాని పద్మ, పొంతగాని సా కృష్ణ | 26-Sep-25 9,60,089/- 25-సెప్టెంబర్-25 నాటికి తొమ్మిది లక్షల అరవై వేల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విడవలూరు మండలం, పర్లపల్లి గ్రామ పంచాయతీ పరిధి, పర్లపల్లి గ్రామం, ఎస్.సి. కాలనీ, సర్వే నెం. 451/1C, గ్రామ కంఠంలో ఉన్న స్థిరాస్తి, 16 అంకణములు లేదా 107.024 చదరపు మీటర్ల స్థలం, అసెస్‌మెంట్ నెం. 256 గల ఇంటితో సహా, సరిహద్దులు: ఈ సరిహద్దుల లోపల 16 అంకణములు లేదా 107.024 చదరపు మీటర్ల స్థలం, మరియు 10 అంకణములు లేదా 720 చదరపు అడుగుల ఆర్.సి.సి. ఇల్లు, కరెంట్ మీటర్ నెం. 3251405000539 తో, అందులోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా, మరియు అన్ని సులభతర హక్కులతో సహా. తూర్పు: రోడ్డు, పడమర: కొల్లు దామోదర్ ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: యల్లంపతి భారతి ఇల్లు మరియు స్థలం, దక్షిణం: పొంటగాని శ్రీనివాసులు ఇల్లు మరియు స్థలం.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001486176, పడాల నారాయణమూర్తి, చెజర్ల కోమలి | 11-Jun-25 8,37,068/- 04-జూన్-25 నాటికి ఎనిమిది లక్షల ముప్పై ఏడు వేల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విడవలూరు మండలం, విడవలూరు గ్రామ పంచాయతీ, విడవలూరు గ్రామం, సర్వే నెం. 444-బి, 5వ వార్డు, కామాక్షి నగర్, ఇంటి నెం. 5-39 సమీపంలో, అసెస్‌మెంట్ నెం. 861 గల స్లాబ్ ఇంటి స్థలం, (ఆస్తి పన్ను రసీదు ప్రకారం ఇంటి నెం. 5-39-1) ఈ సరిహద్దుల లోపల ఉన్న 18 అంకణములు లేదా 144 చదరపు గజాల స్థలంలో, అందులో ఉన్న 5 అంకణములు లేదా 360 చదరపు అడుగుల స్లాబ్ ఇల్లు, ఈ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపుల ఫ్రేములు, కిటికీలు, పైకప్పు సామగ్రి, ఒక అడుగు స్థలం, విద్యుత్ కనెక్షన్ మొదలైన అన్ని హక్కులతో సహా. తూర్పు: చల్లా శారద ఇల్లు, పడమర: రాజా వీధి, ఉత్తరం: వీధి, దక్షిణం: గుమ్మడి కామక్షయ్య ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24630000070114, పనేటి పవన్ కుమార్, కాకాని విజయ లక్ష్మీ | 08-Oct-25 7,34,459/- 08-అక్టోబర్-25 నాటికి ఏడు లక్షల ముప్పై నాలుగు వేల నాలుగు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా కోవూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కొడవలూరు మండలం ఆలూరుపాడు గ్రామపంచాయతీ ఆలూరుపాడు గ్రామం ఎల్పి నెం 463 సర్వే నెం. 198లో ఆర్‌సిసి యొక్క అసెస్‌మెంట్ నెం 129తో నిర్మించబడింది.స్లాబ్ హౌస్ మరియు సైట్ ఈ సరిహద్దుల పరిధిలో 18 అంకనాలు లేదా 144 చదరపు గజాల స్థలంలో సరిహద్దులుగా ఉన్నాయి Rcc 10 అంకనాల విస్తీర్ణంలో స్లాబ్ హౌస్ లేదా 720 చదరపు అడుగుల విస్తీర్ణంలో అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్స్‌చర్‌లతో పాటు అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్సర్‌లతో పాటుగా తూర్పు, కన్నగిరి రోడ్డుతో సహా అన్ని సౌలభ్యాలు ఉన్నాయి: స్వామి, ఉత్తరం: కాకాణి వెంకటేశ్వర్లు ఇల్లు, దక్షిణం: కాకాణి మల్లికార్జున ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660002303084, బొజ్జగాని నాగమ్మ, బొజ్జగాని శ్రీను | 11-Jun-25 6,41,843/- 04-జూన్-25 నాటికి ఆరు లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల నలభై మూడు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా, నందిగామ మండలం, మగుల్లు గ్రామ పంచాయతీ పరిధిలోని మగుల్లు గ్రామం, మగుల్లు గ్రామ సచివాలయం, ఎస్.ఆర్.ఓ పరిధిలో గల, ఆర్ఎస్ నెం. 381 కలిగిన, 144.6667 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై గల నిర్మాణములు. తూర్పు నుండి పడమర వరకు అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు అడుగుల కొలతలతో, మొత్తం చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. సరిహద్దులు: తూర్పు: పల్లంటి రామారావు గారి ఇల్లు, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: బొజ్జగాని నాగారత్నమ్మ గారి ఇల్లు, దక్షిణం: మాచెర్ల సుకవేణి గారి ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660002211266, పెసిమెల్లి అబ్రహం, పెసరమెల్లి అనూష | 06-Aug-25 5,85,483/- 05-ఆగస్టు-25 నాటికి ఐదు లక్షల ఎనభై ఐదు వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
రాఘవాపురం గ్రామం, కమ్మవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధి, నందిగామ మండలం, నందిగామ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ఎన్టీఆర్ జిల్లాలో గల, 96.8 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడిన భవనంతో కూడిన స్థలం, దీనికి డోర్ నెం. 1-11, అసెస్‌మెంట్ నెం. 11, ఆర్.ఎస్. నెం. 44-1 కలదు మరియు దీనికి తూర్పున: సిమెంట్ రోడ్డు, పడమరన: బానవతు తులసికి చెందిన ఆస్తి, ఉత్తరాన: కటారపు విజయకు చెందిన ఆస్తి, దక్షిణాన: సంగేపు తులసమ్మకు చెందిన ఆస్తి సరిహద్దులుగా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001076398 & 24660001946660, బెల్లంకొండ లోకేష్, బెల్లంకొండ సుజాత | 25-Jul-25 5,79,249/- 25-జూలై-25 నాటికి ఐదు లక్షల డెబ్బై తొమ్మిది వేల రెండు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే మరియు ఒక లక్షా, తొంబై రెండు వేల నాలుగు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
96.8 చ.కి.లో ఓండ్‌పై నిర్మించే ఆర్‌సిసి స్థిరాస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్. R S Non126/1A Asstno 448 బేరింగ్ డోర్ నెం 2-127/1లో ఉన్న గజాలు కొండూరు గ్రామం కొండూరు గ్రామ పంచాయతీ ఏరియా నందిగ్రామ మండలం నందిగామ సబ్ రెజి వద్ద ఉంది. N T R జిల్లా పొట్టిపింజర రాములు సౌత్ సిమెంట్ రోడ్ వెస్ట్ పోర్పర్టీ ఆఫ్ బెల్లంకొండ లోకేష్ ఉత్తరం ఆస్తి బుల్లంకొండ కరుణాకరరావు తూర్పు: పొట్టిపింజర రాములు ఆస్తి, పశ్చిమం: బెల్లంకొండ లోకేష్ ఆస్తి, ఉత్తరం: బెల్లంకొండ కరుణాకరరావు ఆస్తి, సౌత్: సిమెంట్ రోడ్

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000740246, కత్తుల ప్రసాద్, కత్తుల వెంకట్రావమ్మ | 18-Aug-25 4,89,500/- 16-ఆగస్టు-25 నాటికి నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు మాత్రమే | 21-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
65.7778 చ.క. విస్తీర్ణంలో భూమిపై ఆస్తి. పెనుగంచిప్రోలు గ్రామం పెనుగంచిప్రోలు2 గ్రామ పంచాయితీ ప్రాంతంలో ఉన్న సర్వే నెం. 438-1జ బేరింగ్ డోర్ నెం. 7-109లోని గజాలుపెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు2 గ్రామ సచివాలయ సబ్ రిజిస్ట్రీ కృష్ణా జిల్లా సరిహద్దులో ఉంది. తూర్పు: రోడ్డు, పడమర: ములగి గోపి ఆస్తి, ఉత్తరం: కోట విల్సన్ ఆస్తి, దక్షిణం: కత్తుల శ్రీను ఆస్తి

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000641631, కర్రా బసవయ్య, కర్రా సుజాత | 08-Jul-25 7,99,773/- 08-జూలై-25 నాటికి ఏడు లక్షల తొంబై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే | 22-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా చల్లపల్లిలో ూతీశీ మోపిదేవి మండలం మోపిదేవి గ్రామంలో ఐ చీశీ 2-35లో రూ.నో 444-2లో 145 చదరపు గజాల ఆస్తితో పాటు =ఎఢ భవనంతో పాటు అన్ని సౌలభ్యం హక్కులు తూర్పున సరిహద్దులుగా ఉన్నాయి: పంచాయితీదేవి స్థలం, పశ్చిమం: గోవాడ శ్రీరాములు ఇంటి స్థలం తూర్పు: ఉత్తరం ఉత్తరం, పంచాయతీ రామితేలు, గోవాడ: పంచాయితీ రామితేలు, గోవాడ శ్రీరాములు ఇంటి స్థలం. సిసి రోడ్

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660002067108, కొనల సూర్య, కొనల బేబి | 27-Mar-25 5,16,324/- 26-మార్చి-25 నాటికి ఐదు లక్షల పదహారు వేల మూడు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే | 22-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా, బంటుమిల్లి మండలం, మల్లేశ్వరం గ్రామంలోని డి. నెం. 5-121, అసెస్‌మెంట్ నెం. 5-121, ఆర్.ఎస్. నెం. 163-5లో గల 142.6389 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి, దానిపై ఉన్న ఆర్‌సిసి భవనంతో పాటు, అన్ని సులభతర హక్కులతో సహా, తూర్పున: పంచాయతీ రోడ్డు, పడమరన: పంచాయతీ రోడ్డు, ఉత్తరాన: పీతల పద్మ, దక్షిణాన: పంచాయతీ రోడ్డు సరిహద్దులుగా ఉంది.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24630000049455, తోట లక్ష్మీనారాయణ, తోట వెంకట నరసమ్మ | 12-Sep-25 8,31,243/- 10-సెప్టెంబర్-25 నాటికి ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల రెండు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే | 22-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
వస్తువు 1 కృష్ణా జిల్లా, అవనిగడ్డ ఎస్ఆర్ఓ, అవనిగడ్డ మండలం, రామకోటిపురం గ్రామం, మోడుమూడి గ్రామపంచాయతీ పరిధిలో, డోర్ నెం. 7-29 సమీపంలో, ఆర్ఎస్ నెం. 3-1లో ఉన్న 295.13 చదరపు గజాల విస్తీర్ణంలో గల ఆస్తి, దానిపై ఉన్న ఆర్‌సిసి భవనంతో పాటు అన్ని సులభతర హక్కులతో, చుట్టూ సరిహద్దులతో; వస్తువు 2 కృష్ణా జిల్లా, అవనిగడ్డ ఎస్ఆర్ఓ, అవనిగడ్డ మండలం, రామకోటిపురం గ్రామం, మోడుమూడి గ్రామపంచాయతీ పరిధిలో, డోర్ నెం. 7-29 సమీపంలో, ఆర్ఎస్ నెం. 3-1లో ఉన్న 30.5 చదరపు గజాల విస్తీర్ణంలో గల ఆస్తి, దానిపై ఉన్న ఆర్‌సిసి భవనంతో పాటు అన్ని సులభతర హక్కులతో, చుట్టూ సరిహద్దులతో; వస్తువు 1 మరియు 2 యొక్క మొత్తం విస్తీర్ణం (295.13o30.5) 325.38 చదరపు గజాలు తూర్పు: 1) తోట అంకారావు గారి స్థలం మరియు ఇల్లు మరియు 2వ వస్తువు ఉమ్మడి దారి 43.0 అడుగులు 2) పంచాయతీ రోడ్డు 9.0 అడుగులు, పడమర: 1) నడూరి రాఘవేంద్రరావు గారి స్థలం మరియు ఇల్లు 42.0 అడుగులు 2) వస్తువు నెం. 1 యొక్క స్థలం మరియు భవనం 9.0 అడుగులు, ఉత్తరం: 1) ముల్లపూడి నాగబాబు గారి స్థలం మరియు భవనం 62.06 అడుగులు 2) తోట నాగేశ్వరరావు గారి స్థలం మరియు భవనం 60.6 అడుగులు, దక్షిణం: 1) అప్పికట్ల లక్ష్మీనారాయణ గారి స్థలం మరియు ఇల్లు 62.6 అడుగులు 2) తోట అంకారావు గారి స్థలం మరియు ఇల్లు మరియు 2వ వస్తువు ఉమ్మడి దారి 60.6 అడుగులు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660000883374, ఒడుగు రమేష్, ఒడుగు సునీత | 08-Jul-25 8,15,287/- 08-జూలై-25 నాటికి ఎనిమిది లక్షల పదిహేను వేల రెండు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే | 22-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా - మచిలీపట్నం ఎస్.ఆర్.ఓ - మచిలీపట్నం మండలం - బందరుకోట, డోర్ నెం. 31/40-A వద్ద గల 81.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి మరియు దానిపై ఉన్న ఆర్‌సిసి భవనం, అన్ని సులభతర హక్కులతో సహా, దీనికి సరిహద్దులుగా: తూర్పు: మున్సిపల్ రోడ్డు, పడమర: మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: ఓడుగు బాలకృష్ణ ఇల్లు, దక్షిణం: ఓడుగు యేసురత్నం ఇల్లు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660002169226, బండికోల్ల బాబూ రావు, బండికోల్ల మేరి | 18-Aug-25 6,34,089/- 16-ఆగస్టు-25 నాటికి ఆరు లక్షల ముప్పై నాలుగు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 22-Jan-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
కృష్ణా జిల్లా, చల్లపల్లి ఎస్.ఆర్.ఓ, మచిలీపట్నం మండలం, పెదయదర గ్రామం, గ్రామ పంచాయతీ పరిధిలోని డి.నెం. 1-128, అసెస్‌మెంట్ నెం. 128, ఆర్.ఎస్.నెం. 60/3లో గల 271.9 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న ఆర్‌సిసి భవనం, అన్ని సులభతర హక్కులతో సహా, దీనికి సరిహద్దులు: తూర్పు: దొంక రోడ్డు, పడమర: అరికి నంచరయ్య గారి ఆస్తి, ఉత్తరం: బొడ్డు మాణిక్యాల రావు గారి ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 23/01/2026 స్థలం : ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సామాన్యుడికి పట్టాభిషేకం

- పద్మ పురస్కారాలపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు
- అసమాన ప్రతిభ కనబరిచిన దిగ్గజాలకు అత్యున్నత పౌర పురస్కారాలు
- క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా సేవ చేస్తున్న సాధారణ వ్యక్తులకు గుర్తింపు
- భారతీయ చలన చిత్ర సీమకు సేవలందించిన వారి అందిన అండ
- క్రీడా, వైద్య, సాంకేతిక రంగాలలో ప్రతిభ చారినవారికీ దక్కిన అవార్డులు




తేజస్విని
హైదరాబాద్


భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవ వేళ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాలు దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా వివిధ రంగాల్లో అసమాన ప్రతిభ కనబరిచిన దిగ్గజాలను ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారాలతో సత్కరించింది. ఈసారి మొత్తం 131 మందిని పద్మ పురస్కారాలు వరించాయి, ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్ మరియు 113 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. ఈ జాబితాలో మహిళలు, విదేశీయులు మరియు మరణానంతరం పురస్కారాలు పొందిన వారు కూడా ఉన్నారు. ఈ ఏడాది అవార్డుల ఎంపికలో ప్రభుత్వం ఒక గొప్ప మార్పును ప్రదర్శించింది. గతంలో కేవలం ప్రముఖులు, రాజకీయ నాయకులకే పరిమితమైన ఈ పురస్కారాలు, ఇప్పుడు క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా సేవ చేస్తున్న సామాన్యులకు దక్కడం హర్షణీయం. ప్రచారం కోరుకోకుండా, సమాజం కోసం శ్రమిస్తున్న ఎందరో వ్యక్తులను గుర్తించడం వల్ల సామాన్య మానవుడికి కూడా ఈ దేశంలో ప్రాధాన్యత ఉందనే నమ్మకం బలపడుతోంది.

**పద్మ విభూషణ్ గ్రహీతలు :**

దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం పొందిన ఐదుగురు ప్రముఖులు వీరే:

ధర్మేంద్ర సింగ్ డియోల్ (మరణానంతరం): భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలకు గాను కళారంగంలో ఈ పురస్కారం దక్కింది.

జస్టిస్ కె.టి. థామస్: న్యాయ రంగంలో ఆయన చేసిన విశేష కృషికి గాను పబ్లిక్ అఫైర్స్ విభాగంలో ఈ గౌరవం లభించింది.

ఎన్. రాజమ్: శాస్త్రీయ సంగీతంలో, ముఖ్యంగా వయొలిన్ విద్వాంసురాలిగా ఆమె చేసిన సేవలకు కళారంగంలో అవార్డు దక్కింది.

వి.ఎస్. అచ్యుతానందన్ (మరణానంతరం): కేరళ మాజీ ముఖ్యమంత్రిగా ప్రజా సేవలో ఆయన పోషించిన పాత్రకు ఈ గుర్తింపు లభించింది.

పి. నారాయణన్: సాహిత్యం మరియు విద్యా రంగంలో చేసిన కృషికి గాను ఈ అత్యున్నత పురస్కారం దక్కింది.

పద్మ భూషణ్ గ్రహీతలు (13) – ప్రధాన వ్యక్తులు

డాక్టర్ నోరి దత్తాత్రేయుడు: వైద్యం, అమెరికా (ఎన్ ఆర్ ఐ). క్యాన్సర్ చికిత్సలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన తెలుగు వైద్యులు.

శ్రీ మమ్ముట్టి: కళారంగం, కేరళ. మలయాళ చిత్ర పరిశ్రమలో దిగ్గజ నటుడు.

శ్రీమతి అల్కా యాగ్నిక్: కళారంగం, మహారాష్ట్ర. సంగీత ప్రపంచంలో తన గాత్రంతో కోట్లాది మందిని అలరించిన గాయని.

శ్రీ ఉదయ్ కోటక్: వాణిజ్యం మరియు పరిశ్రమలు, మహారాష్ట్ర. బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన పారిశ్రామికవేత్త.

శ్రీ విజయ్ అమృతరాజ్: క్రీడలు, అమెరికా (ఎన్ ఆర్ ఐ ). టెన్నిస్ రంగంలో భారత్ గర్వించదగ్గ క్రీడాకారుడు.

శ్రీ శిబూ సోరెన్ (మరణానంతరం): ప్రజా వ్యవహారాలు, జార్ఖండ్.

శ్రీ పియూష్ పాండే (మరణానంతరం): కళారంగం, అడ్వర్టైజింగ్ రంగం.

పద్మశ్రీ పొందిన తెలుగు తేజాలు (11 మంది)

తెలుగు రాష్ట్రాల నుంచి ఈసారి వైవిధ్యమైన రంగాల్లో నిపుణులు ఎంపికయ్యారు:

శ్రీ గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ (రాజేంద్ర ప్రసాద్): కళలు, ఆంధ్రప్రదేశ్. కామెడీ కింగ్‌గా, విలక్షణ నటుడిగా 5 దశాబ్దాల సినీ సేవకు గుర్తింపు.

శ్రీ మాగంటి మురళీ మోహన్: కళలు, ఆంధ్రప్రదేశ్. నటుడిగా, నిర్మాతగా మరియు సామాజిక సేవకుడిగా చేసిన కృషికి.

శ్రీమతి దీపికా రెడ్డి: కళలు (కూచిపూడి), తెలంగాణ. కూచిపూడి నృత్యాన్ని విశ్వవ్యాప్తం చేస్తున్న నృత్యకారిణి.

డాక్టర్ పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి: వైద్యం (ఆంకాలజీ), తెలంగాణ. క్యాన్సర్ బాధితులకు అందిస్తున్న విశిష్ట సేవలకు.

డాక్టర్ గూడూరు వెంకటరావు: వైద్యం (గ్యాస్ట్రోఎంటరాలజీ), తెలంగాణ. ఏఐజీ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు.

డాక్టర్ కుమారస్వామి తంగరాజ్: సైన్స్ అండ్ ఇంజనీరింగ్, తెలంగాణ. జన్యుశాస్త్రంలో ఆయన చేసిన పరిశోధనలకు.

శ్రీ గడ్డమనుగు చంద్రమౌళి: సైన్స్ అండ్ ఇంజనీరింగ్, తెలంగాణ. క్షిపణి సాంకేతికతలో ఆయన చేసిన కృషికి.

శ్రీ రామ రెడ్డి మామిడి (మరణానంతరం): పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ, తెలంగాణ. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసినందుకు.

శ్రీ గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం): కళలు, ఆంధ్రప్రదేశ్. అన్నమయ్య సంకీర్తనల ప్రచారానికి జీవితాన్ని అంకితం చేసిన గాయకుడు.

శ్రీ వెంపటి కుటుంబ శాస్త్రి: సాహిత్యం మరియు విద్య, ఆంధ్రప్రదేశ్. సంస్కృత భాషా ప్రచారానికి చేసిన కృషికి.

శ్రీ కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణ్యన్: సైన్స్ అండ్ ఇంజనీరింగ్, తెలంగాణ.

పద్మశ్రీ జాబితాలో ఇతర విశిష్ట వ్యక్తులు

శ్రీమతి మల్లికా సాగర్: కళారంగం, మహారాష్ట్ర. ప్రముఖ ఆర్ట్ క్యూరేటర్ మరియు వేలం నిర్వాహకురాలిగా ఆమె చేసిన సేవలకు గుర్తింపు.

శ్రీ ఎన్. రామ్: సాహిత్యం మరియు విద్య (జర్నలిజం), తమిళనాడు. జర్నలిజం రంగంలో దశాబ్దాల పాటు నిబద్ధతతో పనిచేసినందుకు.

శ్రీమతి గీతా మహలిక్: కళలు (ఒడిస్సీ నృత్యం), ఒడిశా. శాస్త్రీయ నృత్యాన్ని సంరక్షిస్తున్నందుకు.

శ్రీ సన్యాసి రావు: సామాజిక సేవ, ఆంధ్రప్రదేశ్. ఉత్తరాంధ్ర ప్రాంతంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసినందుకు.

శ్రీ బి. పప్పమ్మాళ్ (మరణానంతరం): వ్యవసాయం, తమిళనాడు. 105 ఏళ్ల వయస్సు వరకు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన ధీశాలి.

క్రీడా రంగం :

క్రీడల విభాగంలో పద్మశ్రీ పురస్కారాలు యువ క్రీడాకారులకు గొప్ప ప్రేరణనిచ్చాయి.

శ్రీ రోహిత్ శర్మ: క్రికెట్ రంగంలో ఆయన సాధించిన విజయాలకు, భారత జట్టును నడిపించిన తీరుకు ఈ గౌరవం దక్కింది.

శ్రీమతి హర్మన్‌ప్రీత్ కౌర్: మహిళా క్రికెట్‌లో ఆమె చూపిన తెగువ మరియు నాయకత్వ పటిమకు గుర్తింపు.

శ్రీ పంకజ్ అద్వానీ: బిలియర్డ్స్ మరియు స్నూకర్ రంగంలో అంతర్జాతీయ వేదికలపై భారత పతాకాన్ని ఎగురవేసినందుకు.

సైన్స్, టెక్నాలజీ ,వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి

వైద్య రంగంలో కేవలం చికిత్స మాత్రమే కాకుండా, పరిశోధనలు చేస్తున్న వారికి ఈసారి ప్రాధాన్యత పెరిగింది.

డాక్టర్ టి.పి. లాహేన్: మహారాష్ట్రకు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు. లక్షలాది మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి చూపును ప్రసాదించారు.

శ్రీమతి గీతా వర్ధన్: సైన్స్ అండ్ ఇంజనీరింగ్, తెలంగాణ. రక్షణ రంగ పరిశోధనల్లో కీలక పాత్ర పోషించిన మహిళా శాస్త్రవేత్త.

శ్రీమతి కమలా పూజారి (మరణానంతరం): వ్యవసాయం, ఒడిశా. వందలాది వరి వంగడాలను సంరక్షించిన ఆదివాసీ మహిళ.

పద్మశ్రీలో సామాన్యుల సందడి :

శ్రీ అంకే గౌడ: కర్ణాటక. మాజీ బస్ కండక్టర్, రెండు మిలియన్లకు పైగా పుస్తకాలతో అతిపెద్ద ఉచిత లైబ్రరీని ఏర్పాటు చేశారు.

శ్రీమతి అర్మిడా ఫెర్నాండెజ్: మహారాష్ట్ర. ఆసియాలోనే మొట్టమొదటి హ్యూమన్ మిల్క్ బ్యాంక్‌ను స్థాపించిన శిశువైద్య నిపుణురాలు.

శ్రీ భిక్లియా లడక్యా ధిందా: మహారాష్ట్ర. 90 ఏళ్ల గిరిజన కళాకారుడు, అంతరించిపోతున్న తర్ప వాయిద్యకారుడు.

ఈ అవార్డుల ప్రకటన ద్వారా ప్రభుత్వం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది: ప్రతిభ ఎక్కడ ఉన్నా, అది సామాన్యుల దగ్గర ఉన్నా, ప్రముఖుల దగ్గర ఉన్నా దేశం దానిని గుర్తిస్తుంది. ముఖ్యంగా ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు, ధర్మ ప్రచారకులు మరియు ప్రాణాలు కాపాడే వైద్యులకు మరిన్ని పురస్కారాలు దక్కడం ద్వారా సమాజంలో నైతిక విలువలు పెంపొందుతాయి.

పద్మ పురస్కారాలు కేవలం వ్యక్తులకు ఇచ్చే గౌరవం మాత్రమే కాదు, అవి సమాజంలో సేవా దృక్పథాన్ని రగిలించే అగ్నిశిఖలు. ఒక సామాన్య రైతు, ఒక మారుమూల గిరిజన కళాకారుడు లేదా నిస్వార్థంగా సేవ చేసే వైద్యుడు రాష్ట్రపతి భవనంలో అత్యున్నత పురస్కారం అందుకుంటున్నప్పుడు, అది కోట్లాది మంది భారతీయులకు ఒక బలమైన సందేశాన్ని ఇస్తుంది. మనం చేసే పనిలో నిజాయితీ, సమాజం పట్ల నిబద్ధత ఉంటే ఈ దేశం మనల్ని గుర్తిస్తుంది అనే నమ్మకాన్ని ఈ అవార్డులు కలిగిస్తాయి. ముఖ్యంగా యువతకు ఇవి గొప్ప దిశానిర్దేశం చేస్తాయి. ధనార్జనే ధ్యేయంగా కాకుండా, దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలనే తపనను ఇవి రేకెత్తిస్తాయి. ఈ పురస్కారాల ద్వారా వెలుగులోకి వచ్చే ప్రతి కథ ఒక పాఠం, ప్రతి జీవితం ఒక స్ఫూర్తి.

సమాజంపై ప్రభావం – ప్రేరణ

ఈ పురస్కారాల వల్ల సమాజంలో నిశ్శబ్ద విప్లవం సంభవిస్తోంది. ప్రచారం లేకపోయినా, గుర్తింపు రాకపోయినా దశాబ్దాల పాటు కష్టపడే అన్‌సంగ్ హీరోస్ (గుర్తింపు లేని వీరులు) నేడు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇది చూసి సామాన్య ప్రజలు కూడా తమ చుట్టూ ఉన్న సమస్యలపై స్పందించేలా ప్రేరణ పొందుతున్నారు. వైద్యులు మారుమూల గ్రామాల్లో సేవ చేయడానికి, యువత అంతరించిపోతున్న కళలను నేర్చుకోవడానికి, శాస్త్రవేత్తలు సామాన్యుడికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయడానికి ఈ గౌరవం ఒక పెద్ద ఊతాన్ని ఇస్తుంది. పద్మ అవార్డుల ఎంపికలో పారదర్శకత పెరగడం వల్ల, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ దేశం అండగా ఉంటుందనే భరోసా ప్రజల్లో కలిగింది.

మలి వయసులో ఉన్న వృద్ధులను గౌరవించడం, సనాతన ధర్మాన్ని కాపాడే చాగంటి కోటేశ్వరరావు గారి వంటి ప్రవచనకర్తలను గుర్తించడం వల్ల కూడా సమాజంలో నైతిక విలువలు పునరుద్ధరించబడతాయి. ధర్మ రక్షణ కేవలం ఒక వర్గానికి సంబంధించింది కాదు, అది దేశ మూలాలను కాపాడే ప్రక్రియ. ఇటువంటి వ్యక్తులను గౌరవించడం ద్వారా రాబోయే తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాల విలువను ప్రభుత్వం చాటిచెబుతోంది. వైద్య రంగంలో వ్యాపార ధోరణి తగ్గి, మానవతా దృక్పథం పెరగడానికి ఇలాంటి అవార్డులే ప్రాతిపదిక కావాలి. ప్రభుత్వం భవిష్యత్తులో కూడా క్షేత్రస్థాయిలో పని చేసే వ్యక్తులను వెలికితీస్తూ, సేవను సంప్రదాయంగా మార్చాలి.

ఈ పౌర పురస్కారాలు కేవలం ఒక వ్యక్తికి దక్కిన గౌరవం మాత్రమే కాదు, అవి సమాజంలోని ప్రతి వ్యక్తికి ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతాయి. ఎటువంటి స్వార్థం లేకుండా, సమాజ శ్రేయస్సు కోరి పని చేసే వారికి దేశం ఎప్పుడూ అండగా ఉంటుందనే నమ్మకాన్ని ఇవి కలిగిస్తాయి. ముఖ్యంగా ప్రభుత్వం సామాన్యులను గుర్తించడం వల్ల, క్షేత్రస్థాయిలో పని చేసే లక్షలాది మంది కార్యకర్తలకు, కళాకారులకు మరియు సామాజిక సేవకులకు ఒక కొత్త ఉత్సాహం లభిస్తోంది. ఒక సాధారణ టీ అమ్మే వ్యక్తి లేదా మారుమూల గ్రామంలోని గిరిజన వైద్యురాలు పద్మశ్రీ అందుకోవడం చూసినప్పుడు, సామాన్య ప్రజల్లో కూడా దేశం పట్ల భక్తి మరియు సేవా దృక్పథం పెరుగుతాయి. ఈ పురస్కారాలు ప్రతి భారతీయుడిని తమ రంగంలో అత్యుత్తమంగా రాణించేలా మరియు సమాజానికి ఏదో ఒకటి చేయాలనే దిశగా ప్రేరేపిస్తాయి.

పద్మశ్రీ వంటి అవార్డులు పొందిన సామాన్యుల జీవిత గాథలు పాఠ్యపుస్తకాల్లో చేర్చడం ద్వారా చిన్నప్పటి నుండే పిల్లల్లో సామాజిక స్పృహను పెంపొందించవచ్చు. ముఖ్యంగా వైద్య రంగంలో విశేష కృషి చేస్తున్న వారు కేవలం డబ్బు కోసం కాకుండా, ప్రాణ రక్షణ కోసం తపించాలనే స్ఫూర్తిని ఈ అవార్డులు ఇస్తాయి. అలాగే, ధర్మ రక్షణలో నిమగ్నమైన చాగంటి కోటేశ్వరరావు గారి వంటి ప్రవచనకర్తలను గౌరవించడం ద్వారా, సమాజంలో నైతికత మరియు క్రమశిక్షణ వంటి విలువలు పునరుద్ధరించబడతాయి. భారతీయ వారసత్వాన్ని కాపాడటం అంటే కేవలం కట్టడాలను రక్షించడం మాత్రమే కాదు, మన సంస్కృతిని, సంప్రదాయాలను మరియు మానవతా విలువలను తర్వాతి తరానికి అందించడం కూడా.

ప్రభుత్వం ఈ పురస్కారాల ఎంపికలో చూపిస్తున్న పారదర్శకత, దేశంలోని ప్రతి పౌరుడిని ఒక సామాజిక కార్యకర్తగా మార్చే శక్తిని కలిగి ఉంది. పద్మ అవార్డు గ్రహీతలు తమ ప్రాంతాల్లో రోల్ మోడల్స్‌గా నిలుస్తూ, స్థానిక యువతను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నారు. ముగింపుగా చెప్పాలంటే, భారతదేశం ఆర్థికంగా, సాంకేతికంగా ఎంత ఎదిగినా, మన మూలాలు మరియు సేవా గుణం ఉన్నప్పుడే ఆ అభివృద్ధికి సార్థకత లభిస్తుంది. పద్మ పురస్కారాలు ఆ సేవను, ఆ నిబద్ధతను గౌరవిస్తూ నవ భారత నిర్మాణానికి నిరంతరం బాటలు వేస్తూనే ఉంటాయి.

# ఒకే దేశం - రెండు చట్టాలు?


వి.వి.రమణ
8919862019.


భారతదేశం వలసవాద సంకెళ్లను తెంచుకుని, సార్వభౌమత్వ దేశంగా అవతరించిన వేళ దేశ ప్రజలందరికీ సమానత్వం, సౌభ్రాతృత్వం సిద్ధిస్తాయని రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్నారు. కానీ స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, నేటికీ క్షేత్రస్థాయిలో సామాన్యుడికి ఎదురవుతున్న అనుభవాలు ఆ కలలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానమని రాజ్యాంగం ప్రవచిస్తున్నా, అది ఆచరణలోకి వచ్చేసరికి నిందితుడి సామాజిక హోదాను, రాజకీయ పలుకుబడిని బట్టి తన రూపాన్ని మార్చుకుంటోంది. ఈ దేశంలో సామాన్యుడికి ఒక న్యాయం, రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్న రాజకీయ నాయకులకు మరో న్యాయం, అధికారులకు ఇంకో న్యాయం అమలు కావడం అనేది ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. వ్యవస్థలను రక్షించాల్సిన అధికారులే రాజకీయ యజమానుల కనుసన్నల్లో పనిచేస్తూ, బాధితుల గోడును వినకపోవడం వల్ల సామాన్యుడు వ్యవస్థపై నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. చట్టం అందరికీ సమానంగా లేనప్పుడు మనకు నిజమైన స్వతంత్రం వచ్చిందని ఎలా అనుకోగలం? సామాన్యుడికి సమాన హక్కులు కేవలం కాగితాల మీద కనిపిస్తున్నాయే తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడ ఉన్నాయనేది నేటికీ జవాబు లేని ప్రశ్న. ఇదేనా మనం ఆశించిన ప్రజాస్వామ్య దేశం?

**అధికార గర్వం – అణగారిన వర్గాల ఆత్మఘోష**

నేటికీ దళితులు మరియు గిరిజనులపై జరుగుతున్న అమానవీయ దాడులు మన నాగరికతకు మాయని మచ్చగా మిగిలాయి. కేవలం ఆత్మగౌరవం కోసం పోరాడాడనో, లేదా సమాజంలో సమానంగా బతకాలని ఆశించాడనో అణగారిన వర్గాల మీద దాడులు చేయడం, వారిని సామాజికంగా బహిష్కరించడం వంటి ఉదంతాలు నిత్యం వార్తల్లో కనిపిస్తూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు రక్షణ కవచంలా నిలవాల్సిన పోలీస్ యంత్రాంగం, తరచుగా అధికార పార్టీల లేదా స్థానిక బలవంతుల ఒత్తిళ్లకు తలొగ్గి నేరస్థులకు కొమ్ముకాస్తోంది. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయడంలో జాప్యం చేయడం, రాజకీయ ఒత్తులకు తలొగ్గి నిందితులను అరెస్ట్ చేయకపోవడం లేదా విచారణను నీరుగార్చి నిందితులకు వెసులుబాటు కల్పించడం వంటి చర్యలు చట్టం యొక్క పవిత్రతను దెబ్బతీస్తున్నాయి. అధికారుల బదిలీలు, పదోన్నతులు రాజకీయ నాయకుల చేతుల్లో ఉండటం వల్ల, నిజాయితీ గల అధికారులు సైతం తమ గొంతును నొక్కుకుని పాలకుల అజెండాను అమలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి చట్టం పనిచేయనప్పుడు అది ప్రజాస్వామ్యానికే ప్రమాదంగా మారుతుంది. చట్టం తన పని తాను చేయనప్పుడు ఆ దేశంలో స్వతంత్రం కేవలం కాగితాలకే పరిమితం అవుతుంది.

**మార్పు ఎక్కడ రావాలి? – పరిష్కార మార్గాలు**

న్యాయం కేవలం మాటల్లో కాకుండా చేతల్లో కనిపించాలంటే వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు రావాలి. మొదటగా పోలీసు స్వయంప్రతిపత్తి అత్యంత కీలకం. పోలీసు వ్యవస్థపై రాజకీయ జోక్యం లేకుండా పోలీసు సంస్కరణలు తక్షణమే అమలు చేయాలి. అప్పుడే అధికారులు ఎవరికీ భయపడకుండా నేరస్థులను చట్టం ముందు నిలబెట్టగలరు. అదేవిధంగా, దళితులు మరియు గిరిజనులపై జరిగే దాడుల విషయంలో త్వరితగతిన విచారణ జరగాలి. దీనికోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, కేవలం ఏడాదిలోపే తీర్పు వచ్చేలా చట్టపరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. శిక్ష పడటంలో జరిగే ఆలస్యం నేరగాళ్లలో భయాన్ని పోగొడుతోంది, కాబట్టి వేగవంతమైన న్యాయం నేరాల నియంత్రణకు మొదటి మెట్టు కావాలి. అయితే, కేవలం చట్టం మరియు శిక్షలు మాత్రమే సమాజంలో పూర్తి మార్పును తీసుకురాలేవు. దీనికి సామాజిక బాధ్యత కూడా తోడవాలి. కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆలోచనా దృక్పథంలో మార్పు రావాలి. చదువుకున్న యువత మరియు సామాజిక కార్యకర్తలు వివక్షకు వ్యతిరేకంగా చైతన్యం తీసుకురావాలి.



**సమానత్వమే అసలైన గణతంత్రం**

ఈ దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే చట్టం అనేది రాజకీయ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు సమానంగా ఉండాలి. రాజకీయ నాయకులకు ఒక న్యాయం, సామాన్య ప్రజలకు మరో న్యాయం అనే ద్వంద్వ నీతి నశించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి. నేరస్థుడు ఏ పదవిలో ఉన్నా, ఎంతటి రాజకీయ బలగం ఉన్నా చట్టం తన పని తాను నిష్పక్షపాతంగా చేసుకుపోవాలి. బాధితుడు ఏ సామాజిక వర్గానికి చెందినవాడైనా అతనికి అందాల్సిన న్యాయం రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా, వేగంగా అందాలి. పోలీసులు పాలకుల కనుసన్నల్లో కాకుండా రాజ్యాంగం పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించినప్పుడే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుంది. ఎప్పుడైతే ఒక సామాన్య పౌరుడు తన హక్కుల కోసం భయం లేకుండా పోరాడగలుగుతాడో, ఎప్పుడైతే చట్టం నిందితుడి హోదాను చూడకుండా అతను చేసిన నేరాన్ని మాత్రమే చూసి శిక్షిస్తుందో, అప్పుడు అందరికీ నిజమైన స్వతంత్రం వచ్చినట్టు భావించొచ్చు. చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రం మాటల్లో కాకుండా చేతల్లో కనిపించినప్పుడే ఈ దేశానికి, ప్రజాస్వామ్యానికి నిజమైన గౌరవం దక్కుతుంది. ఇదే మన అసలైన గణతంత్రం మరియు మనం చెప్పుకోదగ్గ నిజమైన గణతంత్ర శుభాకాంక్షలు.

## వయోభారాన్ని ఎదుర్కొనేదెలా?

భారతదేశం ప్రస్తుతం ఒక కీలకమైన జనాభా మార్పు దశలో ఉంది. గత కొన్ని దశాబ్దాలుగా మన దేశంలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. దీనికి ప్రధాన కారణం వైద్య రంగంలో సంభవించిన విప్లవాత్మక మార్పులు మరియు మెరుగైన జీవన ప్రమాణాలు. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో సగటు భారతీయుని ఆయుర్దాయం కేవలం 32 ఏళ్లు మాత్రమే ఉండగా, నేడు అది సుమారు 70 ఏళ్లకు చేరుకుంది. మరణాల రేటు తగ్గడం మరియు ఆయుర్దాయం పెరగడం వల్ల జనాభాలో వృద్ధుల శాతం వేగంగా పెరుగుతూ వస్తోంది. అధికారిక గణాంకాల ప్రకారం, 2021లో వృద్ధుల శాతం 10 శాతంగా ఉండగా, అది 2036 నాటికి 15 శాతానికి మరియు 2050 నాటికి 20 శాతానికి చేరుకుంటుందని అంచనా. 2021 నాటికి దేశంలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య సుమారు 13.8 కోట్లుగా ఉండగా, అది 2031 నాటికి 19.4 కోట్లకు చేరుతుందని అంచనా. ఈ మార్పు కేవలం దేశవ్యాప్తంగా ఒకే విధంగా కాకుండా రాష్ట్రాల వారీగా భారీ వ్యత్యాసాలు కలిగి ఉంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోంది. ఈ మార్పు కేవలం ఆరోగ్య రంగంపై మాత్రమే కాకుండా సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక అంశాలపై కూడా ప్రభావితం చూపుతోంది. రాష్ట్రాల వారీగా గణాంకాలు పరిశీలిస్తే, కేరళలో అత్యధికంగా సుమారు 16.5 శాతం మంది వృద్ధులు ఉన్నారు. దీని తర్వాత తమిళనాడు 13.6 శాతం, హిమాచల్ ప్రదేశ్ 13.1 శాతం, పంజాబ్ 12.6 శాతం మరియు ఆంధ్రప్రదేశ్ 12.4 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దీనికి విరుద్ధంగా ఉత్తరప్రదేశ్ మరియు బీహార్ వంటి రాష్ట్రాల్లో వృద్ధుల శాతం 7 నుండి 8 శాతంలోపు మాత్రమే ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో అక్షరాస్యత మరియు అవగాహన వల్ల జనన రేటు వేగంగా తగ్గడం, అది సమర్థవంతమైన ఆరోగ్య సేవల వల్ల మరణాల రేటు తగ్గడం ఈ వ్యత్యాసానికి ప్రధాన కారణాలు. దీనివల్ల భవిష్యత్తులో ఈ రాష్ట్రాల్లో పనిచేసే యువత తగ్గిపోయి, వృద్ధుల సంఖ్య అధికం కావడం వల్ల సామాజిక సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉంది. సామాజిక పరంగా చూస్తే, భారతదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై చిన్న కుటుంబాలు పెరుగుతున్నాయి. ఉద్యోగ రీత్యా యువత పట్టణాలకు లేదా విదేశాలకు వలస వెళ్లడం వల్ల గ్రామాల్లో వృద్ధులు ఒంటరిగా మిగిలిపోతున్నారు. దీనివల్ల వారి సామాజిక భద్రత మరియు మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. అలాగే, గతంలో సంతానం ఎక్కువగా ఉండటం వల్ల వృద్ధాప్యంలో పిల్లలే తోడుగా ఉండేవారు, కానీ ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పద్ధతులు మరియు మారుతున్న జీవనశైలి వల్ల సంతానం తగ్గడం కూడా వృద్ధ జనాభా పెరుగుదలకు ప్రధాన అంశంగా మారింది. దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది, ఇక్కడ అక్షరాస్యత మరియు అవగాహన వల్ల జనన రేటు వేగంగా తగ్గింది.

ఆర్థిక కోణంలో పరిశీలిస్తే, వృద్ధాప్య జనాభా పెరుగుదల దేశ ఆర్థిక వ్యవస్థపై పెను భారంగా మారుతోంది. పనిచేసే యువత సంఖ్య వేగంగా తగ్గుతుండటం వల్ల వృద్ధులపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుతోంది. చాలామంది వృద్ధులు అసంఘటిత రంగంలో పని చేయడం వల్ల వారికి పెన్షన్ లేదా ఇతర ఆర్థిక భద్రత ఉండటం లేదు. దీనివల్ల వైద్య ఖర్చుల కోసం వారు ఇబ్బందులు పడవలసి వస్తోంది. ప్రభుత్వం కూడా సామాజిక భద్రతా పథకాల కోసం అధిక మొత్తంలో నిధులు కేటాయించాల్సి వస్తోంది. అయితే, ఆరోగ్యకరమైన వృద్ధులు తమ అనుభవంతో దేశాభివృద్ధికి తోడ్పడగలిగే అవకాశం కూడా ఉంది, కానీ వారిని ఉత్పాదక రంగంలో సరిగ్గా ఉపయోగించుకోవడం సవాలుగా మారింది. రాజకీయంగా కూడా వృద్ధాప్య జనాభా పెరుగుదల కొత్త మార్పులకు దారితీస్తోంది. ప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాలు మరియు పెన్షన్ పథకాలు ప్రవేశపెట్టడం ఒక విశేషం, దక్షిణాది మరియు ఉత్తరాది రాష్ట్రాల మధ్య జనాభా ప్రాతిపదికన లోక్‌సభ సీట్ల కేటాయింపు విషయంలో వ్యత్యాసాలు రావడం రాజకీయ చర్చకు దారితీస్తోంది. జనన రేటును విజయవంతంగా తగ్గించిన రాష్ట్రాలు భవిష్యత్తులో రాజకీయ ప్రాధాన్యతను కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలా భారతదేశంలో వృద్ధాప్య జనాభా పెరుగుదల అనేది కేవలం ఆరోగ్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన సామాజిక మరియు ఆర్థిక పరిణామం. వృద్ధ జనాభా విపరీతంగా పెరగడం వల్ల దేశానికి అనేక మార్పులు రానున్నాయి. ఆర్థికంగా చూస్తే, పనిచేసే యువతపై ఆధారపడే వృద్ధుల సంఖ్య పెరగడం వల్ల ఆర్థిక వ్యవస్థ మందగించే అవకాశం ఉంది. దీనిని నిపుణులు ఆర్థిక భారం అని పిలుస్తారు. వృద్ధులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ మరియు పింఛన్ల కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించాల్సి వస్తుంది. సామాజికంగా ఉమ్మడి కుటుంబాలు అంతరించిపోతున్న తరుణంలో, వృద్ధులు ఒంటరితనం మరియు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. తగినంత సామాజిక భద్రత లేకపోవడం వల్ల వృద్ధులపై దాడులు మరియు నిర్లక్ష్యం పెరిగే ప్రమాదం ఉంది. ఇదొక సమస్య జనాభా పక్షాన ప్రమాద ఘంటికగా చెప్పవచ్చు. ఈ జనాభా మార్పు వల్ల అతిపెద్ద ముప్పు ఏమిటంటే; దేశం సంపన్న దేశంగా మారకముందే వృద్ధ దేశంగా మారిపోయే ప్రమాదం ఉండటం. అభివృద్ధి చెందిన దేశాలు సంపన్నులుగా మారిన తర్వాత వారి జనాభాలో వృద్ధుల శాతం పెరిగింది, కానీ భారతదేశంలో తలసరి ఆదాయం ఇంకా తక్కువగా ఉన్న దశలోనే ఈ మార్పు రావడం ఆందోళనకరం. రాష్ట్రాల వారీగా చూస్తే, కేరళలో సుమారు పదహారున్నర శాతం, తమిళనాడులో పదమూడున్నర శాతం మరియు ఆంధ్రప్రదేశ్‌లో పన్నెండున్నర శాతం పైగా వృద్ధులు ఉండటం వల్ల ఆయా రాష్ట్రాల బడ్జెట్‌పై వైద్యం మరియు పింఛన్ల భారం పెరుగుతోంది. యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల గ్రామాల్లో వృద్ధులను చూసుకునేవారు లేకపోవడం వల్ల ఇదొక సామాజిక విపత్తుగా మారే అవకాశం ఉంది. శ్రామిక శక్తిలో యువకుల సంఖ్య తగ్గిపోవడం వల్ల పరిశ్రమలు మరియు వ్యవసాయ రంగం కుంటుపడే ప్రమాదం ఉంది, ఇది దేశాభివృద్ధికి పెద్ద ఆటంకంగా మారుతుంది. ఈ క్లిష్ట పరిస్థితిని అధిగమించడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. ముందుగా వృద్ధాప్య సమస్యలకు చికిత్స చేసే ప్రత్యేక వైద్య విభాగాలు జిల్లా మరియు మండల స్థాయి ఆసుపత్రుల్లో విరివిగా ఏర్పాటు చేయాలి. కేవలం మందులు ఇవ్వడమే కాకుండా, ఒంటరిగా ఉండే వృద్ధులకు మానసిక ప్రశాంతతనిచ్చే సంరక్షణ కేంద్రాలు కమ్యూనిటీ స్థాయిలో నిర్మించాలి. ఆర్థిక భద్రత కల్పించేందుకు సార్వత్రిక పెన్షన్ పథకాలు మెరుగుపరచడంతో పాటు, వృద్ధులు తమ పొదుపు మొత్తాలపై అధిక వడ్డీ పొందేలా ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలి. పదవీ విరమణ వయస్సు దాటిన తర్వాత కూడా వృద్ధులకు తగిన చిన్నపాటి ఉపాధి కల్పించేలా ప్రోత్సహించడం వల్ల వారిని దేశానికి భారంగా కాకుండా ఆస్తిగా మార్చుకోవచ్చు. కుటుంబ సభ్యులు వృద్ధులను గౌరవంగా చూసుకునేలా కఠినమైన చట్టాలతో పాటు సామాజిక చైతన్యాన్ని తీసుకురావడం ప్రస్తుత తరుణంలో అత్యంత కీలకం. ప్రభుత్వం వృద్ధుల కోసం ప్రత్యేక ఆరోగ్య బీమా సదుపాయాలు మరియు జెరియాట్రిక్ వైద్య సేవలు గ్రామ స్థాయి వరకు అందుబాటులోకి తీసుకురావాలి. ఆర్థిక భద్రత కోసం పింఛన్ పథకాలు మరింత బలోపేతం చేయాలి. అలాగే వృద్ధులను కేవలం భారంగా చూడకుండా, వారి అనుభవాన్ని మరియు నైపుణ్యాన్ని సమాజానికి ఉపయోగపడేలా స్కిల్ డెవలప్‌మెంట్ వంటి పద్ధతుల్లో ప్రోత్సహించాలి. స్వచ్ఛంద సంస్థలు మరియు సమాజం భాగస్వామ్యంతో వృద్ధాశ్రమాలు మాత్రమే కాకుండా, వారు గౌరవప్రదంగా జీవించేలా సామాజిక కేంద్రాలు ఏర్పాటు చేయాలి. అప్పుడే పెరుగుతున్న ఈ జనాభా మార్పులు దేశం తట్టుకోగలదు

## పర్యావరణహిత "పరిశుద్ధ శక్తి" వాడకాన్ని పెంచలేమా !

ప్రపంచ మానవాళిని శక్తి నడుపుతోంది. శక్తి లేనిదే ప్రపంచం చీకట్లో మగ్గుతుంది. గృహ వెలుగులు, అంతర్జాల మెరుపులు, డిజిటల్ జిలుగులు, వాణిజ్య వ్యాపారాల జోరులు, వాహన పరుగులు, పరిశ్రమల ఉత్పత్తుల గుట్టలు, సేవా రంగాల రథ చక్రాల భ్రమణాలు లాంటివి నిరంతరం కొనసాగడానికి విధిగా ఇంధన లేదా శక్తి వినియోగం తప్పనిసరి అవుతున్నది. సాంప్రదాయ శిలాజ ఇంధనాల (గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులు, బొగ్గు, వంట చెరుకు లాంటివి) నుంచి సాంప్రదాయేతర తరగని పునరుత్పాదక (పవన, అలల, సౌర, అణు, జల శక్తి వనరులు) వరకు అన్ని రకాల శక్తి వనరులను నరుడు వినియోగించుకుంటూ పురోగతిని నమోదు చేసుకుంటున్నాడు. తరిగే శిలాజ ఇంధనాలను వినియోగిస్తున్న క్రమంలో పర్యావరణ కాలుష్యం పెరుగుతూ, భూతాప సమస్య ఉత్పన్నం కావడం, గాలి/జల కాలుష్యాలు పెరగడం గమనిస్తున్నాం. నేటికీ 666 మిలియన్ల మానవాళి (80 శాతం సబ్-సహారా ఆఫ్రికా ప్రజలు) విద్యుత్తుకు దూరంగా చీకట్లోనే మగ్గుతున్నారు. నేటికీ దాదాపు 150 కోట్ల ప్రపంచ ప్రజలు వంట చెరుకు, పిడకలు, బొగ్గు లాంటి ఇంధనాలతో ఇంటి వంటలు చేసుకుంటూ కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. భూగ్రహాన్ని కాపాడకపోవడానికి, మానవ ప్రగతి రథం పరుగులకు తక్షణ అవసరంగా పర్యావరణహిత పునరుత్పాదక "క్లీన్ ఎనర్జీ" లేదా "పరిశుద్ధ శక్తి" వినియోగాన్ని పెంచడం అనివార్యం అవుతున్నది. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ వినియోగం పెరిగితేనే కాలుష్య మబ్బులు పలుచబడతాయని, ఇలా జరిగితేనే భవిష్యత్తు తరాలు ఆయురారోగ్యాలతో సుఖ జీవనం కొనసాగిస్తారని తెలుసుకోవలసిన సమయం ఆసన్నం అవుతున్నది.

**మానవాళి సంక్షేమం, భూగ్రహ పరిరక్షణకు క్లీన్ ఎనర్జీ:**

సాంప్రదాయ శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ, పునరుత్పాదక క్లీన్ ఎనర్జీ వినియోగాన్ని పెంచే ఆవశ్యకతను వివరించడానికి ప్రతి ఏట ఐరాస మార్గదర్శనంలో 26 జనవరి రోజు "అంతర్జాతీయ పరిశుద్ధ శక్తి దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ క్లీన్ ఎనర్జీ" పాటించడం ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ క్లీన్ ఎనర్జీ దినోత్సవం-2026 ఇతివృత్తంగా "మానవాళి సంక్షేమం, భూగ్రహం పరిరక్షణ కోసం క్లీన్ ఎనర్జీ" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నేటి డిజిటల్ యుగంలో దాదాపు 30 శాతం ప్రపంచ శక్తి వ్యవసాయ-ఆహార రంగాల్లో వినియోగించబడి, దాదాపు 31 శాతం గ్రీన్ హౌజ్ వాయువు ఉద్గారాలకు కారణం కావడం గమనించారు. నేటి 820 కోట్లకు బదులు 2050 నాటికి ప్రపంచ జనాభా 1000 కోట్లు దాటవచ్చని, ఈ జనాభాకు తగినట్లుగా వ్యవసాయ - ఆహార రంగాలు శక్తి వినియోగాలను పెంచుకోవడం అనివార్యం అవుతుంది. ఈ క్రమంలో కాలుష్యం, కార్బన్ ఉద్గారాలు పెరగకుండా చూసుకోవడానికి ఏకైక ఉత్తమ మార్గంగా పునరుత్పాదక క్లీన్ ఎనర్జీ వాడకం పెరగడం తప్పనిసరి అని గమనించాలి.

సౌర(సోలార్), పవన(విండ్), అణు(అటామిక్), అలల్లో(టైడల్) దాగిన క్లీన్ శక్తులను ఒడిసిపట్టి చవకైన, సుస్థిరమైన, నమ్మకమైన ఆధునిక శక్తి వనరులను తెలివిగా, సురక్షితంగా ఉపయోగించుకోవాలి. పునరుత్పాదక క్లీన్ ఎనర్జీ వినియోగం క్రమంగా, విధిగా పెంచుకుంటేనే మానవ ఆయురారోగ్యాలు కాపాడబడతాయి. పునరుత్పాదక క్లీన్ ఎనర్జీ సమర్థవంతమైన వినియోగానికి సుస్థిర సాంకేతికత, శక్తి సామర్థ్యాలను పెంచుకోవడం వల్ల క్లీన్, గ్రీన్ భవిష్యత్తు సాధ్యపడుతుంది. సంప్రదాయ శిలాజ ఇంధనాలను తగ్గిస్తూ, క్లీన్ ఎనర్జీని విరివిగా వాడుకుంటూ, బ్రైట్ ఫ్యూచర్ కాంక్షిస్తూ, కాలుష్య రహిత పర్యావరణంలో జీవిస్తూ ఆరోగ్యంగా ముందుకు సాగుదాం.


డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి
9949700037



పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు

గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా

మనవి మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## పిఎల్ క్యాపిటల్ భారతదేశం పై అంచనాలు

పిఎల్ క్యాపిటల్ యొక్క నివేదిక ప్రకారం, భారతదేశం యొక్క నిఫ్టీ అంచనాలు 2026--28 కాలంలో 14.8% ఇపిఎస్ సిఏజిఆర్ తో పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతం మార్కెట్ నమ్మకంగా ఉన్నట్టు లేదు. అంతర్జాతీయ రాజకీయ సంక్షోభాలు మరియు అమెరికాతో జరుగుతున్న వాణిజ్య పరమైన అనిశ్చితి కారణంగా మార్కెట్ ఇబ్బందులకు గురవుతోంది. దేశీయంగా, గడిచిన సంవత్సరంలో ఆదాయపు పన్ను తగ్గింపులు, జీఎస్టీ సవరింపులు, రుణ వడ్డీ రేట్ల తగ్గింపులు వంటి విధానాలు దేశీయ డిమాండ్‌ను బలోపేతం చేశాయి. అలాగే, రక్షణ, మెకానికల్ ఉత్పత్తులు, బ్యాంకులు మరియు కొన్ని ఇతర రంగాలలో మంచి ప్రదర్శన కనిపిస్తుంది. భవిష్యత్తులో ప్రభుత్వ పెట్టుబడులు మరింత పెరిగే అవకాశం ఉంది.

## విజయవాడలో 2025లో స్విగ్గీ ఫుడ్ ట్రెండ్‌లు




2025లో విజయవాడలో స్విగ్గీ ద్వారా ఆర్డర్ చేయబడిన అతి పెద్ద ఆహారం చికెన్ బిర్యానీ (7.78 లక్షల ఆర్డర్లు), అదే సమయంలో 3.2 లక్షల ఆర్డర్లతో ఇడ్లీ రెండవ స్థానంలో ఉంది. చాకలెట్ కేక్ మరియు అప్రికాట్ కేక్ 2025లో అత్యధికంగా ఆర్డర్ చేయబడిన డెజర్ట్‌లుగా నిలిచాయి. విజయవాడ జంక్షన్‌లో "ఫుడ్ ఆన్ ట్రైన్" ఫీచర్ ద్వారా ఆర్డర్లు 233% పెరిగాయి. ప్రోటీన్ ఆధారిత ఆహారాలు (1.3 లక్షల ఆర్డర్లు) ప్రముఖంగా నిలిచాయి. స్విగ్గీ డైన్ అవుట్ ద్వారా విజయవాడలో 276% పెరుగుదల కనిపించింది. బిర్యానీ, బర్గర్స్, పిజ్జా మరియు వెజ్ దోసా వంటి ఆహారాలు విజయవాడ వాసుల మక్కువను మరింత పెంచాయి. 2025లో, స్థానిక వంటకాలు మరియు అంతర్జాతీయ వంటకాలు కూడా ప్రాధాన్యం పొందాయి, మలయాళి, రాజస్తానీ, మల్వానీ వంటకాలు మరియు జపనీస్, కొరియన్ వంటి గ్లోబల్ క్యూజీన్లకు పెద్ద ఆదరణ లభించింది.

## భారతదేశంలో ఒబేసిటీ చికిత్సలో తొలిసారి చర్యల ప్రాముఖ్యత




2026 జనవరిలో హైదరాబాద్‌లో జరిగిన "ఒబేసిటీ కాంక్లేవ్ 2026" సమావేశంలో, భారతదేశంలో ఒబేసిటీ మరియు దాని సంబంధిత మెటబొలిక్ వ్యాధుల పెరుగుతున్న సమస్యలను పరిష్కరించేందుకు నిపుణులు సమగ్ర, వ్యక్తిగతీకృత చికిత్స విధానాలను ప్రతిపాదించారు. ఇప్పటి వరకు శరీర బరువు మాత్రమే పరిగణించబడిన ఒబేసిటీ, ఇప్పుడు మెటబొలిక్ వ్యాధులతో కూడిన ఒక సున్నితమైన అంశంగా మారింది. ఈ సమావేశంలో, మునుపటి తరహా సాధారణ బాడీ మాస్ సూచిక (బిఎమ్ఐ) పద్ధతులకంటే మెటబొలిక్ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చికిత్సలను సూచించారు. విభిన్న రుగ్మతలతో కూడిన ఒబేసిటీని ముందుగా గుర్తించి, సమయానికి చికిత్స ఇవ్వడం ద్వారా తీవ్ర పరిణామాలు అరికట్టవచ్చని నిపుణులు తెలిపారు.

## 77వ గణతంత్ర దినోత్సవాన్ని కనరా బ్యాంక్ ఘనంగా నిర్వహించింది



2026 జనవరి 26న,భారతదేశం యొక్క 77వ గణతంత్ర దినోత్సవాన్ని కనరా బ్యాంక్ దేశవ్యాప్తంగా అంగీకరించి, గర్వంతో జరుపుకుంది. ఈ సందర్భంగా, బ్యాంక్ ఎమ్‌డీ & సీఈఓ శ్రీ హర్దీప్ సింగ్ అహ్లువాలియా భారత రాజ్యాంగ నిర్మాతలతో పాటు స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. 'వికసిత భారత' దిశలో దేశ ఆర్థిక సామర్థ్యం, ఆర్థిక చేర్పు, మరియు సుస్థిర ప్రగతిని ప్రోత్సహించేందుకు బ్యాంక్ అంకితమై ఉన్నట్టు తెలిపారు. అలాగే, కనరా బ్యాంక్ నిరంతర విజయం, వినియోగదారుల సంతృప్తి, పారదర్శకత, మరియు మర్యాదపూర్వక సేవలను ప్రాథమికంగా తీసుకోవడం బ్యాంక్ యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ వేడుకల్లో ఉద్యోగులు భారతదేశం యొక్క సమృద్ధిగా ఉన్న సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే పాటలు, నృత్యాలు నిర్వహించి ఈ కార్యక్రమానికి రంగును ఇచ్చారు.

## కాల్మార్‌కు టీసీఎస్‌తో ఐటీ మార్పు ఒప్పందం

2026 జనవరి 22న, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కాల్మార్ ఒయిజె తో ఒక కీలక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది.

TATA CONSULTANCY SERVICES

ఈ ఒప్పందం ద్వారా, కాల్మార్ యొక్క గ్లోబల్ ఐటీ ల్యాండ్‌స్కేప్‌ను ఏఐ ఆధారిత డిజిటల్ కోర్‌తో సింగిల్ ఇంటిగ్రేటెడ్ సేవా డెలివరీ మోడల్‌గా మార్చేందుకు టీసీఎస్ మద్దతు ఇస్తుంది. టీసీఎస్ ఈ మార్పు ద్వారా వ్యాపార నిర్వహణను సులభతరం చేయడం, ఖర్చులను తగ్గించడం, మరియు సిబ్బంది అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పనిచేస్తుంది. కాల్మార్‌కు 5,200 మంది ఉద్యోగులు ఉన్నందున, ఈ మార్పులు ఉద్యోగుల కోసం కూడా మరింత సమర్థవంతమైన వర్క్‌ఫ్లోలు, సమర్థవంతమైన హ్యూమన్–మషీన్ కలయికను అందిస్తాయి. టీసీఎస్ యొక్క ఆర్థిక శక్తి, ప్రాంతీయ జ్ఞానం, మరియు ఏఐ నిపుణతను కలిపి కాల్మార్‌కు డిజిటల్ ఇన్నోవేషన్‌లో నిరంతర పురోగతి సాధించడానికి అనుకూలంగా మారుతుంది.

## హెచ్‌సిఎల్‌టెక్, కారాసాఫ్ట్ భాగస్వామ్యం పబ్లిక్ సెక్టార్ కోసం

HCLTech × carahsoft

హెచ్‌సిఎల్‌టెక్ మరియు కారాసాఫ్ట్ సంయుక్తంగా యునైటెడ్ స్టేట్స్ పబ్లిక్ సెక్టార్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగంగా ప్రేరేపించేందుకు భాగస్వామ్యం చేసాయి. ఈ భాగస్వామ్యం ద్వారా, కారాసాఫ్ట్ హెచ్‌సిఎల్‌టెక్ యొక్క ఆధునిక టెక్నాలజీ పరిష్కారాలను ఫెడరల్, రాష్ట్ర, లోకల్ మరియు విద్యా ఏజెన్సీలకు అందిస్తుంది. హెచ్‌సిఎల్‌టెక్ తన పబ్లిక్ సెక్టార్ సొల్యూషన్స్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ ఆధారిత మోడర్నైజేషన్, సైబర్ సెక్యూరిటీ సేవలు మరియు ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా కస్టమర్–నిర్దిష్ట సేవలను అందించనుంది. కారాసాఫ్ట్ తన అనుభవం మరియు రిసెల్లర్ భాగస్వాముల నెట్‌వర్క్ ద్వారా ఈ పరిష్కారాలను తీసుకువస్తుంది.

## బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ విధాన సిఫార్సులు



బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈవో తరుణ్ చఘ్, కేంద్ర బడ్జెట్ సమీపిస్తున్న నేపథ్యంలో, జీవన బీమాను దీర్ఘకాలిక పొదుపు మరియు పెన్షన్ సాధనంగా బలపర్చేందుకు నిరంతర, సమాన విధాన మద్దతు అవసరమని చెప్పారు. బీమా ప్రీమియమ్‌లకు జీఎస్టీ మినహాయింపుల వంటివి, రంగం వృద్ధికి బలమైన పునాది వేసినట్లు తెలిపారు. పెన్షన్ ఉత్పత్తుల పన్ను విధానాన్ని సరిచేయడం, పటిష్టమైన రిటైర్మెంట్ సురక్షణను సాధించడంలో బీమా కీలక పాత్ర పోషించగలదని అభిప్రాయపడ్డారు. గ్రామీణ మరియు సామాజిక బీమా రంగంలో అందుబాటును మెరుగుపర్చడం కూడా అత్యంత ప్రాధాన్యత ఉన్న అంశమని పేర్కొన్నారు.తరుణ్ చఘ్, భారతదేశంలో బీమా రంగం స్థిరమైన పురోగతి సాధించినప్పటికీ, రిటైర్మెంట్ ప్రణాళికలు మరియు గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన భద్రతలో ఇంకా కీలకమైన లోపాలు ఉన్నాయని చెప్పారు.

# డబ్బులు కడితేనే వాట్సాప్ సేవలు..!

### ప్రకటన రహిత సబ్‌స్క్రిప్షన్ మోడల్‌ను పరీక్షిస్తున్న సంస్థ..




స్మార్ట్ ఫోన్ ఉంటే.. వాట్సాప్ ఉండాల్సిందే.. అలసు ఈ యాప్ లేని ఫోన్ ఉంటుందా? అనే స్థాయిలోకి తీసుకెళ్లింది ఈ యాప్.. తక్కువ కాలంలోనే ఎన్నో మార్పులు.. మరెన్నో అప్‌డేట్లు.. మెసేజ్, వాయిస్ కాలింగ్, వీడియో కాలింగ్.. గ్రూప్ కాలింగ్.. ఇలా ఎప్పటికప్పుడు ఎన్నో కీలక ఫీచర్స్ అందుబాటులోకి వచ్చాయి.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఉపయోగిస్తున్న ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ప రలో పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ మోడల్‌ను ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాట్సాప్ యూజర్లలో ఆందోళన నెలకొంది. రాబోయే రోజుల్లో వాట్సాప్ ఉపయోగించాలంటే వినియోగదారులు డబ్బులు చెల్లించాల్సి రావొచ్చన్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కంపెనీ తన ప్లాట్‌ఫామ్‌లో ప్రకటన రహిత సబ్‌స్క్రిప్షన్ మోడల్‌ను పరీక్షిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి.

**యాప్ కోడ్‌లో కొత్త సంకేతాలు**

నివేదికల ప్రకారం, వాట్సాప్ తాజా వెర్షన్ 2.26.3.9 కోడ్‌ను పరిశీలించినప్పుడు స్టేటస్ మరియు ఛానెల్స్ విభాగాల్లో ప్రకటనలను తొలగించేందుకు ప్రత్యేక సబ్‌స్క్రిప్షన్ మోడల్‌కు సంబంధించిన కొత్త స్ట్రింగ్‌లు గుర్తించారు. ఇది కంపెనీ భవిష్యత్తులో పెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉందనే సంకేతంగా భావిస్తున్నారు.

అయితే, ఈ విషయంపై ఇప్పటివరకు వాట్సాప్ లేదా మాతృసంస్థ మెటా నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

**ప్రకటనలపై గతంలోనూ పరీక్షలు**

అయితే, గత సంవత్సరం కూడా వాట్సాప్ స్టేటస్ మరియు ఛానెల్స్ విభాగాల్లో ప్రకటనలను ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. ఈ నిర్ణయం వినియోగదారుల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంది. క్లీన్ యూజర్ ఇంటర్‌ఫేస్‌కి ప్రసిద్ధి చెందిన వాట్సాప్‌లో ప్రకటనలు రావడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.

**పెయిడ్ మోడల్‌పై ఇంకా స్పష్టత లేదు**

వాట్సాప్ పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ మోడల్‌కు సంబంధించిన సమాచారం ప్రస్తుతం పరిమితంగానే ఉంది. అయితే, కంపెనీ నిజంగా ఈ ప్లాన్‌ను అమలు చేయాలని నిర్ణయిస్తే, రాబోయే రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

**వాట్సాప్ ప్రయాణం**

వాట్సాప్‌ను 2009లో జాన్ కౌమ్ మరియు బ్రియాన్ ఆక్టన్ స్థాపించారు. 2010లో తక్షణ సందేశ సేవలు ప్రారంభించగా, 2011లో గ్రూప్ చాట్ ఫీచర్‌ను పరిచయం చేశారు.

ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫార్మ్‌లపై విపరీతమైన ప్రజాదరణ పొందిన ఈ యాప్‌ను 2014లో ఫేస్‌బుక్ (ప్రస్తుతం మెటా) 19 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఈ యాప్ భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా ఉపయోగించబడుతున్న మెసేజింగ్ యాప్‌గా కొనసాగుతోంది.

# భారత కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద మోసం!

### అనిల్ అంబానీ , గ్రూప్ సంస్థలకు ఫ్రెష్ నోటీసులు-జారీ చేసిన సర్వోన్నత న్యాయస్థానం

అనిల్ అంబానీ, అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ (ఏడీఏజీ) సంస్థలకు సుప్రీంకోర్టు శుక్రవారం ఫ్రెష్ నోటీసులు జారీ చేసింది. అనిల్ అంబానీ భారీ బ్యాంకింగ్, కార్పొరేట్ మోసాలకు పాల్పడ్డారని, దీనిపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పిల్‌ను విచారించిన న్యాయస్థానం- కేంద్ర దర్యాప్తు బృందం (సీబీఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లకు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసుపై ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తు పురోగతిపై 10 రోజుల్లో సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించాలని సీబీఐ, ఈడీ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు స్పష్టం చేసింది.

అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీల్లో భారీ బ్యాంకింగ్ , కార్పొరేట్ కుంభకోణం జరిగిందంటూ మాజీ కేంద్ర కార్యదర్శి ఇ.ఏ.ఎస్. శర్మ ప్రజాహిత వ్యాజ్యం (పిల్) వేశారు. దీనిని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేసింది.

వాస్తవానికి గతేడాది నవంబర్ 18న సీబీఐ, ఈడీలు అనిల్ అంబానీ, ఏడీఏజీలకు నోటీసులు జారీ చేశాయి. కానీ ఈ నోటీసులకు అనిల్ అంబానీ కానీ, ఏడీఏజీ కానీ స్పందించకపోవడాన్ని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. వారికి చివరి అవకాశం కల్పిస్తూ, నోటీసులు జారీ చేయాలని బాంబే హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను కోరింది. తరువాత




పిటిషన్‌పై విచారణను 10 రోజులకు వాయిదా వేసింది.

**భారత కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద మోసం!**

మరోవైపు పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ "ఇది భారత కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద మోసం" అని అభివర్ణించారు. 2007-08 నుంచే ఈ మోసం సాగుతున్నప్పటికీ, 2025లో మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు అయ్యిందని, అది కూడా చాలా లోపభూయిష్టంగా ఉందని ఆయన సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. కేవలం అంబానీ గ్రూప్ మాత్రమే కాకుండా, ఈ కుంభకోణంలో బ్యాంకు అధికారులు కూడా కుమ్మక్కు అయ్యారని, కానీ దర్యాప్తు సంస్థలు ఆ కోణంలో విచారణ చేయడం లేదని ఆయన పేర్కొన్నారు.

**బ్యాంకు అధికారులను ఎందుకు వదిలేశారు?**

'ఈడీ, సీబీఐలు దర్యాప్తు చేస్తున్న దానిపై స్టేటస్ రిపోర్టు మాకు కావాలి. ఎందుకంటే అవి బ్యాంకుల, బ్యాంకు అధికారుల కుట్రను దర్యాప్తు చేయడం లేదని స్పష్టంగా తెలుస్తోంది. అనిల్ అంబానీకి, అతనికి కంపెనీలకు ఇచ్చిన రూ.1.5 లక్షల కోట్లకు పైగా అప్పులు రద్దు చేశారు. ఈ లావాదేవీలు చాలా మోసపూరితంగా ఉన్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా 2020 ఆడిట్ నివేదిక ఆధారంగా సీబీఐ 2025 జూన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అయితే ఈ ఎఫ్ఐఆర్‌లో ఏ ప్రభుత్వ ఉద్యోగి పేరును ప్రస్తావించలేదు. అందుకే సీబీఐ, ఈడీలు ఇప్పటి వరకు ఏమి చేశాయో తెలియజేస్తూ తమ స్టేటస్ రిపోర్టును దాఖలు చేయాలి' అని ప్రశాంత్ భూషణ్ అన్నారు. వాస్తవానికి ఆగస్టు 21న సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, తరువాత ఈడీ చేపట్టిన విచారణలు- భారీ కుంభకోణంలోని కేవలం కొంత చిన్న భాగాన్ని మాత్రమే కవర్ చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. వాదనలు విన్న సర్వోన్నత ధర్మాసనం దీనిపై 10 రోజుల తర్వాత విచారణ చేపడతామని పేర్కొంది.

**ఇంతకీ అనిల్ అంబానీ ఏం చేశారు?**

అనిల్ అంబానీ ప్రజాధనాన్ని అక్రమ మార్గంలో దారి మళ్లించారని, ఆర్థిక నివేదికలను తారుమారు చేశారని, పలు సంస్థల ద్వారా వ్యవస్థాగతమైన మోసాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు ఆయన బ్యాంక్ అధికారుల సహకారంతో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఉన్నాయి.

# బంగారం కొనే వారికి మోడీ సర్కారు ఊరట?

బంగారం గురించే ఇప్పుడు అందరూ మాట్లాడుకుంటున్నారు. ఎందుకంటే పసిడి రేటు ఇప్పుడు రూ.లక్షా 60 వేలు దాటిపోయింది. రానున్న కాలంలో పసిడి ధర రూ.2 లక్షలు దాటిపోతుందని నిపుణులు గట్టిగానే అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో బంగారం ప్రియులకు మోదీ సర్కార్ అదిరిపోయే గుడ్ న్యూస్ అందించొచ్చనే అంచనాలు బలంగానే నెలకొన్నాయి. కేంద్ర బడ్జెట్ 2026-27 ముంగిట బంగారం, ఆభరణాలు, మైనింగ్ రంగాల నిపుణులు ప్రభుత్వం నుండి భారీ ఊరటను ఆశిస్తున్నారు. ముఖ్యంగా పన్నుల తగ్గింపు, స్థిరమైన విధానాలు ఉంటేనే ఈ పరిశ్రమ ప్రపంచస్థాయిలో నిలదొక్కుకుంటుందని భావిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించే ఈ రంగాన్ని బలోపేతం చేసేందుకు పలు ప్రణాళికలు అవసరమని నిపుణులు పేర్కొంటున్నారు.

ఆభరణాల తయారీదారులు ప్రధానంగా జీఎస్టీ తగ్గింపుపై ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఉన్న 3 శాతం పన్ను భారాన్ని 1.25 నుండి 1.5 శాతానికి తగ్గించాలని ఆల్ ఇండియా జెమ్ అండ్ జ్యువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ కోరుతోంది. ఇలా చేయడం వల్ల వ్యాపారులకు పెట్టుబడి సమస్యలు తగ్గుతాయి. కొనుగోలుదారులకు కూడా తక్కువ ధరకే నగలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఇది సానుకూల అంశం.

దిగుమతి సుంకాల విషయంలో స్థిరత్వం ఉండాలని మాస్టర్ ట్రస్ట్ గ్రూప్ డైరెక్టర్ జషన్ అరోరా సూచించారు. పన్నుల్లో తరచూ మార్పులు



వస్తే మార్కెట్లో ధరలు అకస్మాత్తుగా పెరిగి సామాన్యులపై భారం పడుతుంది. ద్రవ్యోల్బణ నియంత్రణ, రూపాయి విలువ స్థిరంగా ఉండటం వంటి అంశాలు బంగారం మార్కెట్ సెంటిమెంట్‌ను బలంగా ప్రభావితం చేస్తాయి.

వజ్రాల పరిశ్రమ ప్రతినిధులు సైతం తమ డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. కట్ చేసిన లేదా పాలిష్ చేసిన వజ్రాల మీద దిగుమతి సుంకాలు తగ్గించాలని జగ్నేష్ మెహతా కోరారు. దీనివల్ల భారత్ ప్రపంచ వజ్రాల కేంద్రంగా మారుతుంది. ఫలితంగా ఎగుమతులు పెరగడమే కాకుండా వేలాది మందికి కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దీని వల్ల కూడా చాలా మందికి ఊరట లభిస్తుంది.

దేశీయంగా ఉన్న బంగారాన్ని ఉత్పాదక రంగంలోకి మళ్లించాల్సిన అవసరం ఉంది. గృహాల్లో నిరుపయోగంగా ఉన్న పసిడిని ఆర్థిక వృద్ధికి ఉపయోగపడేలా డిజిటల్ గోల్డ్‌ను ప్రోత్సహించాలని విఘ్నహర్త గోల్డ్ చైర్మన్ మహేంద్ర లూనియా తెలిపారు. సావరిన్ గోల్డ్ బాండ్ల (SGB) వంటి పథకాలను తిరిగి ప్రారంభించడం వల్ల ప్రజల పొదుపు ప్రభుత్వానికి పెట్టుబడిగా మారుతుందని వివరించారు.

ఎగుమతుల రంగంలో పోటీని తట్టుకోవడానికి పన్ను నిబంధనలు సులభంగా ఉండాలి. రఫ్ డైమండ్స్, రంగు రత్నాల తయారీలో స్పష్టమైన పన్ను విధానం ఉండాలని కోలిన్ షా అభిప్రాయపడ్డారు. సెజ్ ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలకు ఆస్తి పన్ను మినహాయింపులు ఇస్తే తయారీ వ్యయం తగ్గుతుంది. అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుంది.

మైనింగ్ రంగం అభివృద్ధి చెందాలంటే అనుమతుల ప్రక్రియ వేగంగా జరగాలి. అటవీ క్లియరెన్స్‌లు, భూసేకరణ పనుల్లో ఆలస్యం జరగకుండా కాలపరిమితి విధించాలని డెక్కన్ గోల్డ్ మైన్స్ సీఈఓ ప్రసాద్ మొదాలి సూచించారు. ఖనిజాల వెలికితీతలో ఆధునిక భౌగోళిక సమాచారాన్ని అందుబాటులో ఉంచితే విదేశీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

మొత్తానికి వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని చేరుకోవడంలో ఈ రంగాలు కీలకం కానున్నాయి. ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటే పసిడి రంగం 8 నుండి 10 శాతం వృద్ధిని సాధిస్తుంది. ఈ బడ్జెట్ ద్వారా మౌలిక సదుపాయాలు, పన్ను ఉపశమనాలు లభిస్తాయని పారిశ్రామికవేత్తలు ఆశాభావంతో ఉన్నారు. కాగా మోదీ సర్కార్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# కేవలం రూ.175కే 10 ఓటిటిసేవలు

దేశంలో అతిపెద్ద టెలికాం సర్వీస్ ప్రొవైడర్ అయిన జియో, కస్టమర్లకు కాలింగ్ నుండి మెసేజింగ్, డేటా వరకు ప్రయోజనాలను అందించే వివిధ రకాల ప్లాన్‌లను అందిస్తుంది. జియో మల్టీ ఓటిటి ప్రయోజనాలను అందించే అనేక ప్లాన్‌లను కూడా అందిస్తుంది.

యూజర్లు ఒకే ప్లాన్‌లో వివిధ రకాల ఓటిటి సేవలను ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుంది. అతి తక్కువ ధర గల ప్లాన్ ధర రూ. 175.

**జియో రూ.175 డేటా ప్లాన్**

జియో రూ. 175 ప్రీపెయిడ్ ప్లాన్ అనేది 28 రోజుల డేటా వోచర్, ఇందులో 10 జిబి హై-స్పీడ్ డేటా, జియో టివి యాప్ ద్వారా 12 ప్రీమియం ఓటిటి అప్లికేషన్‌లకు యాక్సెస్ ఉంటాయి. యాడ్-ఆన్ ప్యాక్‌గా రూపొందించిన దీనికి అపరిమిత వాయిస్ కాలింగ్ పొందడానికి యాక్టివ్ బేస్ ప్లాన్ అవసరం.

ఈ ప్లాన్‌లో చేర్చబడిన ఓటిటియాప్‌లలో సోనీ లివ్, జీ5, జియో టీవీ, లయన్స్‌గేట్ ప్లే, డిస్కవరీం, సన్‌ఎన్ఎక్స్‌టి, కాంచ లంక, ప్లానెట్ మరాఠీ, చౌపాల్, హోయిచోయ్ ఉన్నాయి. వీటిలో 10 యాప్‌లు ఉన్నాయి.

**జియో రూ.445 ప్రీపెయిడ్ ప్లాన్**

జియో రూ.445 ప్రీపెయిడ్ ప్లాన్ 28 రోజుల చెల్లుబాటుతో రోజుకు 2 జిబి డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లతో వస్తుంది. ఇందులో 10 కి పైగాఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు (సోనీ లివ్, జీ5, జియో టీవీతో సహా) ఉచిత యాక్సెస్, జియోటీవీ ద్వారా అపరిమిత 5+ డేటా కూడా ఉన్నాయి.

ఇది డేటా ప్లాన్, జియో స్పెషల్ ఆఫర్ ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో సోనీ లివ్, జీ5, జియో టీవీ, లయన్స్‌గేట్ ప్లే,




డిస్కవరీం, సన్‌ఎన్ఎక్స్‌టి, కాంచ లంక, ప్లానెట్ మరాఠీ, చౌపాల్, ఫన్‌కోడ్, హోయిచోయ్‌లకు యాక్సెస్ ఉంటుంది.

ఇది 18 నెలల పాటు గూగుల్ జెమిని ప్రో ప్లాన్ ప్రయోజనాలను కూడా అందిస్తుంది.

**జియో రూ.500 ప్లాన్**

జియో రూ.500 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే, కస్టమర్‌లు రోజుకు 2GB అపరిమిత 5G డేటా, అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత వాయిస్ కాలింగ్, 28 రోజుల వ్యాలిడిటీతో రోజుకు 100 ఎస్ఎంఎస్‌లను పొందుతారు. ఇందులో, కస్టమర్లు ఓటిటి ప్రయోజనాల కోసం యూట్యూబ్ ప్రీమియం, జియో హాట్‌స్టార్ (టీవీ/మొబైల్), ప్రైమ్ వీడియో మొబైల్ ఎడిషన్, సోనీ లివ్, జీ5, జియో టీవీ, లయన్స్‌గేట్ ప్లే, డిస్కవరీం, సన్‌ఎన్ఎక్స్‌టి, కాంచ లంక, ప్లానెట్ మరాఠీ, చౌపాల్, ఫన్‌కోడ్, హోయిచోయ్‌లను పొందుతారు.

ఈ ప్లాన్ జియో క్లౌడ్‌కు యాక్సెస్, జియో హోమ్ రెండు నెలల ఉచిత ట్రయల్‌ను కూడా అందిస్తుంది. దీనితో పాటు గూగుల్ జెమిని ప్రో ప్లాన్‌కు యాక్సెస్ కూడా అందుబాటులో ఉంది.

ఇందులోని ప్రాముఖ్యతను నొక్కి చెప్పాలంటే, జియో వారు చాలా తక్కువ ధరలో విస్తృతంగా ఓటిటి సేవలను అందించడం ద్వారా కస్టమర్లకు మంచి విలువ అందిస్తున్నారు. ముఖ్యంగా, రూ.175 ప్లాన్ ద్వారా 10 ఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు యాక్సెస్ ఇవ్వడం, వినియోగదారులకు అనేక వేర్వేరు కంటెంట్‌ని ఒకే సమయంలో ఆస్వాదించే అవకాశం కల్పిస్తుంది. అంతేకాకుండా, ఈ ప్లాన్‌లు ప్రాధాన్యతనిచ్చే వీడియో స్ట్రీమింగ్, సంగీతం, స్పోర్ట్స్ వంటి విభాగాలను కవరించడంతో, వినియోగదారులు తమ వినోదాన్ని మరింత పెంచుకునేలా చేస్తుంది.

అలాగే, జియో వారు జియో టీవీ, సోనీ లివ్, జీ5 వంటి ప్రముఖ ఓటిటి అప్లికేషన్‌లతో భాగస్వామ్యం చేయడం వినియోగదారులకు అధిక స్థాయిలో కంటెంట్ ఎంపికను అందిస్తుంది. రోజువారీ డేటా పరిమితులు, అపరిమిత వాయిస్ కాలింగ్ మరియు జియో 5జీ వేగాన్ని అందించడం వంటి ప్రయోజనాలు, తమ వినియోగదారులను ఎక్కువగా ఆకట్టుకుంటున్నాయి.

జియో యొక్క ఈ ప్లాన్‌లు, నాణ్యతతో పాటు ధర కూడా తక్కువగా ఉండటం, మార్కెట్లో ఇతర సేవా ప్రొవైడర్లతో పోల్చుకుంటే మరింత ఆకర్షణీయంగా మారుస్తుంది.

చివరగా, జియో వారు 5జీ డేటా ప్రయోజనాలను కూడా అందిస్తూ, వినియోగదారులకు అత్యాధునిక టెక్నాలజీ అనుభవాన్ని అందిస్తున్నాయి.

28 రోజుల చెల్లుబాటు ఉండే ఈ ప్లాన్‌లు, అంతే కాకుండా జియో క్లౌడ్ వంటి అదనపు సేవలను కూడా అందించడంతో, వినియోగదారులు వారి డేటాను సురక్షితంగా నిలుపుకోవడానికి లేదా ఫైల్‌షేరింగ్, స్టోరేజ్ సేవలను వాడుకోవడానికి వీలు కల్పిస్తాయి.

# ఫారిన్ కార్ల ధరలు త్వరలో తగ్గే ఛాన్స్ఇం

### భారతీయ కార్ల ధరలు, మార్కెట్ పరిస్థితుల్ని మార్చేలా ప్రభావాలు

### ఇప్పుడు యూరోప్‌తో ఫ్రీ ట్రేడ్ ఒప్పందం దగ్గరపడుతున్న వేళ సర్వత్రా ఆసక్తి



ఇండియా, యూరోపియన్ యూనియన్ (ఈయూ) నుండి వచ్చే కార్లపై ఉన్న దిగుమతి పన్నును ప్రస్తుతం ఉన్న 110 శాతం నుంచి 40 శాతానికి తగ్గించే ఏర్పాట్లు చేస్తోంది. ఈ నిర్ణయం, న్యూఢిల్లీ, బ్రస్సెల్స్ మధ్య చాలా కాలం నుంచి నిలిచిపోయిన ఫ్రీ ట్రేడ్ ఒప్పందాన్ని త్వరలో ప్రకటించడానికి దగ్గరపడిన నేపథ్యంలో తీసుకోవడం విశేషం.

ఈ ఒప్పందం ప్రకారం, యూరోప్‌లో తయారైన కార్లపై ఉన్న అత్యధిక దిగుమతి పన్ను 40 శాతానికి తగ్గే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఈ పన్ను 110 శాతం వరకు ఉండేది. ఇది భారతదేశంలో చాలా రక్షణ కలిగిన ఆటోమొబైల్ మార్కెట్‌ను పెద్దగా తెరవడమే.

ప్రథమ దశలో, ధర 15,000 యూరోలు (సుమారు రూ 16.3 లక్షలకి పైగా) ఉన్న పూర్తిగా తయారైన కార్లకు మాత్రమే ఈ పన్ను తగ్గింపు వర్తించనుంది. తర్వాత ఈ పన్నులు మెల్లగా తగ్గించి 10 శాతానికి కూడా తీసుకెళ్లే అవకాశం ఉంది. దీంతో వోక్స్ వ్యాగన్, మెర్సిడెస్–బెంజ్, బీఎండబ్ల్యూ వంటి యూరోపియన్ ఆటోమేకర్స్‌కు భారత మార్కెట్ చేరడం సులభమవుతుంది.

సోర్స్‌లు చెప్పిన వివరాల ప్రకారం, భారత్ ప్రతి సంవత్సరం సుమారు 2 లక్షల అంతరించి 200,000 ఐసి ఇంజన్ కార్లపై పన్ను తగ్గింపు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. అయితే ఈ కోటా చివరికి మారవచ్చు. బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలు మొదటి ఐదు సంవత్సరాలు ఈ పన్ను తగ్గింపులో భాగం కానివి. ఇది దేశీయ తయారీదారుల పెట్టుబడులను రక్షించడానికి అని చెప్పబడింది. తర్వాత ఈవీల పై కూడా ఇలాంటి తగ్గింపులు రావచ్చు.

భారత్, ఈయూ మధ్య సమగ్ర ఫ్రీ ట్రేడ్ ఒప్పందం చర్చలు ముగిసినట్లు ప్రకటించే అవకాశం ఉంది. ఇది చాలా కాలం నిలిచిపోయిన చర్చలకు ముగింపు. అయితే ఈ ప్రకటనకు తోడు, ఒప్పందాన్ని పూర్తిగా తుది రూపం ఇవ్వడం, రెండు వైపుల నుంచి ఆమోదం పొందడం ఇంకా అవసరం. భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద కార్ల మార్కెట్. అమెరికా, చైనా తర్వాత భారత మార్కెట్ వస్తుంది. అయినా దేశంలో కార్ల దిగుమతులపై అత్యధిక రక్షణ విధించిన దేశాల్లో ఇది ఒకటి. ప్రస్తుతం పూర్తిగా తయారైన కార్లపై పన్ను 70 శాతం నుంచి 110 శాతం వరకు ఉంటుంది. ఈ విధానం గ్లోబల్ ఆటో ఎగ్జిక్యూటివ్‌ల నుంచి తరచూ విమర్శలు వస్తుంది.

పన్నులు తగ్గితే, యూరోపియన్ కార్ల తయారీదారులు దిగుమతి చేసిన మోడల్స్ ధరను పోటీగా పెట్టవచ్చు. భారత మార్కెట్‌లో కొత్త కార్లను పరీక్షించి, తర్వాత స్థానికంగా తయారీ పెట్టుబడులు పెంచే నిర్ణయం తీసుకోవచ్చు. ఈ పన్ను తగ్గింపు నిర్ణయం, యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ భారతదేశం పర్యటనతో కూడా జతకాబడింది. ఆమె భారతదేశంలో యూరోపియన్ కౌన్సిల్ చీఫ్ ఆంటోనియో కోస్టా తో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఇవి జరిగే సమయాల్లో, లీడర్లు ప్రధాని నరేంద్ర మోదీతో సమ్మిట్ స్థాయి చర్చలు నిర్వహించనున్నారు. ఫ్రీ ట్రేడ్ ఒప్పందం ప్రకటించే అవకాశం ఉంది. అంతేకాకుండా వ్యూహాత్మక రక్షణ భాగస్వామ్యం, భారత నిపుణులు యూరోప్లో సులభంగా వెళ్లి పని చేయగలిగే పద్ధతులు వంటి అంశాలపై కూడా ఒప్పందం ఉండొచ్చు. భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ, యూరోపియన్ కమిషన్ ఈ సమాచారం పై స్పందించలేదు

అయితే ధర ఎంతవరకు, ఎప్పుడు తగ్గుతుందో కంపెనీలు ఎలా ధర నిర్ణయిస్తాయనే దానిపై కూడా ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే కొంతమంది తయారీదారులు తమ లాభాలను నిలుపుకోవడానికి ధరలను ఎక్కువగా ఉంచవచ్చు. మొదటగా ఈ తగ్గింపు కొన్ని ఖచ్చితమైన, ధర 15,000 యూరోలు పైగా ఉన్న పూర్తి తయారీ కార్లకు వర్తించనుండగా, ఈ మార్పు ప్రధానంగా లగ్జరీ బ్రాండ్లైన వోక్స్వ్యాగన్, మెర్సిడెస్-బెంజ్, బీఎండబ్ల్యూకి తక్షణ లాభం కలిగే అవకాశం ఉంది.

## బాలాజీ ప్రీఫ్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మధు సుధన్ ముట్నానీకి

### తెలంగాణ బిజినెస్ టైకూన్ అవార్డు 2026



హైదరాబాద్:బాలాజీ ప్రీఫ్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ శ్రీ మధు సుధన్ ముట్నానీ గారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డు విభాగంలో ప్రతిష్టాత్మకమైన తెలంగాణ బిజినెస్ టైకూన్ అవార్డు 2026 లభించింది.ఈ అవార్డు కార్యక్రమాన్ని కె గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎసప్ టివి మీడియా పార్ట్‌నర్‌గా వ్యవహరించింది. మౌలిక సదుపాయాల రంగంలో మధు సుధన్ ముట్నానీ గారి విశిష్ట నాయకత్వం, వ్యాపార దూరదృష్టి, సంస్థను ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.ఆయన నేతృత్వంలో బాలాజీ ప్రీఫ్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు ప్రీఫ్యాబ్ నిర్మాణ రంగంలో విశ్వసనీయమైన సంస్థగా ఎదిగింది. నాణ్యత, భద్రత, సమయపాలనకు ప్రాధాన్యతనిస్తూ అనేక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది.ఈ సందర్భంగా శ్రీ మధు సుధన్ ముట్నానీ గారు మాట్లాడుతూ, ఈ అవార్డును తన సంస్థ బృందానికి, సహకారులకు మరియు వినియోగదారులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత ప్రమాణాలతో సంస్థను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ గౌరవం తనకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు.తెలంగాణ బిజినెస్ టైకూన్ అవార్డ్స్ రాష్ట్రంలోని వ్యాపార రంగంలో విశేష సేవలందిస్తున్న ప్రముఖులను సత్కరించడమే లక్ష్యంగా నిర్వహించబడుతున్నాయి.

# రిపబ్లిక్ డే రోజున అదే దూకుడు

### భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు-హడలెత్తిపోతున్న కొనుగోలుదారులు




బంగారం, వెండి ధరల దూకుడు ఏ మాత్రం తగ్గడం లేదు. గత వారం విశ్వరూపం సృష్టించిన ధరలు.. ఈ వారం కూడా అదే రేంజ్‌లో దూసుకెళ్తున్నాయి. రాకెట్‌లా పరుగులు పెడుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్‌ల మొదలయ్యాయి. బంగారం కొనాలా? వద్దా? అన్న సందిగ్ధంలో పడుతున్నారు. ఇక సామాన్యుడి పరిస్థితి అయితే మరీ దారుణం. ఈ పరిస్థితుల్లో ఏం కొనగలమంటూ హడలెత్తిపోతున్నారు. ఈరోజు తులం గోల్డ్‌పై రూ.2,450 పెరగగా.. కిలో వెండిపై రూ.5,000 పెరిగింది.తులం గోల్డ్‌పై రూ.2,450 పెరగడంతో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,62,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల ధరపై రూ.2,250 పెరగడంతో రూ.1,49,150 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,840 పెరగడంతో రూ.1,22,030 దగ్గర ట్రేడ్ అవుతోంది.ఈరోజు సిల్వర్ ఉపశమనం కలిగింది. కిలో వెండిపై రూ.5,000 పెరిగింది. దీంతో బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.3,40, 000 దగ్గర అమ్ముడవుతోంది. హైదరాబాద్, చెన్నైలో మాత్రం కిలో వెండి ధర రూ.3,75,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో మాత్రం కిలో వెండి ధర రూ.3,40, 000 దగ్గర అమ్ముడవుతోంది. త్వరలోనే 4 లక్షల మార్కు దాటేయనుంది.

# ఆకర్షణీయంగా ఉడాన్ పథకం!




దేశంలో చిన్న నగరాలకూ విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు అమలు చేస్తున్న ప్రాంతీయ అనుసంధానత పథకాన్ని (ఉడాన్) మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం. మారుమూల ప్రాంతాలకు నడుస్తున్న సర్వీసుల వల్ల విమానయాన సంస్థలకు ఏర్పడుతున్న నష్టాలను పూడ్చడానికి, వాటికి ఆర్థికంగా మద్దతు ఇచ్చే ప్రణాళికకు కేంద్ర మంత్రివర్గ ఆమోదం లభించాల్సి ఉంది. ఉడాన్ పథకాన్ని 2016లో తొలిసారి ప్రారంభించారు. విమాన ప్రయాణాన్ని సామాన్యులకూ అందుబాటు ధరల్లో అందించడానికి వీలుగా ఈ పథకాన్ని చేపట్టారు. విమానంలో సగం సీట్లకు ఛార్జీల గరిష్ఠస్థాయిపై పరిమితి (సీలింగ్) విధించారు. అయితే రద్దీ తక్కువగా ఉండటం, టికెట్ ఛార్జీల పరిమితుల కారణంగా కొన్ని సర్వీసులు లాభదాయకంగా ఉండటం లేదు. ఆయా సర్వీసులను సంస్థలు నిర్వహించలేకపోతున్నాయి. దీన్ని పరిష్కరించడానికి, ప్రభుత్వం విమానయాన సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. విమాన ల్యాండింగ్, నావిగేషన్ ఛార్జీలపై మినహాయింపులు, సబ్సిడీలు వీటిల్లో ఉన్నాయి.

ప్రస్తుత సబ్సిడీలు ఇలా

ప్రస్తుతం ఒక్కో వాణిజ్య విమాన సర్వీసుకు ఇస్తున్న సబ్సిడీలో సుమారు 80% (రూ.6,500) రుసుము రూపేణ సబ్సిడీ ఇస్తున్నారు. మిగిలిన భాగాన్ని విమానాశ్రయాలు ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయి.

ఇప్పటివరకు రూ.4,352 కోట్లు

ఉడాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి సబ్సిడీగా రూ.4,352 కోట్లకు పైగా సబ్సిడీగా అందించారు. విమానాశ్రయాలను అభివృద్ధి చేసేందుకు అదనంగా రూ.4,638 కోట్లు పెట్టుబడి పెట్టారు. అయినా మిశ్రమ ఫలితాలే లభించాయి. 649 మార్గాల్లో 60% మాత్రమే ప్రస్తుతం పని చేస్తున్నాయి. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ 15 ప్రాంతీయ విమానాశ్రయాలపై సుమారు రూ.900 కోట్లు ఖర్చు చేసినా, అవి ప్రస్తుతం పని చేయడం లేదు.

ఇవీ ప్రతిపాదనలు ప్రస్తుతం ఉడాన్ మార్గాన్ని బిడ్‌లో గెలుచుకున్న సంస్థ, 4 నెలల్లో విమాన సర్వీసును ప్రారంభించాలి. మూడేళ్ల పాటు ఆ సంస్థ విమానాలే నడుస్తాయి. సబ్సిడీ వ్యవధిని ప్రస్తుత 3 సంవత్సరాలకు మించి పొడిగించాలి. మారుమూల ప్రాంతాల విమానాశ్రయాల్లో విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై తక్కువ పన్నులుంటాయి. విమానాశ్రయ ఫీజులుండవు




# భారత్ విజయంతో ప్రపంచం సుస్థిరం



● గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా
● నేడు ప్రధాని మోడీతో శిఖరాగ్ర భేటీ ● భారత్ ఈయూ వాణిజ్య ఒప్పందంపై కీలక ప్రకటనకు అవకాశం

న్యూఢిల్లీ భారత్ విజయం ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సంపన్నంగా, సురక్షితంగా ఉంచుతుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డర్ లేయెన్ వ్యాఖ్యానించారు. దిల్లీలోని కర్తవ్య పథ్లో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉర్సులా వాన్ డర్ లేయెన్తో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం తన జీవితంలో గౌరవకరమైన క్షణమని ఉర్సులా తెలిపారు. " భారత్ విజయం ప్రపంచాన్ని మరింత స్థిరంగా మారుస్తుంది. దాని ఫలితాలు మనందరికీ లాభమే" అంటూ ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

మోదీతో కీలక భేటీ : మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఉర్సులా వాన్ డర్ లేయెన్, ఆంటోనియో కోస్టా కలిసి శిఖరాగ్ర స్థాయి చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో భారత్ ఈయూ మధ్య దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందం కుదిరితే ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలకు కొత్త దిశ లభించనుంది.

మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ దిశగా!

ఇటీవల దావోస్లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మాట్లాడిన ఉర్సులా, భారత్– ఈయూ ఒప్పందాన్ని మదర్ ఆఫ్ ఆల్ డీల్సా కొందరు అభివర్ణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా రెండు బిలియన్ల జనాభా కలిగిన భారీ మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు పావు వంతు వాటా కలిగి ఉంటుందని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలతో వ్యాపార సంబంధాలు పెంచుకోవడమే యూరప్ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

భారత్ పాత్రపై ఉర్సులా ప్రశంసలు

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు దిల్లీకి వచ్చే ముందు కూడా భారత్పై ప్రశంసలు కురిపించారు ఉర్సులా. భారత్ వేగంగా ఎదుగుతున్న దేశంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అభివృద్ధి, అంతర్జాతీయ భాగస్వామ్యాల విషయంలో భారత్ చూపుతున్న నాయకత్వం ప్రశంసనీయం అన్నారు. ప్రపంచ స్థిరత్వానికి భారత్ శక్తిమంతమైన భాగస్వామిగా మారిందని ఆమె వ్యాఖ్యానించారు.

భారత్– ఈయూ వాణిజ్య సంబంధాలు : ప్రస్తుతం యూరోపియన్ యూనియన్ భారత్కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023--24 ఆర్థిక సంవత్సరంలో ఇరు పక్షాల మధ్య సరుకుల వాణిజ్యం 135 బిలియన్ డాలర్లకు చేరింది. 2007లో ప్రారంభమైన ఈ ఒప్పంద చర్చలు 2013లో నిలిచిపోయాయి. అనంతరం 2022లో మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయని అధికారులు చెబుతున్నారు.

కార్లపై సుంకాల తగ్గింపు ప్రతిపాదన : ఈ ఒప్పందంలో భాగంగా యూరోపియన్ యూనియన్ నుంచి దిగుమతి చేసే కార్లపై భారత్ భారీగా సుంకాలు తగ్గించే అవకాశం ఉంది. ప్రస్తుతం 110 శాతం వరకు ఉన్న దిగుమతి సుంకాలను 40 శాతానికి తగ్గించే ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నాయి. మొదటి దశలో 15 వేల యూరోలకుపైగా ధర ఉన్న పరిమిత సంఖ్యలో కార్లపై పన్ను తగ్గింపులు అమలు చేయనున్నారు. క్రమంగా వీటిని 10 శాతం వరకు తగ్గించే యోచన ఉంది.

యూరోపియన్ కార్లకు భారత్ మార్కెట్ : ఈ మార్పులతో వోక్స్వాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి యూరోపియన్ కార్ల కంపెనీలకు భారత్ మార్కెట్ మరింత సులభమవుతుంది. ఆటోమొబైల్ రంగంతో పాటు ఐటీ, ఫార్మా, పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లోనూ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. ఒప్పందం కుదిరితే భారత్--ఈయూ మధ్య వ్యాపారం మాత్రమే కాదు, రాజకీయ, వ్యూహాత్మక భాగస్వామ్యాలు కూడా మరింత బలోపేతం కానున్నాయి. గ్లోబల్ స్థాయిలో చైనా, అమెరికాతో పోటీ పడే నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వికసిత్ భారత్ కోసం మన సంకల్పం బలపడాలి

● అభివృద్ధి చెందిన భారత్ కోసం మన సంకల్పం మరింత బలపడాలని ఆకాంక్ష
● ప్రధాని మోడీ వరుస ట్వీట్లు



న్యూఢిల్లీ : శ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. దేశ గౌరవానికి, గర్వానికి, వైభవానికి ప్రతీక అయిన మహోన్నతమైన రోజున అందరి జీవితాల్లో కొత్త శక్తి, ఉత్సాహాన్ని నింపాలని ఎక్స్ వేదికగా ఆకాంక్షించారు. వికసిత్ భారత్ కోసం మన సంకల్పం మరింత బలపడాలని ప్రధాని కోరుకున్నారు.

దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి శుభాకాంక్షలు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి విలువలపై నిలబడి ఉన్న ఒక చైతన్యవంతమైన గణతంత్ర దేశమని ఆయన పేర్కొన్నారు. జనవరి 26 భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుల దూరదృష్టికి నిదర్శనమేగాక, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన పౌరుల బాధ్యతలను మరోసారి గుర్తు చేసే రోజు అని రాధాకృష్ణన్ అన్నారు. వివిధ రంగాల్లో దేశం సాధిస్తున్న విజయాలు మన సంస్థల బలానికి, ప్రజల కష్టపడే తత్వానికి, అలాగే వికసిత్ భారత్ ఏ2047 లక్ష్యానికి చేరుకునే దిశగా సాగుతున్న సమిష్టి ప్రయాణానికి నిదర్శనమని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం దేశ ఐక్యతను మరింత బలపరచాలని, సమగ్రతను పెంపొందించాలని, దేశ అభివృద్ధి-- సమృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఉపరాష్ట్రపతి ఆకాంక్షించారు.

మోదీ నాయకత్వంలో రాజ్యాంగ విలువలను మరింతగా!

కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేసిన స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ రూపకర్తలకు నివాళులర్పించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రాజ్యాంగ విలువలను మరింత బలోపేతం చేయడానికి, వికసిత భారత్ను నిర్మించేందుకు సంకల్పించుకుందామని అమిత్ షా పిలుపునిచ్చారు.

ఆర్థిక అభ్యున్నతి ప్రభుత్వం కీలకమైన బాధ్యత: రాజ్నాథ్ సింగ్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ తాను రాసిన వ్యాసాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. దాంతోపాటు ప్రజలకు శుభాకాంక్షలు చెంప్పారు. "ప్రతి ప్రజాస్వామ్య వ్యవస్థలో, పౌరుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి ప్రభుత్వం కీలకమైన బాధ్యత. దీనికి ప్రజలు పాలనలో కేంద్రంగా ఉండటం, అభివృద్ధి ప్రయాణంలో పాల్గొనడం అవసరం. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం" అంటూ రాసుకొచ్చారు.

రాహుల్, ప్రియాంక విషెస్ : మరోవైపు, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి భారతీయుడికి గొప్ప ఆయుధమని, అదే మన హక్కులకు కవచమని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. "ప్రతి సహ పౌరుడికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. మన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి గొప్ప ఆయుధం. అదే మన స్వరం, మన హక్కులను కాపాడే రక్షణ కవచం" అని పేర్కొన్నారు.

గణతంత్రానికి రాజ్యాంగమే పునాది: రాహుల్ : భారత గణతంత్రానికి రాజ్యాంగమే పునాది అని రాహుల్ గాంధీ అన్నారు. సమానత్వం, సౌహార్దం ద్వారానే రాజ్యాంగానికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. "రాజ్యాంగాన్ని కాపాడటం అంటే భారత గణతంత్రాన్ని కాపాడటమే. ఇది మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నిజమైన నివాళి" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. చివరగా "జై హింద్– జై కాన్స్టిట్యూషన్" అంటూ తన సందేశాన్ని ముగించారు.

రాజ్యాంగం భారతీయుల హక్కులను కాపాడే కవచం!

ప్రియాంక గాంధీ వాద్రా కూడా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం భారతీయుల హక్కులను కాపాడే కవచమని ఆమె అన్నారు. "ఈ రోజునే మన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి భారతీయుడికి హామీ ఇచ్చింది. 140 కోట్ల మంది భారతీయులను కాపాడే కవచమే మన రాజ్యాంగం. దాన్ని రక్షించాలనే మన సంకల్పం శిలలా దృఢంగా ఉంది" అంటూ ఆమె ఎక్స్లో పోస్ట్ చేశారు.

ప్రతి సంవత్సరం జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. 1950లో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, భారత్ స్వతంత్ర సార్వభౌమ గణతంత్రంగా అవతరించింది. స్వాతంత్ర్య పోరాట ఫలితంగా ఏర్పడిన రాజ్యాంగ పాలనకు ఇది ప్రతీక. ఈ ఏడాది వేడుకలు న్యూదిల్లీలోని కర్తవ్య పథ్లో వైభవంగా జరుగుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధానంగా పాల్గొంటున్నారు. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. వందే మాతరం 150 ఏళ్ల వారసత్వం, దేశ అభివృద్ధి, సైనిక శక్తి, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా కర్తవ్య పథ్ను సుందరంగా అలంకరించారు.

# ఎర్రకోటలో 'భారత్ పర్వ్ 2026'



● 31 వరకు శకటాల ప్రదర్శన 10ఏళ్లుగా నిర్వహణ! ● ఆరు రోజుల పాటు సాంస్కృతిక, పర్యాటక మహోత్సవం

న్యూఢిల్లీ : గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా కేంద్ర నిర్వహించే వార్షిక జాతీయ సాంస్కృతిక, పర్యాటక ఉత్సవం 'భారత్ పర్వ్' సోమవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ జనవరి 26 నుంచి 31 వరకు దిల్లీలోని ఎర్రకోట ప్రాంగణంలో జరగనుంది. ఈ మేరకు పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనిని లోక్సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రారంభించనున్నారు.'భారత్ పర్వ్ అనేది కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ నిర్వహించే వార్షిక కార్యక్రమం. ఇది భారత్ సాంస్కృతిక, కళాత్మక, వంటకాల, ఆధ్యాత్మిక వారసత్వాన్ని వేడుకగా జరుపుకునేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అదే సయమంలో 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్', 'దేఖో అప్నా దేశ్' వంటి జాతీయ కార్యక్రమాలను దీని ద్వారా ప్రమోట్ చేయనున్నారు. సంవత్సరాలుగా ఈ ఉత్సవం భారత వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే ప్రధాన వేదికగా మారినట్లు ' పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది.

భారత్ పర్వ్ ప్రధాన ఉద్దేశమిదే : భారత విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడమే ఉత్సవం ప్రధాన ఉద్దేశమని పర్యాటక మంత్రిత్వశాఖ పేర్కొంది. అంతేకాకుండా పర్యాటకాన్ని ప్రోత్సహించడం, కళాకారులను, హస్తకాళలకు ఒక వేదికను కల్పించడం, సాంస్కృతిక భాగస్వామ్యం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయడమే ఈ ఉత్సవం లక్ష్యమని వివరించింది.

భారత్ పర్వ్ 2026 ప్రధాన ఆకర్షణలు :ఈ ఏడాది నిర్వహించనున్న భారత్ పర్వ్ కార్యక్రమంలో కొన్ని ప్రత్యేక ఆకర్షణలుగా నిలవనున్నాయి.

41వ గణతంత్ర దినోత్సవ శకటాల ప్రదర్శన: వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నార్త్ జోన్ కల్చరల్ సెంటర్, సంగీత్ నాటక్ అకాడమీ నుంచి ప్రముఖ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు

సాయుధ దళాలు, పారామిలిటరీలతో 22 బ్యాండ్ల ప్రదర్శనలు దేశీయ వంటకాలను ప్రదర్శించేలా 60 స్టాళ్లతో కూడిన గ్రాండ్ ఫుడ్ కోర్ట్, ప్రత్యక్షంగా వంటల ప్రదర్శనలు రాష్ట్రాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు, 102 హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాళ్లు 34 రాష్ట్ర పర్యాటక పెవిలియన్లు, 24 కేంద్ర మంత్రిత్వ శాఖ స్టాళ్లు ఇంటరాక్టివ్ యాక్టివిటీ జోన్లు, నాటకాల ప్రదర్శన, క్విజ్ పోటీలు, పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలు ఇక భారత్ పర్వ్ కార్యక్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, 25కు పైగా కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు పాల్గొంటున్నాయని పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థలు, సంఘాలు పాల్గొననున్నాయని వెల్లడించింది.

ప్రవేశ వేళాలు, టిక్కెట్ ధరలు : భారత్ ఉత్సవ్కు ప్రవేశం ఉచితమని పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. అయితే జనవరి 26న మాత్రం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమై, రాత్రి 9 గంటలకు ఉంటుందని పేర్కొంది. జనవరి 27 నుంచి 31 వరకు మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై రాత్రి 9 గంటలకు తెరిచి ఉంటుందని చెప్పింది. స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన, అలాగే ఐక్యత, సాంస్కృతిక గర్వం, మాతృభూమి పట్ల ప్రేమకు ప్రతీక అయిన 'వందేమాతరం'. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది భారత్ పర్వ్ థీమ్ కూడా సంవిధాన ఆత్మ, భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల భాగస్వామ్యం రాజ్యాంగ స్ఫూర్తి ప్రతిబింబిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

2016 నుంచి ప్రారంభం : 2016 నుంచి భారత్ పర్వ్ కార్యక్రమాన్ని పర్యాటక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జనవరి 26 నుంచి 31 వరకు జరగుతోంది. భారత్ విభిన్న సంస్కృతులు, వంటకాలు, హస్తకళలు ఒకే చోట ప్రదర్శించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, అయితే కొవిడ్ కారణంగా 2021లో వర్చువల్గా భారత్ పర్వ్2021.కామ్ ద్వారా నిర్వహించారు.

కర్తవ్యపథ్లో ఘనంగా

# 77వ గణతంత్ర వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్మూ
● వేడుకలపై పూలవర్షం కురిపించిన 4 ఎంఐ-17 హెలికాప్టర్లు ● పరేడ్లో పాల్గొన్న ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక బృందం ● ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థను ప్రదర్శించిన త్రివిధదళాలు



న్యూఢిల్లీ : దేశ రక్షణ సామర్థ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ 77వ గణతంత్ర వేడుకలు దేశ రాజధాని దిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్లో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. తొలుత రాష్ట్రపతి భవన్ నుంచి విదేశీ అతిథులతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి కర్తవ్యపథ్కు బయలుదేరారు. కర్తవ్య పథకు చేరుకున్న రాష్ట్రపతికి, విదేశీ అతిథులు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్కు ఉపరాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు స్వాగతం పలికారు. వేదికపైకి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. వెంటనే సైనికులు గౌరవ సూచకంగా శతఘ్నులు పేల్చారు.

శుభాంశుశుక్లాకు అశోకచక్ర పురస్కారం ప్రదానం చేసిన రాష్ట్రపతి : అనంతరం రోదసీ యాత్ర చేసిన గ్రూప్ కెప్టెన్ శుభాంసు శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అశోక్ చక్రను ప్రదానం చేశారు. తర్వాత జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్లో మొదట కళాకారులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల కళాకారులు తమ వాద్య పరికరాలతో వన్ ఇండియా స్ఫూర్తిని చాటారు. నాలుగు హెలికాప్టర్లు సభికులపై పూల వర్షం కురిపించాయి. సైన్యంలో వివిధ విభాగాలకు నాయకత్వం వహిస్తున్నసైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి వందనం సమర్పించారు. అనంతరం యూరోపియన్ యూనియన్కు చెందిన సైనికులు కర్నల్ ఫ్రెడరిక్ సైమన్ నేతృత్వంలో వందనం సమర్పించారు. తర్వాత భారత సైనిక సామర్థ్యాన్ని చాటుతూ జరిగిన పరేడ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆశ్విక దళం తర్వాత వివిధ ఆయుధాలను ప్రదర్శించారు. ఇదే సమయంలో మూడు ధ్రువ్ హెలికాప్టర్లు ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రదర్శించాయి. ఒక పక్క టీ–90 అర్జున యుద్ధ ట్యాంకులు, టీ–90 భీష్మ యుద్ధ ట్యాంకులు పరేడ్లో ప్రదర్శనకు రాగా అదే సమయంలో గగన తలంలో అపాచీ హెలికాప్టర్లు దూసుకెళ్లాయి. బీఎంపీ–3 ఇన్ఫాంట్రీ యుద్ధ వాహనం, నాగ్ మిసైల్ వ్యవస్థను ప్రదర్శించారు. అన్ని రకాల ఉపరితలాలపైనా ప్రయాణించే వాహనాలు, మనుషులు లేకుండానే నియంత్రించే యుద్ధ వాహనాలను ప్రదర్శించారు. పైలెట్లు అవసరం లేకుండానే లక్ష్యాలను కచ్చితంగా మానవ రహిత విమానాలైన దివ్యాస్త్ర, శక్తిబాన్లు ఆకట్టుకున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ధనుష్, అమోఘ్ గన్ వ్యవస్థలు పరేడ్లో పాల్గొన్నాయి. సైన్యంలో వివిధ విభాగాలకు నాయకత్వం వహిస్తున్నసైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి వందనం సమర్పించారు. అనంతరం యూరోపియన్ యూనియన్కు చెందిన సైనికులు కర్నల్ ఫ్రెడరిక్ సైమన్ నేతృత్వంలో వందనం సమర్పించారు. తర్వాత భారత సైనిక సామర్థ్యాన్ని చాటుతూ జరిగిన పరేడ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆశ్విక దళం తర్వాత వివిధ ఆయుధాలను ప్రదర్శించారు. ఇదే సమయంలో మూడు ధ్రువ్ హెలికాప్టర్లు ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రదర్శించాయి. 52 కాలిబర్ ఆర్టిలరీ గన్స్, దేశ రక్షణకే తలమానికమైన బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థ, సూర్యస్త్ర క్షిపణి వ్యవస్థలు ఆకట్టుకున్నాయి. శత్రులక్ష్యాలను ఛేదించడమే కాకుండా ప్రత్యర్థులు ప్రయోగించే ఆయుధాలను నిర్వీర్యం చేసే శక్తి ఉన్న ఆకాశ్ గగనతల రక్షణ వ్యవస్థ, అభ్ర ఆయుధ వ్యవస్థలను పరేడ్లో ప్రదర్శించారు. ఉపరితలం నుంచి గగనతలంలోని లక్ష్యాల కోసం అభివృద్ధి చేసిన మీడియా రేంజ్ మిసైల్ వ్యవస్థ కూడా పరేడ్లో పాల్గొంది. భారత సైన్యానికి చెందిన డ్రోన్ శక్తిని ఈగల్ ఆన్ ఆర్మ్ పేరుతో ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో త్రివిధ దళాలను సమన్వయ పరిచిన ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ నమూనా ఆకట్టుకుంది.

గణతంత్ర దినోత్సవం వేళ అమరవీరులకు ప్రధాని మోదీ నివాళి : అంతకుముందు గణతంత్ర దినోత్సవం వేళ దేశం కోసం పోరాడిన అమరవీరులకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు.

తొలుత దిల్లీలోని వార్ మెమోరియల్ వద్దకు వెళ్లిన ప్రధానికి రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, త్రివిధ దళాధిపతులు స్వాగతం పలికారు. తర్వాత వార్ మెమోరియల్ వద్దకు చేరుకున్న ప్రధాని మోదీ పుష్పాంజలి సమర్పించారు. దేశం కోసం పోరాడిన వీరులకు, త్రివిధ దళాల అధిపతులతో కలిసి వందనం చేశారు. తర్వాత అక్కడి పుస్తకంలో తన సందేశం రాశారు.

# రిపబ్లిక్ డే పరేడ్లో ఆకట్టుకున్న 30 శకటాలు

● గణతంత్ర వేడుకల్లో వేడుకల్లో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన శకటాలు ● కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలకు చెందిన 13 శకటాలు ప్రదర్శన




న్యూఢిల్లీ : భారత 77వ గణతంత్ర దినోత్సవ పరేడ్ దిల్లీలోని కర్తవ్య పథ్లో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈసందర్భంగా పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విభాగాలు ప్రదర్శించిన 30 శకటాలు అలరించాయి. వీటిలో 4 శకటాలు వందేమాతరం థీమ్తో, మరో 7 శకటాలు ఆత్మనిర్భర్ భారత్ థీమ్తో ఆకట్టుకున్నాయి. మిగతా శకటాలను రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, కళలను అద్దంపట్టేలా, ప్రభుత్వ పథకాల విజయాన్ని చాటిచెప్పేలా కళాత్మకంగా రూపొందించారు. మొత్తం 30 శకటాల్లో 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలవి కాగా, 13 కేంద్ర మంత్రిత్వ శాఖలవి. అన్ని శకటాలు, వాటి థీమ్లతో ముడిపడిన సమాచారాన్ని ఈ కథనంలో తెలుసుకుందాం.

పుదుచ్చేరి :కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరికి చెందిన శకటం అక్కడి సంస్కృతి, సంప్రదాయ హస్తకళల వారసత్వాన్ని అద్దంపట్టింది. యునెస్కో గుర్తింపు పొందిన ఆరో విల్ టౌన్షిప్ నమూనాను ఇందులో హైలైట్ చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా మానవ ఐక్యతను ప్రదర్శించే ప్రతీకగా ఆరో విల్ను చూపించారు. 1968 ఫిబ్రవరి 28న శ్రీ అరబిందో ఆధ్యాత్మిక సహకారి అయిన మిర్రా అల్ఫాస్సా ఈ టౌన్షిప్ను స్థాపించారు. పుదుచ్చేరికి ఖ్యాతిని తెచ్చిన ఎర్రమట్టి కళ, కుండలు, శిల్పాలను శకటంలో చూపించారు.

అభివృద్ధి మంత్రం : స్వయం సమృద్ధ భారత్ – ఈవీ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ అనే థీమ్తో తమిళనాడు రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. ప్రత్యేకించి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ హబ్గా రాష్ట్రం మారుతున్న తీరును ఇందులో చూపించారు. ఎలక్ట్రిక్ వాహన విభాగంలోని అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకొని అభివృద్ధి సాధిస్తున్న తీరును అద్దంపట్టేలా శకటాన్ని రూపొందించారు.

కేరళ వాటర్ మెట్రో – 100 శాతం డిజిటల్ : ఆత్మనిర్భర్ కేరళ ఫర్ ఆత్మనిర్భర్ భారత్ థీమ్తో కేరళ రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. కొచ్చి పరిధిలోని అన్ని ద్వీపాలను వాటర్ మెట్రో వ్యవస్థకు చెందిన బోట్ల ద్వారా అనుసంధానించిన తీరును ఇందులో చూపించారు. వాటర్ మెట్రో వ్యవస్థను నూటికి నూరుశాతం డిజిటలైజ్ చేసిన అంశాన్ని శకటంలో హైలైట్ చేశారు. డిజిటల్ టికెటింగ్, ప్రయాణికులకు స్మార్ట్ కార్డుల జారీ, మొబైల్ యాప్ వినియోగం, ఆటోమేటెడ్గా టికెట్ ఛార్జీల వసూలు వంటివన్నీ శకటంలో కనిపించాయి.

మహారాష్ట్ర గణేశోత్సవ్ : ఆత్మనిర్భరతకు ప్రతీక అనే థీమ్తో శకటాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించింది. గణేశోత్సవ్లో ఢంకా బజాయిస్తున్న మహిళ ప్రతిమను ఇందులో హైలైట్ చేశారు. గణేశుడి శోభాయాత్ర వేళ వ్యక్తమయ్యే భక్తిభావాన్ని చాటేలా కళాకారులు ఈ శకటంలో ప్రదర్శన ఇచ్చారు.

ఒడిశా నేల నుంచి సిలికాన్ దాకా : సంప్రదాయంతో మమేకం, వైవిధ్యంతో వికాస పయనం అనే థీమ్తో ఒడిశా రాష్ట్రం శకటాన్ని ప్రదర్శించింది. ఈ సందేశాన్ని చెబుతున్న విధంగా ఒకరి వెనుక మరొకరు నిలబడిన ఇద్దరు మహిళల ప్రతిమలను ఇందులో హైలైట్ చేశారు. ఒక మహిళ ప్రతిమ రాష్ట్ర సంప్రదాయాన్ని సూచించే వస్తువులను చేతిలో పట్టుకుంది. మరో మహిళ ప్రతిమ రాష్ట్ర వికాస పయనాన్ని సూచించే వస్తువులను చేతిలో పట్టుకుంది.

గుజరాత్ స్వతంత్రతా కా మంత్ర – వందేమాతరం అనే థీమ్తో గుజరాత్ రాష్ట్రం శకటాన్ని ప్రదర్శించింది. ఇందులో భారత స్వాతంత్ర్య సమరయోధురాలు భిఖాజీ కామా ప్రతిమను హైలైట్ చేశారు. 1906 నుంచి 1947 వరకు భారత జాతీయ పతాకం రూపాంతరం చెందిన తీరును ఇందులో చూపించారు. శకటంపై గాంధీజీ, చరఖా, అశోక ధర్మ చక్రం ప్రతిమలను కూడా ప్రదర్శించారు. వందేమాతర గేయం 150 వసంతాలను పూర్తి చేసుకున్న అంశాన్ని చూపించారు.

మధ్యప్రదేశ్ పుణ్య శ్లోక్ లోకమాతా దేవి అహల్యా బాయి హోల్కర్ థీమ్తో మధ్యప్రదేశ్ రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. అహల్యా బాయి శివలింగాన్ని చేతుల్లో పట్టుకున్న ప్రతిమను ఇందులో హైలైట్ చేశారు. మాల్వా రాజ్యపు రాణిగా ఆమె అందించిన సేవలను గుర్తుచేసేలా ఈ శకటాన్ని తీర్చిదిద్దారు. మంత్రులు, సైనికుల నడుమ గుర్రంపై అహల్యా బాయి స్వారీ చేస్తున్న ప్రతిమను సైతం ప్రదర్శించారు. ఆమె హయాంలో నిర్మించిన పలు ఆలయాల నమూనాలను కూడా శకటంపై చూపించారు.

ఛత్తీస్గఢ్ స్వాతంత్ర్య మంత్రం : వందేమాతరం అనే థీమ్తో ఛత్తీస్గఢ్ రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. ఇందులో ధుర్వ సామాజిక వర్గం దిగ్గజ నేత వీర్ గుందాధుర్ ప్రతిమను హైలైట్ చేశారు. 1910లో జరిగిన భూమ్కల్ తిరుగుబాటుకు ఆయనే సారథ్యం వహించారు. గిరిజన ప్రజలను ఏకం చేసి బ్రిటీషర్లపై వీర్ గుందాధుర్ పోరాటం చేశారు. బింఝువర్ గిరిజన వర్గం నేత, షహీద్ వీర్ నారాయణ్ సింగ్ గుర్రంపై స్వారీ చేస్తున్న ప్రతిమ కూడా ఈ శకటంపై ఉంది.

ఉత్తర్ప్రదేశ్ బుందేల్ఖండ్ సంస్కృతి అనే థీమ్తో ఉత్తర్ప్రదేశ్ రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. బుందేల్ఖండ్ ప్రాంతంలోని కాళింజర్లో ఉన్న ఏకముఖ లింగం, అక్కడి హస్తకళలు, కాళింజర్ కోట, నీలకంఠ మహాదేవ ఆలయాలను శకటంపై హైలైట్ చేశారు. రాష్ట్రంలోని ఆధునిక మౌలిక వసతులు, పారిశ్రామిక పురోగతిని కూడా చూపించారు.

బంగాల్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బంగాల్ అనే థీమ్తో బంగాల్ రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. వందేమాతరం గేయాన్ని రచించిన స్వాతంత్ర్య సమరయోధుడు బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ్ ప్రతిమను ఇందులో హైలైట్ చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం సందర్భంగా బంగాల్లో చోటుచేసుకున్న చారిత్రక ఘట్టాలను శకటంపై ప్రదర్శించారు.

రాజస్థాన్ : ఒంటెల స్వారీ, గోల్డెన్ ఆర్ట్ అనే థీమ్తో రాజస్థాన్ రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. ఒంటెలపై స్వారీ చేస్తున్న మనుషుల ప్రతిమలను ఇందులో హైలైట్ చేశారు. బికనీర్కు చెందిన ఉస్తా కళారూపాలను ప్రత్యేకంగా చూపించారు. రావణహథ సంగీతకారుడి ప్రతిమను కూడా శకటంపై ప్రదర్శించారు.

పంజాబ్ :శ్రీ గురుతేజ్ బహదూర్ అమర వీరుడైన 350వ వసంతం అనే థీమ్తో పంజాబ్ రాష్ట్ర సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. శ్రీ గురుతేజ్ బహదూర్ ఆశీర్వాదాన్ని అందించే హస్తం ప్రతిమను ఇందులో హైలైట్ చేశారు. ఏక్ ఓంకార్, హింద్ దీ చాదర్, షాబాద్ కీర్తన్, గురుద్వారా సిస్ గంజ్ సాహిబ్, గురుతేజ్ బహదూర్ సహచరుల త్యాగాల ప్రతిమలను ఈ శకటంపై చూపించారు.

హిమాచల్ ప్రదేశ్ హిమాచల్ ప్రదేశ్ – దేవ భూమి, వీర భూమి' అనే థీమ్తో ఈ రాష్ట్రం శకటాన్ని ప్రదర్శించింది. భారత సాయుధ దళాల్లో రాష్ట్ర ప్రజలు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ గ్యాలంటరీ అవార్డులు గెల్చుకున్న సైనికుల ప్రతిమలను ఇందులో హైలైట్ చేశారు. రాష్ట్ర ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా శకటాన్ని అలంకరించారు.

జమ్మూకశ్మీర్ :హస్తకళలు, జానపద నృత్యాలు అనే థీమ్తో జమ్మూకశ్మీర్ శకటాన్ని ప్రదర్శించారు. ఇక్కడి హస్తకళలు, జానపద నృత్యాలను ఇందులో హైలైట్ చేశారు. కశ్మీరు సాంస్కృతిక వైవిధ్యాన్ని, సామాజిక సమీకరణాలను చాటేలా శకటాన్ని అలంకరించారు.

అసోం ఆశిరా కాండీ : హస్తకళా గ్రామం థీమ్తో అసోం సర్కారు శకటాన్ని ప్రదర్శించింది. ధుబ్రి జిల్లా అనేది ఆశిరా కాండీ ఎర్రమట్టి హస్త కళా ఉత్పత్తుల తయారీకి పెట్టింది పేరు. వీటినే శకటంపై హైలైట్ చేశారు. ఆశిరా కాండీ హస్త కళల తయారీలో నిమగ్నమైన కళాకారుల ప్రతిమలను ఇందులో ఉంచారు. అసోం ప్రాచీన నదీ వారసత్వాన్ని గుర్తుచేసేలా నెమలి ఆకారంలోని బోటు నమూనాను కూడా శకటంపై ప్రదర్శించారు.

మణిపుర్ వికాసం దిశగా పయనం : పంట పొలాల నుంచి అంతర్జాతీయ మార్కెట్ల దాకా అనే థీమ్తో మణిపూర్ శకటాన్ని ప్రదర్శించారు. రైతుల పంట దిగుబడిని పెంచడంలో మణిపూర్ సాధించిన వికాసాన్ని ఇందులో హైలైట్ చేశారు. ఇక్కడి పలు వ్యవసాయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు చేరుతున్నాయి అనే అంశాన్ని ప్రతిమలతో చూపించారు.

నాగాలాండ్ హార్న్బిల్ ఫెస్టివల్ – సాంస్కృతిక వికాసం, పర్యాటక పురోగతి, ఆర్థిక స్వయం సమృద్ధిలతో కూడిన వేడుక అనే థీమ్తో నాగాలాండ్ శకటాన్ని ప్రదర్శించింది. రాష్ట్ర పక్షి బ్లిత్స్ ట్రాగోపన్ ప్రతిమను ఇందులో హైలైట్ చేశారు. స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ వేడుకలు, టూరిజం లొకేషన్లను శకటంపై ప్రధానంగా చూపించారు.

కేంద్ర ప్రభుత్వ శకటాల థీమ్లు ఇవీ యుద్ధాలలో వీరత్వాన్ని చూపించి దేశ నిర్మాణానికి పాటు పడిన సైనిక యోధులను గుర్తు చేసుకుంటూ దేశ వాయుసేన శకటాన్ని ప్రదర్శించింది. సముద్రం నుంచి సమృద్ధి వరకు అనే థీమ్తో దేశ నౌకాదళం శకటాన్ని ప్రదర్శించింది.

త్రివిధ దళాల సంయుక్త పోరాటంతో ఆపరేషన్ సిందూర్లో సాధించిన విజయాన్ని దేశ సైనిక వ్యవహారాల విభాగం శకటంలో చూపించారు.

గుజరాత్లోని భుజ్లో భూకంపం వచ్చి 25 ఏళ్లు గడిచాయి. అప్పట్లో ఎన్డీఎంఏ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సాహసోపేతంగా సహాయక చర్యలను చేపట్టారు. ఆ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ శకటాన్ని కేంద్ర హోం శాఖ ప్రదర్శించింది.

భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియం అనే మూడు కొత్త చట్టాలు దేశంలో అమల్లోకి వచ్చిన అంశాన్ని గుర్తు చేస్తూ ఒక శకటాన్ని కేంద్ర హోంశాఖ ప్రదర్శించింది.




## పాఠశాల ప్రాంగణంలోనే తండ్రి శవాన్ని పూడ్చిన వైసీపీ నేత



సూర్యప్రతినిధి, ఒంగోలు : ప్రభుత్వ పాఠశాల ఆవరణను సమాధి స్థలంగా మార్చిన ఓ ఘటన మార్కాపురం జిల్లా తర్లుపాడు మండలంలో కలకలం రేపింది. గానుగపెంట ఎస్సీ కాలనీలో చోటుచేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. బడి పిల్లల భద్రత, మానసిక స్థితిపై ప్రభావం పడుతుందన్న హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా తన తండ్రి మృతదేహాన్ని పాఠశాల ఆట స్థలంలోనే పూడ్చిపెట్టినట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కిరణ్? తండ్రి ఇటీవల మరణించారు. అంత్యక్రియల ఏర్పాట్ల సమయంలో మృతదేహాన్ని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పరిధిలో ఉన్న ఆట స్థలంలో పూడ్చాలంటూ కిరణ్? పట్టుబట్టినట్టు సమాచారం. పాఠశాల ఆవరణ ఇళ్ల మధ్యలో ఉండటంతో పాటు ప్రతిరోజూ విద్యార్థులు ఆటల కోసం వినియోగించే స్థలమని గుర్తుచేస్తూ గ్రామస్థులు దీనికి తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు భయపడతారని, చదువుపై దుష్ప్రభావం పడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిన్న వెంగయ్య కూడా అడ్డుకునే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. అయితే ఈ అభ్యంతరాలన్నింటినీ కిరణ్? పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. తన తండ్రి శవాన్ని అక్కడే పూడ్చిపెట్టాలని పట్టుదలగా నిలబడిన ఆయన చివరకు పాఠశాల ఆట స్థలంలోనే సమాధి ఏర్పాటు చేసినట్టు చెబుతున్నారు. ఈ పరిణామంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొందరు గ్రామస్థులు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారి రామాంజనేయరెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఆయన నుంచి తగిన స్పందన రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారికంగా అడ్డుకోవాల్సిన బాధ్యత ఉన్నా ఆయన చర్యలు తీసుకోలేదని, ఫలితంగా పాఠశాల స్థలం సమాధిగా మారిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిని వ్యక్తిగత అవసరాల కోసం వినియోగించడం ఎలా సమంజసమని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై తహసీల్దార్? కె.కె. కిశోర్?కుమార్? స్పందించారు. పాఠశాల ఆట స్థలంలో మృతదేహం పూడ్చిన విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో శవం పూడ్చిన ప్రదేశం చుట్టూ గోడ నిర్మించి, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని కిరణ్?కు సూచించినట్టు చెప్పారు. అలాగే ఈ వ్యవహారంపై పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్టు వెల్లడించారు. ఇదిలా ఉండగా, పాఠశాల ఆవరణలో సమాధి ఉండటంతో పిల్లలు భయంతో పాఠశాలకు రావడానికి వెనుకాడతారన్న ఆందోళన తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతోంది. ప్రభుత్వ పాఠశాల స్థలాల పరిరక్షణ విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ సంఘటనపై అధికారుల తదుపరి నిర్ణయం ఏమిటన్నది ఆసక్తిగా మారింది.

### ఏదులాపురం మున్సిపాలిటీని

## రోల్ మోడల్‌గా తీర్చుదిద్దుతా

- రూ. 2.5 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం కట్టింది
- అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు
- మంత్రి పొంగులేటి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ. 2.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

**నిధుల వరద.. అభివృద్ధి బాధ్యత నాదే:** ఈ పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి కోట నారాయణపురంలో రూ. 22.6 లక్షలతో సి.సి. డ్రైను నిర్మాణానికి, ఎస్సీ బీసీ కాలనీలో రూ. 72 లక్షల వ్యయంతో అంతర్గత సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. గుదిమళ్ళలో రూ. 44.55 లక్షలతో, ఇందిరమ్మ కాలనీ-1లో రూ. 75.85 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ. 26.55 లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ. 14.10 లక్షలతో సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

**కమీషన్ల కోసమే గత ప్రభుత్వం ఆరాటం:** ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి ఘాటు విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టు కడితే లక్షల కోట్ల కమీషన్లు వస్తాయనే ఆశతోనే గత పాలకులు దానిపై దృష్టి పెట్టారు. కానీ పేదలకు ఇళ్లు కడితే కమీషన్లు రావనే సాకుతో ఆ పథకాన్ని పూర్తిగా విస్మరించారు" అని మండిపడ్డారు. పేదవారి కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రకటించారు.

**రైతు సంక్షేమానికి పెద్దపీట:** సంక్షేమ పథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ. 10 వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 12 వేలు అందిస్తూ రైతులకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మంత్రి సీతక్క సాంప్రదాయ నృత్యం

ములుగు ప్రతినిధి: మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరీ తెగ ప్రతినిధులు గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన ఇచ్చారు. కళాకారులతో కలిసి మంత్రి సీతక్క నృత్యం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క--సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్?కు చెందిన మావోరీ తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో మావోరీ తెగ వారి సంప్రదాయ నృత్యమైన "హాకా" నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరీ తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. తెలంగాణ--న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్?, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరీ తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు.

# అమరావతిలో స్మృతివనాలు

- గ్లోబల్ సిటీ మీద కుల సంతకాల ముద్ర
- విపక్షాల విషప్రచారం దాటుకుని ముందుకు సాగేలా ప్రభుత్వం చర్యలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో స్మృతివనాలు (మెమోరియల్ పార్కులు) ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎన్టీఆర్, పొట్టి శ్రీరాములు, మహాత్మా జ్యోతిరావు పూలే, డా. అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. పొట్టి శ్రీరాములు విగ్రహ నిర్మాణం పూర్తయింది. అలాగే కాపు, రెడ్డి, క్షత్రియ సమాజాల నుంచి తమ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు డిమాండ్లు వచ్చాయి. కులలాల వారీగా కూడా డిమాండ్స్ వస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి గ్లోబల్ సిటీగా మార్చాలనుకుంటున్నా కులం మచ్చల నుంచి తప్పించుకోవడం సాధ్యం కాలేదు. ఎన్టీరామారావు విగ్రహం కూడా కులం చర్చల్లోకి ప్రవేశించింది. ఆయన మహానటుడు, ఒక న్లటి ముఖ్యమంత్రి అయినా, ఆయనను చాలా మంది కమ్మకుల తేజంగా చూస్తారు. తెలుగురాజకీయాల్లో కులాల రంగు లేకుండా రాణించడం కష్టం. అందుకే ఎన్టీఆర్ విగ్రహాన్ని స్టాచ్యూ ఆఫ్ తెలుగు ప్రైడ్ (ఠ్ఫీబవ శీట ఎవశ్రీబస్త్రబ ూతీఱఎవ)అని మునిసిపల్ మంత్రి నారాయణ పి నారాయణ చెప్పినా, ఆ విగ్రహం ఏర్పాటు తర్వాతే పలుకుల సంస్థలు తమ కుల తేజాల విగ్ర హాలను పెట్టాలని కోరుతున్నారు. దానికితోడు ప్రతికులంలో ఒక స్వాతంత్ర్య సమర యోధుడో, ప్రముఖ నాయకుడో మాజీ మంత్రో ఉన్నాడు. ఇలా అమరావతి కులం సిగ్నేచర్ కూడా పడుతూఉంది. రేపు గౌతు లచ్చన్న, ఆచార్య రంగా, ప్రగ్గడ కోటయ్య వంటి వారి విగ్రహాలు పెట్టాలని కోరడంలో ఆశ్చర్యం లేదని పేరు రాసేందుకు ఇష్టపడిన బిసి నాయకుడొకరు 'ఫెడరల్-ఆంధ్రప్రదేశ్' తో అన్నారు.

### పొట్టి శ్రీరాములు స్మృతివనం

స్థలం: శాఖమూరు ప్రాంతంలో 6.8 ఎకరాలు.

విగ్రహం: 58 అడుగుల ఎత్తు కాంస్య విగ్రహం (అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు ప్రతీకగా).

ప్రగతి: నిర్మాణం పూర్తయింది. మార్చి 16, 2026న విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుంది.

మెమోరియల్ గార్డెన్, ఆడిటోరియం, విద్యా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. భూమి కేటాయింపు, ఫౌండేషన్ స్టోన్ పనులు 2025లో పూర్తయ్యాయి. అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటులో ప్రభుత్వం కొంత ఖర్చును భరిస్తుంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 6.8 ఎకరాల భూమిని కేటాయించింది. విగ్రహం, మ్యూజియం, థియేటర్, టూరిజం సెంటర్?తో కూడిన సమగ్ర సాంస్కృతిక కాంప్లెక్స్?ను అభివృద్ధి చేస్తోంది. అయితే, విగ్రహం నిర్మాణ ఖర్చులు ప్రధానంగా అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజల నుంచి సేకరించిన దానాల ద్వారా భరిస్తున్నారు. ఈ దానాలకు 80(+) సెక్షన్ కింద ఐటీ మినహాయింపు ఉంది. వైసిపి నాయకులు ఈ ఫండ్ సేకరణను విమర్శిస్తూ ప్రభుత్వం స్వయంగా ఖర్చు భరించాలని, ఇతర స్మారకాలకు (ఉదా: ఎన్టీఆర్? విగ్రహం కోసం రూ. 11 కోట్లు) నిధులు కేటాయించినట్లు పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎందుకు లేదని ప్రశ్నించారు.

మొత్తంగా విగ్రహం నిర్మాణం దానాలపై ఆధారపడినప్పటికీ, ప్రభుత్వం భూమి, కాంప్లెక్స్ అభివృద్ధికి ఖర్చు చేస్తోంది. పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్య సమాజానికి చెందిన వారు కావడంతో ఆ సమాజం వారు ట్రస్ట్?లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.

### ఎన్టీఆర్ స్మృతివనం

స్థలం: నీరుకొండ గ్రామంలో కొండపై.

విగ్రహం: భారీ కాంస్య విగ్రహం (సుమారు 3,500 టన్నులు, ఖర్చు రూ.1,750 కోట్లు అంచనా).

ప్రగతి: మంత్రివర్గ ఉపసంఘం డిజైన్లను సమీక్షిస్తోంది. 'తెలుగు వైభవం – తెలుగు తేజం' పేరిట స్మృతివనం ఏర్పాటు చేస్తున్నారు. ఇంకా నిర్మాణం ప్రారంభం కాలేదు. డిజైన్లు ఫైనలైజ్ అవుతున్నాయి.

లిఫ్ట్ సౌకర్యం, భారీ బరువు (65,000 టన్నులు అంచనా) ఉంటుంది.

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహం ఏర్పాటుకు సంబంధించి ప్రస్తుత ప్రణాళికల ప్రకారం మొత్తం అంచనా ఖర్చు రూ. 1,750 కోట్లు (కొన్ని నివేదికల్లో రూ. 1,800 కోట్లు)గా ఉంది. ఈ విగ్రహం 182 అడుగుల ఎత్తు, 3,500 మెట్రిక్ టన్నుల బ్రాంజ్?తో నిర్మాణం, నీరుకొండ హిల్ పైన ఏర్పాటు చేయాలని ప్రణాళిక. ప్రభుత్వం భరించే ఖర్చు: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత అధికారికంగా ప్రకటించినట్లు ప్రభుత్వం (పబ్లిక్ ఫండ్స్) నుంచి ఎలాంటి ఖర్చు భరించదు. మొత్తం నిధులు ప్రజల నుంచి స్వచ్ఛంద దానాల ద్వారా, ఒక ప్రత్యేక ట్రస్ట్ ద్వారా సేకరిస్తారు. అయితే ఈ ప్రాజెక్టును ప్రభుత్వ సంస్థ అమరావతి గ్రోత్ అండ్ ఇన్?ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ పర్యవేక్షిస్తుంది. క్యాబినెట్ సబ్-కమిటీ ప్రణాళికలను సమీక్షిస్తోంది. కొన్ని విమర్శల్లో (విపక్షాల నుంచి), ఇది పబ్లిక్ మనీని వృథా చేస్తుందని, ప్రాధాన్యతలు తప్పు అని ఆరోపణలు ఉన్నాయి.

దాతలు ఇస్తున్నది: ప్రస్తుతం ఇది ప్రపోజల్ స్టేజ్?లో ఉంది కాబట్టి, దాతల నుంచి సేకరించిన నిధుల వివరాలు అధికారికంగా వెల్లడి కాలేదు. మొత్తం ఖర్చు దానాలపైనే ఆధారపడి ఉంటుంది. గతంలో (2018లో) సమానమైన ప్రాజెక్టుకు దానాల ద్వారా నిధులు సేకరించాలని ప్రణాళిక ఉండేది. కానీ ప్రస్తుత అంచనాలు ఎక్కువగా ఉన్నాయి.

### మహాత్మా జ్యోతిరావు పూలే

అమరావతిలో మహాత్మా జ్యోతిరావు పూలే స్మృతివనం ఏర్పాటుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొత్తం ఖర్చును భరిస్తుంది. దానాలు లేదా దాతల నుంచి నిధుల సేకరణ విషయంపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఎటువంటి ప్రకటన చేయలేదు. ఈ స్మృతివనం 5 ఎకరాల్లో నిర్మాణం చేపట్టాలని ప్రణాళిక. ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 11న మహాత్మా పూలే 200వ జయంతి సందర్భంగా శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా స్టేట్-లెవల్ దీజ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తారు. ఇందులో బిసి యువతకు పోటీ పరీక్షలకు కోచింగ్, సపోర్ట్ అందిస్తారు. అలాగే లైబ్రరీ వంటి సౌకర్యాలు కూడా ఉంటాయి. ఇతర జిల్లాల్లో కూడా కొత్త దీజ స్టడీ సర్కిల్స్, 28 జిల్లాల్లో బిసి భవనాలు నిర్మాణం చేయాలని ప్రణాళికలు ఉన్నాయి. ఇవన్నీ బిసి సంక్షేమ శాఖ కింద వెల్ఫేర్ ఇనిషియేటివ్స్?లో భాగం. మంత్రి సవిత ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించారు.

### డా. బీఆర్ అంబేద్కర్

విజయవాడలో 'సామాజిక న్యాయ మహాశిల్పం' పేరిట 206 అడుగుల ఎత్తు విగ్రహం (పీఠంతో కలిపి) ఉంది. ఇది వైఎస్ జగన్ హయాంలో నిర్మించారు. అమరావతిలో చిన్న స్థాయి విగ్రహం లేదా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారిక సమాచారం లేదు. 2018లో అమరావతిలో 125 అడుగుల విగ్రహం ప్రతిపాదన వచ్చింది. తర్వాత విజయవాడకు మార్చారు. అయితే అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతల్లో ఒకరు కావడం వల్ల ప్రయారిటీ ఇవ్వకపోతే వివక్ష చూపించినట్లు అవుతుందని ప్రభుత్వ పెద్దల్లో కొందరు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అందువల్ల గతంలో తయారు చేసిన ప్రతిపాదనల్లో మార్పులు చేసి స్టడీ సర్కిల్ ను నిర్మించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అమరావతి తాడికొండ నియోజకవర్గంలో ఉంది. ప్రస్తుతం తాడికొండ నియోజకవర్గం ఎస్సీ సామాజిక వర్గాల వారికి రిజర్వు చేశారు. టీడీపీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన ఆలోచన కూడా అమరావతిలో తప్పకుండా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనేది స్పష్టం చేశారు. భారీ విగ్రహం కాకుండా స్టడీ సర్కిల్ లోనే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారు. అయితే ఇంక స్థల కేటాయింపు జరగలేదు.

### కాపు సమాజం నుంచి డిమాండ్

కాపు నాయకులు తమ పెద్దల విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో చర్చలు ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు



అనేక సార్లు కాపులు తమ సామాజిక వర్గం వారి స్మృతి వనం అమరావతిలో ఏర్పాటు చేయాలని కోరారు. కాపు నాయకుడు, యాక్టివిస్ట్ స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేసి ఆయన పేరుతో స్మృతి వనం నిర్మించాలని కాపు సంఘాల నాయకులు కోరుతున్నారు. కాపు జేఏసీ కార్యదర్శి చందు జనార్ధన్ మాట్లాడుతూ రంగా విగ్రహం, శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. కన్నెగంటి హనుమంతు వంటి మహాను భావుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. జర్నలిస్ట్ గా గొప్ప గుర్తింపు తెచ్చుకున్న మానికొండ చలపతి రావు విగ్రహం కూడా ఏర్పాటు చేసేందుకు అర్హమైందని, ఈ విషయాలు ప్రస్తుతం ప్రభుత్వం దృష్టిలో ఉన్నందున సానుకూలమైన ఆలోచన చేయాలని కోరారు. కాపునాడు రాయలసీమ అధ్యక్షుడు అర్జా రామకృష్ణ కూడా కాపు సమాజానికి విగ్రహాల ఏర్పాటు ద్వారా తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.

ప్రస్తుతం కాపు కార్పొరేషన్ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉంది. బీసీ భవనాలు ఏర్పాటు చేస్తున్నందున అందులోనే కాపులకు కూడా చోటు ఉంటుందని బీసీ సంక్షేమ శాఖ చెబుతోంది. అయితే దీనిని బీసీలు వ్యతిరేకిస్తున్నారు. కాపులు బీసీలు కాదనే సత్యాన్ని గుర్తించాలంటున్నారు.

### రెడ్డి, క్షత్రియ, బ్రాహ్మణ సమాజాల డిమాండ్లు

అమరావతిలో స్మృతివనాలు ప్రధానంగా పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్ విగ్రహాల చుట్టూ కేంద్రీకృతమయ్యాయి. ఇతర నాయకుల విగ్రహాలు (పూలే, అంబేద్కర్) ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఈ కుల సంఘాల నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందాయి.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో రెడ్డి, క్షత్రియ, బ్రాహ్మణ సామాజిక వర్గాల నుంచి అనేక మంది ప్రముఖులు స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నారు. వీరు దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర అభివృద్ధికి, సమాజ సంక్షేమానికి తమ సేవలను అందించారు. ఉదాహరణకు స్వాతంత్ర్య సాధించడం, సామాజిక సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం, ఆర్థిక అభివృద్ధి. అమరావతిలో విగ్రహాలు ఏర్పాటు చేయడం గురించి చర్చ జరుగుతున్నదున ప్రభుత్వ నిర్ణయాలు, సామాజిక సమతుల్యతపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం కొన్ని కమ్యూనిటీలకు చెందిన నాయకుల విగ్రహాలు ప్లాన్ చేస్తున్నారు. కానీ వీరికి కూడా అర్హత ఉందని చెప్పవచ్చు. ఎందుకంటే వారి ఆదర్శాలు, సేవలు రాష్ట్రానికి శాశ్వతంగా ప్రేరణగా నిలుస్తాయి.

### రెడ్డిసామాజిక వర్గం ప్రముఖులు

రెడ్డి కమ్యూనిటీ నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ నాయకులు ఉన్నారు. వీరు బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారు.

### ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి

19వ శతాబ్దంలో బ్రిటిష్?లకు వ్యతిరేకంగా మొదటి ప్రముఖ తిరుగుబాటు (1846-47) నడిపిన స్వాతంత్ర్య సమరయోధుడు. కర్నూలు జిల్లాలో పాలెగారు గా ఉండి, భూమి హక్కులు, రైతుల సమస్యల కోసం పోరాడాడు. భారత స్వాతంత్ర్య పోరాటానికి మొదటి రెబెల్?గా ప్రేరణ ఇచ్చాడు. రైతుల హక్కులను పరిరక్షించాడు. సమాజంలో అసమానతలపై పోరాడాడు. ఇది ఆంధ్రప్రదేశ్ రైతు ఉద్యమాలకు మూలం అయింది.

### నీలం సంజీవ రెడ్డి

మాజీ రాష్ట్రపతి (1977-82) ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి (1956-60, 1962-64). స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు శిక్ష అనుభవించాడు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో కీలక పాత్ర, విద్య, భూసంస్కరణల ద్వారా సమాజాన్ని బలోపేతం చేశాడు. ఇది రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి దోహదపడింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని కేవలం ఒక నగరంగానే గతం చరిత్రకుయ కూడా అద్దం పట్టాలి. అందువల్ల ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి, నీజాయితీ పరుడయిన నీలం సంజీవరెడ్డి విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేయడం సబబు అని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఒక ప్రముఖుడొకరు వ్యాఖ్యానించారు.

### డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి

మాజీ ముఖ్యమంత్రి (2004-09). స్వాతంత్ర్య సమరంలో పాల్గొనకపోయినా రాజకీయ నాయకుడిగా రైతులు, పేదల కోసం ఆరోగ్యం (ఆరోగ్యశ్రీ), సాగునీటి పథకాలు ప్రవేశపెట్టాడు. గ్రామీణ అభివృద్ధి, సామాజిక సంక్షేమం ద్వారా మిలియన్ల మంది ప్రజల జీవితాలను మెరుగు పరిచాడు. వీరి సేవలు పరిగణనలోకి తీసుకుంటే అర్హమే. ఎందుకంటే అమరావతి రాజధాని కాబట్టి రాష్ట్ర చరిత్రకు సంబంధించి వివిధ ఘట్టాలలో ప్రముఖపాత్రవహించిన వారి విగ్రహాలు సమాజానికి ప్రేరణగా ఉంటాయని మరొక న్షయకుడు వ్యాఖ్యానించారు. ప్రభుత్వం కొందరి విగ్రహాలు ఏర్పాటు చేసి మరికొందరి విస్మరిస్తే చటటడ్డపేరు వస్తుందని ఆయన హెచ్చరించారు.

క్షత్రియ సామాజిక వర్గం నుంచి ప్రముఖులు

### అల్లూరి సీతారామ రాజు

1922-24లో రాంపా తిరుగుబాటు నడిపిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆదివాసీల హక్కుల కోసం బ్రిటిష్? వారికి వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం చేశాడు. ఆదివాసీ సమాజాన్ని బ్రిటిష్ దోపిడీ నుంచి రక్షించాడు. స్వాతంత్ర్య పోరాటం గిరిజన ఉద్యమాలకు మూలం అయింది. ఇది ఆంధ్రప్రదేశ్ గిరిజన హక్కుల ఉద్యమాలకు ప్రేరణ.

### బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి ప్రముఖులు

బ్రాహ్మణ కమ్యూనిటీ నుంచి అనేక మంది ఫ్రీడమ్ ఫైటర్స్, నాయకులు ఉన్నారు.

### టంగుటూరి ప్రకాశం పంతులు

ఆంధ్ర కేసరి గా ప్రసిద్ధి. ఆంధ్ర స్టేట్ మొదటి ముఖ్యమంత్రి (1953-54). స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. సామాజిక సంస్కరణలు, విద్య, మహిళల హక్కుల కోసం పోరాడాడు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు దోహదపడ్డాడు. ఇది రాష్ట్ర ఐక్యతకు మూలం.

మాజీ రాష్ట్రపతి (1962-67), ఫిలాసఫర్. స్వాతంత్ర్య పోరాటంలో మేధావి గా పాల్గొన్నాడు. విద్యా రంగంలో సంస్కరణలు, భారతీయ తత్వశాస్త్రాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడు. ఇది భారత విద్యా వ్యవస్థను బలోపేతం చేసింది.

### బూర్గుల రామకృష్ణా రావు

హైదరాబాద్ స్టేట్ ముఖ్యమంత్రి (1952-56), స్వాతంత్ర్య సమరయోధుడు. భూసంస్కరణలు, తెలంగాణ విముక్తికి దోహదపడ్డాడు.

వీరి విగ్రహాలు అమరావతిలో ఏర్పాటుకు ప్రస్తుతం స్పెసిఫిక్ ప్లాన్స్ లేవు. కానీ వీరి చారిత్రక ప్రాముఖ్యతను బట్టి అర్హమే. అమరావతి రాజధానిగా ఉన్నందున, ఇటువంటి విగ్రహాలు సమాజ సమతుల్యతను ప్రోత్సహిస్తాయి.

ప్రధానంగా రెడ్డి, క్షత్రియ, బ్రాహ్మణ సమాజాల నుంచి కూడా ప్రభుత్వానికి వినతులు అందాయి. ప్రభుత్వం వీరి విగ్రహాల ఏర్పాటు విషయంలో ఎటువంటి ప్రకటన చేయలేదు. ఆలోచనలు జరుగుతున్నట్లు ప్రభుత్వంలోని కొందరు పెద్దలు చెప్పారు. ఇది ప్రభుత్వ పాలసీలపై ఆధారపడి ఉంటుంది. సమానత్వం కోణంలో అన్ని కమ్యూనిటీలను పరిగణనలోకి తీసుకోవాలి.

# భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత

- తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్-2047ను ఆవిష్కరించిన ప్రభుత్వం
- రాజ్యాంగం.. స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించింది
- హైదరాబాద్ ఇమేజ్ పెంచేలా దీన్ని రూపొందించిన సర్కార్
- ఈ డాక్యుమెంట్ సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంది
- సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా గవర్నర్ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని తెలంగాణ గవర్నర్? జిష్ణుదేవ్? వర్మ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని చెప్పారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్?లోని పరేడ్? గ్రౌండ్?లో జాతీయ పతాకాన్ని గవర్నర్? ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పాల్గొన్నారు. భద్రతా బలగాల నుంచి గవర్నర్? గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

"ప్రజా ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ రైజింగ్? డాక్యుమెంట్?-2047ను ఆవిష్కరించింది. హైదరాబాద్? ఇమేజ్? పెంచేలా దీన్ని రూపొందించింది. ఈ డాక్యుమెంట్ సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంది. రాష్ట్రాన్ని మూడు ఎకానమీ జోన్లుగా ప్రభుత్వం విభజించింది. మూడు కీలక రంగాల కోసం దీన్ని ఏర్పాటుచేస్తోంది. ఏటా డిసెంబర్? 9న తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించాం. రైతులకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్? ఇస్తున్నాం. గతేడాది నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు గిన్నిస్? బుక్?లో చోటు దక్కింది. 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. సన్న వడ్లపై క్వింటాల్?కు రూ.500 చొప్పున బోనస్? చెల్లిస్తున్నాం. ధాన్యానికి బోనస్?గా రైతులకు రూ.1,780 కోట్లు చెల్లించాం. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ.. దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. భూ వివాదాలు పరిష్కరించేలా భూభారతి చట్టం తీసుకొచ్చాం. గ్రూప్?-1, 2, 3 ఉద్యోగాల భర్తీని పూర్తి చేశాం. ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు కల్పించింది" అని గవర్నర్? జిష్ణుదేవ్? వర్మ తన ప్రసంగంలో పేర్కొన్నారు

కాగా.. గత డిసెంబరులో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ప్రపంచ ప్రతినిధుల సమక్షంలో ఈ దార్శనిక పత్రాన్ని ప్రభుత్వం ఆవిష్కరించింది. దేశాభివృద్ధిలో తెలంగాణను కీలక పాత్రధారిగా నిలబెట్టడమే ఈ విజన్--2047 ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్--2047 ప్రణాళికలో భాగంగా అనేక కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపట్టనున్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు (బాపూఘాట్), గ్రీన్?ఫీల్డ్ హైవేలు, డ్రై పోర్టులు, మెట్రో రైలు రెండో దశ, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్లకు అనుసంధానంగా రేడియల్ రోడ్లు, వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ఇందులో భాగం. అలాగే హైదరాబాద్--నాగపూర్, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--విజయవాడ పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి కూడా చేపట్టనున్నారు. ఇవన్నీ 2047 నాటికి తెలంగాణ ఆర్థిక ప్రగతికి బలమైన పునాది వేయనున్నాయి.

రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తూ సాగుకు అండగా నిలుస్తోంది. రూ.2 లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేయడం ద్వారా రూ.20,617 కోట్ల వ్యయంతో సుమారు 26 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చింది. రైతు భరోసా పథకం కింద ఎకరాకు సంవత్సరానికి అందించే సహాయాన్ని రూ.10,000 నుంచి రూ.12,000కు పెంచి సాగు పెట్టుబడిని మరింత



బలోపేతం చేసింది. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. సన్న ధాన్యంపై క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా అందిస్తోంది.

ప్రస్తుత ఖరీఫ్ సీజన్?లో 14.24 లక్షల మంది రైతుల నుంచి 72 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా, ఇప్పటివరకు రూ.17,079.50 కోట్ల చెల్లింపులు జరిగాయి. అదనంగా రూ.1,453 కోట్లను బోనస్ సబ్సిడీగా పంపిణీ చేశారు. బలమైన వ్యవసాయ మౌలిక వసతుల కారణంగా తెలంగాణ దేశంలోనే వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచింది. ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు బియ్యం ఎగుమతి చేస్తూ అంతర్జాతీయ మార్కెట్లలోనూ రాష్ట్రం తన సత్తాను చాటుతోంది.

రైతుల ఆర్థికాభివృద్ధికి స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతలు, మట్టిసార నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు తొలిసారిగా ఫార్మర్ కమిషన్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఉత్పాదకత పెరిగి, రైతులపై రుణ భారం తగ్గనుంది. ఇప్పటివరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్, పోలీస్ రిక్రూట్?మెంట్ బోర్డు తదితర సంస్థల ద్వారా 62,749 మంది యువతకు ఉద్యోగాలు కల్పించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు "డిజిటల్ ఎంప్లాయ్?మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డిఈఈటి)"ను ప్రారంభించారు.

పర్యావరణ పరిరక్షణ దిశగా హెచ్?ఐఎల్?టీ విధానంతో కాలుష్య పరిశ్రమలను నగరం బయటకు తరలించే ప్రక్రియను చేపట్టారు. ముచ్చర్ల, కందుకూరు ప్రాంతాల్లో 30,000 ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తోంది ప్రభుత్వం. ఇది నెట్-జీరో స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనుంది. ఇంకా మూసీ నది పునరుజ్జీవనానికి 55 కి.మీ మాస్టర్ ప్లాన్ రూపొందించారు. చెరువుల ఆక్రమణల నివారణకు హైడ్రా సంస్థను ఏర్పాటు చేశారు. అంబర్?పేట్ బతుకమ్మ కుంటను పునరుద్ధరించడం ద్వారా జల వనరుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా హ్యామ్ మోడల్?లో 12,000 కి.మీ రహదారుల అభివృద్ధికి రూ.11,399 కోట్లు, గ్రామీణ రహదారుల కోసం రూ.16,007 కోట్లు ప్రతిపాదించారు.



# తెలుగు తోటలో గుభాళించిన పద్మాలు



## శాస్త్ర విజ్ఞానం నుంచి సంగీత సరిమళాల వరకు తెలుగు నేలను పరవశింప చేసిన ప్రముఖులు

**2026కి సంబంధించి.. కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి,. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113మందికి పద్మశ్రీ అవార్డులు వచ్చాయి. పద్మశ్రీ వచ్చిన వారిలో 11 మంది తెలుగు వారు ఉన్నారు. ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు(యూఎస్) పద్మభూషణ్ అవార్డుకు ఎంపికయ్యారు. యూజీసీ మాజీ చైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్‌కు ఢిల్లీ కోటాలో పద్మశ్రీ వరించింది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

## పద్మశ్రీ అవార్డులు

### మురళీ మోహన్



1973లో 'జగమే మాయ' చిత్రంతో తెరంగేట్రం చేసిన మురళీ మోహన్, 350కు పైగా చిత్రాల్లో నటించారు. జయభేరి ఆర్ట్స్ పతాకంపై నాణ్యమైన చిత్రాలను నిర్మించారు. పరిశ్రమకు పెద్దగా, ఎందరో కళాకారులకు అండగా నిలిచారు. గతంలో రాజమండ్రి ఎంపీగా ఆయన సేవలందించారు. 'జయభేరి' సంస్థ ద్వారా అనేక స్మరణీయ చిత్రాలు నిర్మించిన మురళీ మోహన్, నిర్మాతగా కూడా విజయాలను అందుకున్నారు. సినిమా కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషించడం, 'మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తనదైన ముద్ర వేశారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఆయన ఉత్సాహం మాత్రం ఇంకా తగ్గలేదు. త్వరలో 86వ ఓడిలోకి అడుగుపెడుతున్న మురళీ మోహన్, ఇప్పటికీ చురుగ్గా ఉండి, మంచి పాత్రలు దొరికితే నటించేందుకు సిద్ధంగా ఉన్నారు. అంతేకాదు, చదువు కోసం పోరాడుతున్న నిరుపేద విద్యార్థులకు చేయూతనిస్తున్నారు.

### సినీనటుడు రాజేంద్ర ప్రసాద్



నాలుగు దశాబ్దాల సినీ కెరీర్‌లో దాదాపు 240 సినిమాల్లో నటించారు రాజేంద్రప్రసాద్. నటుడిగా ఎంత రాణించినా.. దర్శకనిర్మాతలు, ప్రేక్షకుల ఆదరణే అందుకు కారణమని నిర్మొహమాటంగా చెప్పేవ్యక్తి ఆయన. గత ఏడాది మే నెలలో న్యూజెర్సీ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న రాజేంద్రుడు.. తన అవార్డును తెలుగు చిత్ర పరిశ్రమకు అంకితం చేసిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డు అందించనుంది.

### డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

**( పద్మభూషణ్)**



క్యాన్సర్ మరణ శాసనం కాదు... సరైన సమయంలో గుర్తిస్తే ఆ మహమ్మారిని జయించవచ్చని నిరూపించి అంతర్జాతీయంగా ప్రసిద్ధిగాంచిన తెలుగుతేజం, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడును 'పద్మ' పురస్కారం వరించింది.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులను ఆదివారం ప్రకటించింది. వైద్య విభాగంలో డాక్టర్ నోరి దత్తాత్రేయుడును పద్మభూ షణ్‌కు ఎంపిక చేసింది. దీంతో ఆయన చిన్న వయసు నుంచి నడయాడిన కృష్ణాజిల్లా మచిలీపట్నం, మంటాడ, తోట్లవల్లూరు ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

### కృష్ణమూర్తి బాల సుబ్రహ్మణియన్



సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రంగాల్లో విశేష కృషి చేసిన కృష్ణమూర్తి బాలసుబ్రహ్మణి యన్‌కు పద్మ అవార్డు దక్కింది.

### విద్యావిధాన రూపకర్త జగదీశ్‌కుమార్



ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ బిడ్డ ప్రొఫెసర్ మామిడాల జగదీశ్‌కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది. సాహిత్యం, విద్యారంగంలో చేసిన కృషికి గాను ఆయన్ను పద్మశ్రీ పురస్కారానికి ఎంపికచేసింది. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని మామిడాల ఆయన స్వస్థలం. అయితే ఆయన్ను ఢిల్లీ రాష్ట్రం నుంచి కేంద్రం ఈ పురస్కారానికి ఎంపికచేసింది. ఐఐటీ మద్రాస్ నుంచి జగదీష్‌కుమార్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఎంఎస్, పీహెచ్‌డీ పట్టా పుచ్చుకున్నారు. ఢిల్లీ ఐఐటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. కేంద్రం ఆయనను జేఎన్‌యూ వీసీగా నియమించగా, 2016-22 వరకు ఆయన విజయవంతంగా సేవలందించారు. ఆ తర్వాత 2022 -25 వరకు మూడేండ్లపాటు యూజీసీ చైర్మన్‌గా సేవలందించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ అమలు, సెంట్రల్ యూనివర్సిటీల్లో యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశపెట్టడంలో జగదీశ్‌కుమార్ కీలక భూమికను పోషించారు.

### కుమారస్వామి తంగరాజ్



ఈ పేరు అందరికీ తెలియకపోయినా.. జ న్యు పరిశోధన రంగంలో ఆయన పేరు సుపరిచితం. హైదరాబాద్ సీసీఎంబీ శాస్త్రవేత్త డా.కుమారస్వామి తంగరాజ్‌కు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది కేంద్రం. భారతీయ జనాభా జన్యు చరిత్రపై ఆయన మూడు దశాబ్దాలకు పైగా పరిశోధనలు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఆఫ్రికా నుంచి జరిగిన ముట్టమొదటి మానవ వలసలపై పరిశోధన చేశారు. వీటితోపాటుగా అనేక పరిశోధనలు చేస్తూ.. కీలక విషయాలను తెలిపారు . ఆయన కృషిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది.

### పాల్కొండ విజయ్ ఆనంద్‌రెడ్డి



డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి హైదరాబాద్‌లో అత్యుత్తమ ఆంకాలజిస్ట్, క్యాన్సర్ చికిత్సకు ఆయన చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. డాక్టర్ రెడ్డికి ఆంకాలజీలో 30+ సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ప్రస్తుతం, ఆయన హైదరాబాద్‌లోని అపోలో క్యాన్సర్ హాస్పిటల్‌లో డైరెక్టర్ మరియు సీనియర్ కన్సల్టెంట్ ఆంకాలజిస్ట్‌గా పనిచేస్తున్నారు. ఆంకాలజీలో ఆయన విశిష్టమైన కెరీర్ క్యాన్సర్ చికిత్స, పరిశోధన మరియు రోగి సంరక్షణపై ఆయన చూపిన లోతైన ప్రభావం ద్వారా గుర్తించబడింది. ఆయన మానవతావాద ప్రయత్నాలతో కలిపి, ఆయనను భారతదేశంలోని అత్యుత్తమ ఆంకాలజిస్ట్‌గా ఆంకాలజీ రంగంలో నిజమైన మార్గదర్శకుడిగా చేస్తుంది.

### రామారెడ్డి మామిడి



ప్రతి ఒక్కరూ పొదుపు చేయాలని పిలుపునిచ్చి ఊరూరా పొదుపు సంఘాలు ఏర్పాటు చేయించారు. పాడితో మహిళల ప్రగతి సాధ్యమని నమ్మి పాల సహకార సంఘాలు ఏర్పాటు చేసి విజయం సాధించడంలో ప్రధాన భూమిక పోషించిన మామిడి రామారెడ్డి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించింది. ములుకనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘాన్ని పరిశీలించేందుకు ములుకనూర్‌కు వచ్చిన రామారెడ్డి ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలందించేందుకు నడుం బిగించి సహకార వికాస సంస్థ హనుమకొండలో ఏర్పాటు చేశారు. సీడీఎఫ్ సంస్థకు 'స్వకృషి' బ్రాండ్ తీసుకువచ్చిన ఆయనకు ఉమ్మడి జిల్లాతో ఎంతో అనుబంధం ఉంది. సహ వికాస సంస్థ స్థాపకుడిగా రామ రెడ్డి మామిడి.. సహకార సంస్థలను ఏర్పాటు చేసి చాలా మందికి జీవనోపాధిని మెరుగుపరిచారు. పశుపోషణ, పాడి నిర్వహణ, ఆర్థిక పరిపాలన అంశాల్లో రైతులకు శిక్షణ అందించారు. మహిళల నేతృత్వంలోని సహకార సంస్థలను

### గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్



అన్నమయ్య సంకీర్తనల పదార్చనే జీవితంగా నిరంతరం తపించి తన స్వర కీర్తనలతో అలరారింపజేసిన సంగీత తపస్వి గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్‌ని పద్మశ్రీ వరించింది. శ్రీవారి పరమభక్తుడు అన్నమయ్య సంకీర్తనలకు రాగాలనద్ది, వైవిధ్యభరితంగా బాణీలు కట్టి భిన్నమైన స్వర ప్రయోగాలతో సాహిత్య సౌరభంతో అన్నమయ్య కీర్తలను జన బాహుళ్యం చేసిన ఘనాపాటిగా గరిమెళ్ల ప్రసిద్ధి చెందారు. గరిమెళ్ల నిత్యం సంగీతార్చనతో తన ఆధ్యాత్మిక భక్తి పారవశాన్ని చాటుకున్నారు. 2025 మార్చి 9న తిరుపతిలో తన తుదిశ్వాస వరకు నిత్యనూతన మధుర గానంతో సంగీత ప్రియులను అలరిస్తూ, సంగీతోపాసన చేస్తూ నాదయోగిగా పరమపదాన్ని చేరుకున్న ధన్యజీవి, మధుర గాయకుడు, స్వరకర్త, మహా వాగ్గేయకారుడు బాలకృష్ణ ప్రసాద్.

### వెంపటి కుటుంబ శాస్త్రి



పండితులు, విద్వాంసులకు నిలయమైన టేకుపల్లి గ్రామంలో మరో 'పద్మం' వికసించింది. వెంపటి కుటుంబ శాస్త్రి కి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం ప్రకటించడంతో కృష్ణాజిల్లాలోని ఈ గ్రామం మరోసారి వార్తల్లోకి వచ్చింది. మండలంలోని టేకుపల్లిలో వెంపటి జగన్నాథం, రాజ్యలక్ష్మి దంపతుల ఆరుగురు కుమారుల్లో ఒకరు కుటుంబశాస్త్రి. సంస్కృతంలో దిట్ట. ప్రస్తుతం తిరుపతిలో ఉంటున్నారు. దేశంలో ఉన్న ప్రముఖ సంస్కృత విశ్వవిద్యాలయాలు న్యూఢిల్లీ రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్, వారణాసి సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం, గుజరాత్ శ్రీ సోమనాథ్ సంస్కృత విశ్వవిద్యాలయాలకు ఉప కులపతి (వైస్ చాన్స్‌లర్)గా కుటుంబశాస్త్రి పనిచేశారు.



### దీపికారెడ్డి



1965 సెప్టెంబర్ 15న హైదరాబాద్‌లో జన్మించిన దీపికారెడ్డి ప్రముఖ కూచిపూడి నృత్యకారిణిగా పేరుగాంచారు. ఆమె తండ్రి వీఆర్ రెడ్డి .. అదనపు సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాగా పని చేశారు. తల్లి రాధికారెడ్డి కూచిపూడి నృత్యకారిణి. ఆమె తాత నూక రామచంద్రారెడ్డి ప్రఖ్యాత స్వాతంత్ర్య సమ-రయోధుడు. ఆయన నాలుగుసార్లు రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. ఇక దీపికారెడ్డి గడిచిన 50 ఏళ్లలో ఆమె ఎన్నో ప్రత్యేకమైన ప్రదర్శనలు ఇచ్చారు. జాతీయ సంగీత నాటక అకాడమీ అవార్డుతో పాటు నాట్య గురువు అవార్డులు ఆమెకు దక్కాయి. కూచిపూడి నృత్యరంగంలో ఆమె సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది.

### గూడూరు వెంకట్రావు



వైద్యరంగంలో గ్యాస్ట్రోలజిస్ట్‌గా విశేష సేవలందించిన వెంకట్రావ్‌కు పద్మ అవార్డు దక్కింది. ఎన్నో రకాలు శస్త్రచికిత్సలతో పాటు మధుమేహం పై మైక్రో ఎన్‌క్యాప్సులేషన్ పరికరాన్ని కనిపెట్టడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. వైద్యరంగంలో ఆయన చేసిన విశేష కృషికి ఈ అవార్డు దక్కింది.



### గద్దమనుగు చంద్రమౌళి



చంద్రమౌళి గద్దమనుగు ప్రముఖ డీఆర్‌డీవో శాస్త్రవేత్త. 1959 అక్టోబర్‌లో మధిరలో జన్మించారు. ఆకాశ్ మిస్సైల్ రూపకర్తల్లో చంద్రమౌళి గద్దమనుగు కూడా ఒకరు. నాడు ఇండియన్ మిసైల్ మ్యాన్ ఏపీజే అబ్దుల్‌కలాంతో అకాశ్ క్షిపణిని అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఆయన కొన్నేండ్ల పాటు అకాశ్ ప్రాజెక్టుకు డైరెక్టర్‌గానూ, ప్రొగ్రాం డైరెక్టర్‌గానూ పనిచేశారు. దాదాపు 35 ఏళ్లపాటు దేశ రక్షణ రంగానికి ఆయన సేవల్ని అందించారు. ఆయన సేవల్ని గుర్తించిన కేంద్రం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది.

## క్రీడాకారులకు కేంద్ర పౌర పురస్కారాలు

- భారత టెన్నిస్ దిగ్గజానికి దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం
- క్రికెటర్లు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు 'పద్మశ్రీ'



న్యూఢిల్లీ: తన ఆటతీరుతో అంతర్జాతీయస్థాయిలో భారత టెన్నిస్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన విజయ్ అమృత్‌రాజ్‌ను కేంద్ర ప్రభుత్వం సముచితరీతిలో గౌరవించింది. 2026 సంవత్సరానికి ప్రకటించిన కేంద్ర పౌర పురస్కారాల్లో విజయ్ అమృత్‌రాజ్‌కు మూడో అత్యున్నత పౌర పురస్కారం 'పద్మ భూషణ్' లభించింది. ఈసారి క్రీడా విభాగంలో మొత్తం తొమ్మిది మంది 'పద్మ' అవార్డులకు ఎంపికయ్యారు. క్రికెటర్లు రోహిత్ శర్మ (మహారాష్ట్ర), హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ (పంజాబ్)... పారాథ్లెట్ ప్రవీణ్ కుమార్ (ఉత్తరప్రదేశ్), భారత మహిళల హాకీ జట్టు గోల్‌కీపర్ సవితా పూనియా (హరియాణా), హాకీ కోచ్ బల్‌దేవ్ సింగ్ (పంజాబ్), యుద్ధకళల్లో వెటరన్ కోచ్‌లు భగవాన్‌దాస్ రైక్వార్ (మధ్యప్రదేశ్), పజానివెల్ (పుదుచ్చేరి), జార్జియాకు చెందిన రెజ్లింగ్ కోచ్, దివంగత వ్లాదిమిర్ మెస్త్‌విరిష్విలిలకు 'పద్మశ్రీ' అవార్డులు లభించాయి. ఒలింపిక్స్‌లో కాంస్య పతకాలు గెలిచిన భారత రెజ్లర్లు యోగేశ్వర్ దత్, బజరంగ్ పూనియాలకు వ్లాదిమిర్ శిక్షణ ఇచ్చారు. 35 ఏళ్ల సవితా పూనియా భారత హాకీ జట్టుకు 308 మ్యాచ్‌ల్లో గోల్‌కీపర్‌గా వ్యవహరించింది. టోక్యో, రియో ఒలింపిక్స్‌లో పోటీపడింది. మూడుసార్లు అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్‌ఐహెచ్) ఉత్తమ గోల్‌కీపర్‌గా ఎంపికైంది.పారాథ్లెటిక్స్‌లో హైజంప్ ఈవెంట్‌లో ఆడే 22 ఏళ్ల ప్రవీణ్ రెండు ఒలింపిక్ పతకాలు సాధించాడు. టి64 కేటగిరీలో పోటీపడే ప్రవీణ్ 2024 పారిస్ పారాలింపిక్స్‌లో స్వర్ణ పతకం, 2020 టోక్యో పారాలింపిక్స్‌లో రజత పతకం సాధించాడు. గత ఏడాది ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం గెల్చుకున్నాడు. 2022 ఆసియా పారా క్రీడల్లో బంగారు పతకం సొంతం చేసుకున్నాడు.తమిళనాడుకు చెందిన 72 ఏళ్ల విజయ్ అమృత్‌రాజ్ అమెరికాలోని కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు. 1970 నుంచి 1993 వరకు ఆయన ప్రొఫెషనల్ కెరీర్ సాగింది. విజయ్ 15 సింగిల్స్ టైటిల్స్, 13 డబుల్స్ టైటిల్స్ సాధించారు. ఓవరాల్‌గా 405 మ్యాచ్‌ల్లో గెలిచారు. 312 మ్యాచ్‌ల్లో ఓడిపోయారు. 1980లో కెరీర్ బెస్ట్ 18వ ర్యాంక్‌ను అందుకున్నారు. 13,30,503 డాలర్ల ప్రైజ్‌మనీ సంపాదించారు. టెన్నిస్‌లోని నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆయన బరిలోకి దిగారు. 32 సార్లు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో ఆడిన విజయ్ వింబుల్డన్‌లో రెండుసార్లు (1973, 1981), యూఎస్ ఓపెన్‌లో రెండుసార్లు (1973, 1974) క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. 2024లో అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) 'హాల్ ఆఫ్ ఫేమ్'లో చోటు సంపాదించిన విజయ్... ప్రపంచ పురుషుల టీమ్ టెన్నిస్ టోర్నీ డేవిస్‌కప్‌లోనూ ఆకట్టుకున్నారు. డేవిస్‌కప్‌లో రెండుసార్లు (1974, 1987) భారత జట్టు రన్నరప్‌గా నిలవడంలో కీలకపాత్ర పోషించారు. 1983లో 'పద్మశ్రీ' పొందిన విజయ్‌కు 1974లో 'అర్జున అవార్డు' కూడా లభించింది. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్ర టెన్నిస్ సంఘం అధ్యక్షుడిగా ఉన్న విజయ్ హాలీవుడ్ సినిమాల్లోనూ నటించారు. తన నాయకత్వ పటిమతో రోహిత్ శర్మ భారత క్రికెట్ జట్టుకు ఎన్నో గొప్ప విజయాలు అందించాడు. రోహిత్ కెప్టెన్సీలోనే టీమిండియా 2024లో టి20 ప్రపంచకప్ టైటిల్... 2025లో చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ సాధించింది. ఐపీఎల్‌లో రోహిత్ సారథ్యంలో ముంబై ఇండియన్స్ జట్టు ఐదుసార్లు విజేతగా నిలిచింది. 2024లో అంతర్జాతీయ టి20ల నుంచి, 2025లో టెస్టు క్రికెట్ నుంచి రిటైరైన రోహిత్ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. 38 ఏళ్ల రోహిత్ భారత్ తరఫున 67 టెస్టులు ఆడి 4301 పరుగులు... 282 వన్డేలు ఆడి 11,577 పరుగులు... 159 టి20లు ఆడి 4231 పరుగులు సాధించాడు.గత 17 ఏళ్లుగా భారత మహిళల క్రికెట్ జట్టులో సభ్యురాలిగా ఉన్న హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీలో గత ఏడాది టీమిండియా వన్డే వరల్డ్‌కప్ టైటిల్ గెలిచింది. స్వదేశంలో జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికా జట్టును ఓడించిన భారత్ తొలిసారి ఈ ఘనత సాధించింది. 36 ఏళ్ల హర్మన్ ఇప్పటి వరకు 6 టెస్టులు ఆడి 200 పరుగులు... 161 వన్డేలు ఆడి 4409 పరుగులు, 187 టి20లు ఆడి 3784 పరుగులు చేసింది. మూడు ఫార్మాట్‌లలో కలిపి 8 సెంచరీలు, 38 అర్ధ సెంచరీలు సాధించిన హర్మన్ 75 వికెట్లు కూడా పడగొట్టింది.

## పాక్ టీ20 వరల్డ్‌కప్‌పై అనిశ్చితి



బంగ్లాదేశ్‌కు మద్దతుగా టీ20 ప్రపంచకప్‌ను బహిష్కరిస్తామంటూ బెదిరించిన పాకిస్థాన్ ఆదివారం తమ జట్టును ప్రకటించింది. అయితే, తాము టోర్నీలో పాల్గొనేది ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మీద ఆధారపడి ఉంటుందని పీసీబీ ఛైర్మన్ మోసిన్ నఖ్వీ పేర్కొన్నారు. బంగ్లాదేశ్ పట్ల ఐసీసీ వ్యవహరించిన తీరును నిరసిస్తూ ప్రపంచ కప్‌లో తమ జట్టును ఆడించొద్దని పాకిస్థాన్ నిర్ణయం తీసుకునే అవకాశముందట. ఒకవేళ టోర్నీలో పాల్గొన్నా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలని యోచిస్తోందని సమాచారం. ఈ విషయాన్ని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లను శ్రీలంకలో షెడ్యూల్ చేసిన సంగతి తెలిసిందే."తుది నిర్ణయం ప్రధానమంత్రిపై ఆధారపడి ఉంటుంది. అయితే టీ 20 ప్రపంచ కప్‌లో పాల్గొనడానికి ప్రభుత్వం అనుమతించకపోవచ్చనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇది క్రికెట్‌కు సంబంధించిన విషయం మాత్రమే కాదు. ఒక దేశ గౌరవంతో ముడిపడి ఉన్న అంశం. బంగ్లాదేశ్ తన చట్టబద్ధమైన హక్కును కోల్పోయింది. బంగ్లా పట్ల ఐసీసీ వ్యవహరించిన వైఖరితో పాకిస్థాన్ కూడా టోర్నీలో పాల్గొనడంపై పునరాలోచన చేస్తోంది. అంతర్జాతీయ క్రీడల్లో ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదు. ఒకవైపు భారత్‌కు వేదికలను ఎంచుకునే స్వేచ్ఛ ఇచ్చారు. బంగ్లాదేశ్ భద్రతా కారణాలతో వేదికలను మార్చాలంటే తిరస్కరించారు. ఐసీసీ నిజంగా క్రికెట్ ప్రపంచ క్రీడగా అభివృద్ధి చెందాలని కోరుకుంటే అటువంటి ఎంపిక విధానాలకు ముగింపు పలకాలి" అని పాక్ ప్రభుత్వ వర్గాలు **వెల్లడించాయి. పీసీబీ మూడు ఆప్షన్లు!**

టీ20 ప్రపంచ కప్ గురించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మూడు ఆప్షన్లను పరిశీలిస్తోందని అక్కడి మీడియాలో వార్తలొస్తున్నాయి. మొదటిది.. టోర్నీలో ఆడితే అన్ని మ్యాచ్‌ల్లోనూ చేతులకు నల్ల బ్యాండ్‌లు ధరించడం. ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించడం రెండోది. టోర్నీలో తాము సాధించే ప్రతి విజయాన్ని బంగ్లాదేశ్ క్రికెట్ మద్దతుదారులకు అంకితం చేయాలని మూడో ఆప్షన్‌గా పీసీబీ భావిస్తోందట.

# టీ20 ప్రపంచకప్‌కు ముందు భారత్‌కు డబుల్ షాక్..

### తిలక్, సుందర్ గాయాలు



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తిలక్ వర్మ జట్టులోకి తిరిగి రావడంపై కొత్త అప్‌డేట్‌ను వెల్లడించింది. టీ20 సిరీస్‌కు తిలక్ స్థానంలో జట్టులోకి వచ్చిన శ్రేయాస్ అయ్యర్ మిగిలిన రెండు మ్యాచ్‌లకు కూడా జట్టుతోనే ఉంటాడని, అయితే తిలక్ పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాత ఫిబ్రవరి 3న జట్టుతో కలుస్తాడని జట్టు ప్రకటించింది."భారత బ్యాటర్ తిలక్ వర్మ శారీరక శిక్షణను తిరిగి ప్రారంభించాడు మరియు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన పునరావాసంలో స్థిరమైన పురోగతి సాధిస్తున్నాడు. అయితే, పూర్తి మ్యాచ్ ఫిట్‌నెస్‌ను తిరిగి పొందడానికి అతనికి అదనపు సమయం అవసరం అవుతుంది మరియు ప్రస్తుతం జరుగుతున్న ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని చివరి రెండు టీ20లకు అతను అందుబాటులో ఉండడు," అని బీసీసీఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.న్యూజిలాండ్‌తో సిరీస్ ప్రారంభానికి ముందు తిలక్ వర్మకు అయిన గాయం నుండి కోలుకుంటున్నాడని బీసీసీఐ ప్రకటనలో పేర్కొంది. అతను శారీరక శిక్షణను తిరిగి ప్రారంభించాడు మరియు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన పునరావాసంలో స్థిరమైన పురోగతి సాధిస్తున్నాడు.



అయితే, అతను పూర్తిగా కోలుకుని, పూర్తి లయతో మళ్లీ బ్యాటింగ్ ప్రారంభించడానికి కొంత అదనపు సమయం అవసరం.అన్ని పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, శ్రేయాస్ జట్టుతోనే ఉండాలని బీసీసీఐ సెలక్షన్ కమిటీ సిఫార్సు చేసింది. టీ20 ప్రపంచ కప్ జట్టులోని ఇద్దరు ఆటగాళ్లు గాయపడ్డారు టీ20 ప్రపంచ కప్‌కు ముందు భారత్‌కు రెండు ఎదురుదెబ్బలు తగిలాయి, తిలక్ వర్మ మరియు వాషింగ్టన్ సుందర్ గాయపడ్డారు. గాయం కారణంగా తిలక్ సిరీస్ నుండి వైదొలిగాడు మరియు అతని స్థానంలో శ్రేయాస్ అయ్యర్ జట్టులోకి వచ్చాడు. సుందర్ వన్డే సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో గాయపడి టీ20ల నుండి వైదొలిగాడు. అతని స్థానంలో రవి బిష్ణోయ్ జట్టులోకి వచ్చాడు. భారతదేశం యొక్క టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్ భారతదేశం ఫిబ్రవరి 4న దక్షిణాఫ్రికాతో ఒక వార్మప్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత, ఫిబ్రవరి 7న అమెరికాతో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత జట్టు ఫిబ్రవరి 12న నమీబియాతో, ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో తలపడుతుంది. మెన్ ఇన్ బ్లూ తమ ప్రచారాన్ని ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్‌తో జరిగే మ్యాచ్‌తో ముగిస్తుంది.

**భారతదేశం యొక్క నవీకరించబడిన టీ20 జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), శ్రేయాస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), రింకు సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రవి బిష్ణోయ్.

# భారత క్రికెట్‌కు శోకం..

### ఐ.ఎస్. బింద్రా మృతి



భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్ మరియు భారత క్రికెట్ వర్గానికి చెందిన ఇతర సభ్యు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మాజీ అధ్యక్షుడు ఇందర్‌జిత్ సింగ్ బింద్రాకు ఆయన 84వ ఏట తన నివాసంలో నివాళులర్పించారు. బింద్రా 1993 నుండి 1996 వరకు బీసీసీఐ అధ్యక్షుడిగా పనిచేశారు.బింద్రా దేశ క్రికెట్ పరిపాలనలో ఒక కీలక వ్యక్తి మరియు పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ (పీసీఏ)కు చాలా సంవత్సరా నాయకత్వం వహించారు. పీసీఏలో ఆయన పదవీకాలం 1978 నుండి 2014 వరకు మూడు దశాబ్దాల పాటు కొనసాగింది. చాలా మంది మాజీ భారత క్రికెటర్లు, అలాగే ఐసీసీ ఛైర్మన్ జై షా, ఐఎస్ బింద్రా మృతికి సంతాపం తెలిపారు.

**ఐఎస్ బింద్రాకు నివాళుల వెల్లువ**

నిఐ.ఎస్. బింద్రా గారి మరణం గురించి విని చాలా బాధపడ్డాను. ఆట యొక్క గొప్ప నిర్వాహకుడు, ఆయన ప్రభావాన్ని నేను చాలా చిన్న వయస్సు నుండే చూశాను. భారత క్రికెటకు ఆయన చేసిన కృషి మరియు దూరదృష్టి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి,ు అని యువరాజ్ ఎక్స్‌లో రాశారు.నిభారత క్రికెట్ పరిపాలనలో ఒక దిగ్గజం. బీసీసీఐ మరియు పీసీఏ మాజీ అధ్యక్షుడు ఐ.ఎస్. బింద్రా మరణం పట్ల మా ప్రగాఢ సానుభూతి,ు అని ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్ తమ సోషల్ మీడియాలో మాజీ బీసీసీఐ అధ్యక్షుడికి నివాళులర్పిస్తూ రాసింది.Cవ్యక్తిగతంగా, ఆయన నాకు తండ్రి లాంటి వారు, జీవితంలో సరైన పని చేయడానికి నన్ను నిరంతరం ప్రోత్సహించేవారు. ఆయన జ్ఞానం మరియు దయ కేవలం కెరీర్‌లనే కాదు, జీవితాలను కూడా తీర్చిదిద్దాయి. ఇది నాకు చాలా వ్యక్తిగత నష్టం. మిమ్మల్ని నిజంగా భర్తీ చేయగలవారు ఎవరూ ఉండరు సార్. మీరు దూరమైనప్పటికీ, మీరు మా అందరిపై చూపిన ప్రభావం శాశ్వతంగా ఉంటుంది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి సార్,ు అని భారత మాజీ మరియు పంజాబ్ క్రికెటర్ హర్భజన్ సింగ్ ఎక్స్‌లో రాశారు.

**ఐసీసీ ఛైర్మన్ కూడా నివాళులర్పించారు**

ఐసీసీ ఛైర్మన్ జై షా కూడా ఐఎస్ బింద్రాకు నివాళులర్పించి, తన సంతాపం తెలిపారు.నిబీసీసీఐ మాజీ అధ్యక్షుడు మరియు భారత క్రికెట్ పరిపాలనలో దిగ్గజం అయిన శ్రీ ఐ.ఎస్. బింద్రా మరణం పట్ల ప్రగాఢ సానుభూతి. ఆయన వారసత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తినివ్వాలి. ఓం శాంతి,ు అని ఆయన తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.ఒక నిర్వాహకుడిగా తన పదవీకాలంలో, బింద్రా స్థానికంగా మరియు అంతర్జాతీయంగా క్రికెట్ నిర్వహణ మరియు మౌలిక సదుపాయాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపారు. క్రికెట్‌కు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 2025లో పీసీఏ ఆయనను సత్కరించింది, ఎస్. బింద్రా స్టేడియానికి ఆయన పేరు పెట్టారు. అంతేకాకుండా, భారత క్రికెట్ పరిపాలనపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా చెప్పే వ్యక్తిగా బింద్రా ప్రసిద్ధి చెందారు. ఎన్. శ్రీనివాసన్?కు సంబంధించిన ఐపీఎల్ 2013 అవినీతి కుంభకోణాన్ని పరిష్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. క్రీడా పరిపాలనా సంస్థలో సలహాదారుగా పనిచేస్తున్నప్పుడు, బహుళ-దేశాల టోర్నమెంట్?ను నిర్వహించడానికి ఐసీసీ హక్కులను భారతదేశం పొందడంలో ఆయన నిర్ణయాత్మక పాత్ర పోషించారు.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ భారత ఆశలు ముగింపు



మెల్‌బోర్న్ పార్క్‌లో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ మూడవ రౌండ్‌లో యూకీ భాంబ్రి మరియు ఆండ్రీ గోరాన్సన్ జోడీ నిష్క్రమించడంతో ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026లో భారత పోరాటం ముగిసింది. ఈ ఇండో-స్వీడిష్ ద్వయం హోరాహోరీగా జరిగిన పోరులో బ్రెజిల్‌కు చెందిన నాన్-సీడెడ్ జోడీ ఓర్లాండో లూజ్ మరియు రాఫెల్ మాటోస్ చేతిలో 6-7(7), 3-6 తేడాతో ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్ గంటకు పైగా సాగినా, చివరికి ఇండో-స్వీడిష్ జోడీ విజయం సాధించలేకపోయింది. భాంబ్రి మరియు గోరాన్సన్ తొలి సెట్‌లో గట్టి పోటీ ఇచ్చినా, రెండో సెట్‌లో ప్రత్యర్థుల చేతిలో పూర్తిగా వెనుకబడ్డారు. భాంబ్రి ఓటమితో, మెల్‌బోర్న్ పార్క్‌లో భారతదేశ పోరాటం ముగిసింది. అంతకుముందు, అమెరికాకు చెందిన నికోల్ మెలిచార్-మార్టినెజ్‌తో కలిసి ఆడుతున్నప్పుడు ఓటమి పాలవడంతో అతను మిక్స్‌డ్ డబుల్స్ నుండి కూడా నిష్క్రమించాడు. అలాగే, ఎన్ శ్రీరామ్ బాలాజీ కూడా నీల్ ఓబర్‌లీట్నర్‌తో జతకట్టి పురుషుల డబుల్స్ ఈవెంట్‌లో రెండో రౌండ్‌లోనే నిష్క్రమించాడు. అంతేకాకుండా, జూనియర్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత భాగస్వామ్యం శనివారం నాడు మాయా రాజేశ్వరన్ మరియు అర్నవ్ పాపర్కర్‌ల మొదటి రౌండ్ నిష్క్రమణతో ముగిసింది.

**ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారతీయులు**

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో, ముఖ్యంగా మిక్స్‌డ్ డబుల్స్‌లో భారతదేశానికి గొప్ప చరిత్ర ఉంది. లియాండర్ పేస్ వేర్వేరు భాగస్వాములతో మూడు టైటిళ్లను గెలుచుకున్నాడు మరియు చెక్ రిపబ్లిక్‌కు చెందిన రాడెక్ స్టెపానెక్‌తో కలిసి పురుషుల డబుల్స్‌లో ఒక టైటిల్ గెలుచుకున్నాడు. మహేష్ భూపతి మరియు సానియా మీర్జా రెండు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను గెలుచుకోగా, రోహన్ బోపన్న కూడా ఒక టైటిల్ గెలుచుకున్నాడు. రోహన్ బోపన్న 2024 ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను సొంత ప్రేక్షకుల ముందు ఆడుతున్న మాథ్యూ ఎబ్డెన్‌తో కలిసి గెలుచుకున్నాడు. అయితే, సింగిల్స్‌లో భారతదేశం ఇంకా చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేదు. సానియా మీర్జా 2005 మరియు 2008లో మూడవ రౌండ్‌కు చేరుకుంది, ఇది ఆస్ట్రేలియన్ ఓపెన్ సింగిల్స్‌లో ఒక భారతీయ క్రీడాకారిణి చేసిన అత్యుత్తమ ప్రదర్శన.

# టీ20 లీగ్ చరిత్రలో సరికొత్త రికార్డు..

### పెర్త్ స్కార్చర్స్ ఆరో టైటిల్



బిగ్‌బాష్ లీగ్ ఫ్రాంచైజీ పెర్త్ స్కార్చర్స్ ఫ్రాంచైజీ టీ20 లీగ్ల చరిత్రలో ప్రపంచ రికార్డు నెలకొల్పింది. 2025-26 ఎడిషన్ విజేతగా నిలవడం ద్వారా ఆరోసారి బీబీఎల్ టైటిల్ను ఎగరేసుకుపోయిన ఈ ఫ్రాంచైజీ.. ఓ టీ20 లీగ్లో అత్యధిక టైటిళ్లు గెలిచిన ఫ్రాంచైజీగా చరిత్ర సృష్టించింది. తాజా టైటిల్కు ముందు స్కార్చర్స్ ఐదు టైటిళ్లతో ఐపీఎల్ ఫ్రాంచైజీలైన చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్తో సమంగా ఉండింది. సీఎస్కే 2010, 2011, 2018, 2021, 2023 ఎడిషన్ల ఐపీఎల్ టైటిళ్లు సాధించగా.. ముంబై ఇండియన్స్ 2013, 2015, 2017, 2019, 2020 ఎడిషన్లలో ఐపీఎల్ టైటిళ్లు ఎగరేసుకుపోయింది.స్కార్చర్స్ విషయానికొస్తే.. తాజా బీబీఎల్ టైటిల్తో ఈ ఫ్రాంచైజీ గుర్తింపు పొందిన టీ20 లీగ్ల చరిత్రలో అత్యంత విజయవంతమైన ఫ్రాంచైజీగా నిలిచింది. ఈ ఫ్రాంచైజీ 2014, 2015, 2017, 2022, 2023, 2026 ఎడిషన్లలో బీబీఎల్ టైటిళ్లు సాధించింది. జనవరి 25 జరిగిన ఫైనల్లో స్కార్చర్స్ సిడ్నీ సిక్సర్స్ను 6 వికెట్ల తేడాతో ఓడించి, ఆరోసారి ఛాంపియన్షిప్ను కైవసం చేసుకుంది.

**బిగ్బాష్ లీగ్ 2025-26 ఫైనల్ విషయానికొస్తే..** తొలుత బ్యాటింగ్ చేసిన సిడ్నీ సిక్సర్స్.. జై రిచర్డ్స్ (4-0-32-3), డేవిడ్ పేన్ (4-0-18-3), మహ్లి బియర్డ్మన్ (4-0-29-2), ఆరోన్ హార్డీ (3-0-16-1), కూపర్ కన్నోలీ (3-0-14-0) ధాటికి 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. సిక్సర్స్ ఇన్నింగ్స్లో స్టీవ్ స్మిత్, జోష్ ఫిలిప్, కెప్టెన్ మోసస్ హెన్రిక్స్ తలో 24 పరుగులు చేయగా.. జోయల్ డేవిస్ 19, లచ్లాన్ షా 14 పరుగులు చేశారు. మిగతా ఆటగాళ్లంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు.అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనను స్కార్చర్స్ ఆచితూచి ప్రారంభించింది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (44), ఫిన్ అలెన్ (36) నిదానంగా ఆడినా, లక్ష్యానికి దగ్గర చేశారు. మిగతా కార్యక్రమాన్ని జోష్ ఇంగ్లిస్ (29 నాటౌట్) పూర్తి చేశాడు. ఇంగ్లిస్ సిక్సర్తో మ్యాచ్ను ముగించాడు. మరో 15 బంతులు మిగిలుండగానే స్కార్చర్స్ విజయతీరాలకు చేరింది. సిక్సర్స్ బౌలర్లలో సీన్ అబాట్ (4-0-19-2), మిచెల్ స్టార్క్ (4-0-33-1), జాక్ ఎడ్వర్డ్స్ స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు.

**టీ20 లీగ్ల చరిత్రలో అత్యంత విజయవంతమైన ఫ్రాంచైజీలు**

పెర్త్ స్కార్చర్స్ (బిగ్బాష్ లీగ్)- 6, ముంబై ఇండియన్స్, సీఎస్కే (ఐపీఎల్)- 5
కొమిలా విక్టోరియన్స్ (బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్)- 4 , జాఫ్నా కింగ్స్ (లంక ప్రీమియర్ లీగ్)- 4
ఇస్లామాబాద్ యునైటెడ్, లాహోర్ ఖలందర్స్ (పాకిస్తాన్ సూపర్ లీగ్)- 3
ఓవల్ ఇన్విన్సిబుల్స్ (హండ్రెడ్ లీగ్)- 3
సన్రైజర్స్ ఈస్ట్రన్కేప్ (సౌతాఫ్రికా టీ20 లీగ్)- 3
ముంబై ఇండియన్స్, సీఎస్కే (ఛాంపియన్స్ లీగ్ టీ20)- 2
ఎంఐ న్యూయార్క్ (మేజర్ లీగ్ క్రికెట్)- 2

సూర్య www.suryaa.com

# సినిమా



## మాస్ మహారాజా 'ఇరుముడి' పోస్టర్

మాస్ మహారాజా రవితేజ తన 77వ చిత్రం కోసం దర్శకుడు శివ నిర్వాణతో జతకట్టారు. ఈ చిత్రాన్ని ప్రముఖ పాన్-ఇండియా బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. రవితేజ పుట్టినరోజును సందర్భంగా, మేకర్స్ ఈరోజు ఈ చిత్రం టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి పవర్ఫుల్ 'ఇరుముడి' అనే టైటిల్ పెట్టారు. ఈ టైటిల్ ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉంది, ఇది అయ్యప్ప స్వామి దీక్షని సూచిస్తోంది. అద్భుతమైన ఫస్ట్ లుక్లో రవితేజ సాంప్రదాయ అయ్యప్ప మాల దుస్తులు ధరించిన శక్తివంతమైన ఆధ్యాత్మిక అవతార్‌లో కనిపించారు. భక్తులతో నిండిన వేడుక ఊరేగింపులో, గొప్ప ఆనందోత్సాహాలతో కనిపించడం ఒక ట్రాన్స్ లాంటి వాతావరణాన్ని క్రియేట్ చేసింది. రవితేజ పాపని ఎత్తుకుని చిరునవ్వుతో కనిపించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రవితేజ తన ఆనందాన్ని షేర్ చేశారు "జీవితంలో సరైన సమయంలో కొన్ని కథలు మనల్ని ఎంచుకుంటాయి. అలాంటి ఒక కథలో మళ్ళీ భాగమైనందుకు అదృష్టంగా భావిస్తున్నాను, నమ్మకమే మార్గదర్శకంగా సాగుతున్నాను.

### విష్ణు మోహన్ దర్శకత్వంలో

## హీరోగా మోహన్ లాల్



మోహన్లాల్ కథానాయకుడిగా శ్రీ గోకులం మూవీస్ బ్యానర్పై నిర్మాత గోకులం గోపాలన్ నిర్మిస్తున్న కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. జాతీయ అవార్డు గెలుచుకున్న తన తొలి చిత్రం 'మెప్పాడియన్'తో బలమైన ముద్ర వేసిన విష్ణు మోహన్ ఈ చిత్రానికి కథ అందించి దర్శకత్వం వహించనున్నారు. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఎల్. 367, శ్రీ గోకులం మూవీస్ చరిత్రలోనే బిగ్గెస్ట్ మూవీ. భారీ కాన్వాస్తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఫారిన్, బాలీవుడ్ ప్రముఖ నటీనటులు, అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు కలిసి పనిచేయనున్నారు. చిత్ర బృందం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. నటీనటులు, సాంకేతిక నిపుణుల గురించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తారు. ప్రస్తుతం శ్రీ గోకులం మూవీస్ నిర్మాణంలో సురేష్ గోపి నటించిన ఒట్టకొంబన్, జయరామ్-కాళిదాస్ జయరామ్ ఆశకల్ ఆయిరం, జయసూర్య నటించిన కథనార్, నివిన్ పౌలీ-బి ఉన్నికృష్ణన్ చిత్రం, ఎంంస్ జె సూర్య దర్శకత్వం వహించిన కిల్లర్ వంటి అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు ఉన్నాయి.

### 'ఓ..! సుకుమారి'

## నుంచి యాదగిరిగా తిరువీర్



తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తమ గత చిత్రాలతో బ్లాక్బస్టర్ విజయాలు అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరూ కలిసి విలేజ్ ఎంటర్టైనర్ 'ఓ.! సుకుమారి' చేస్తున్నారు. నూతన దర్శకుడు భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత ఈ బ్యానర్ లో రూపొందుతన్న చిత్రమిది. ఇప్పటికే దామిని పాత్రలో ఐశ్వర్య రాజేష్ ఫస్ట్ లుక్కు విడుదల చేసిన మేకర్స్, ఇప్పుడు తిరు వీర్ ఫస్ట్ లుక్కు రిలీజ్ చేశారు.

ఫస్ట్ లుక్లో తిరు వీర్ రగ్గడ్, మాస్సీ విలేజ్ క్యారెక్టర్గా యాదగిరిగా పరిచయమయ్యారు. విలేజ్ లో నడుచుకుంటూ వస్తున్న ఆయన లుక్ వెంటనే అటెన్షన్ గ్రాబ్ చేస్తుంది. స్లీవ్లెస్ బనియన్, కట్టుకున్న లుంగీ, భుజాలపై వేసుకున్న తువ్వాలు మొత్తంగా ఒక ఎర్తీ, అన్ఫిల్టర్డ్ ఫీల్ను క్యాప్చర్ చేశాయి. కర్లీ హెయిర్, గడ్డం, నోట్లో టూత్బ్రష్ వంటి డీటెయిల్స్ క్యారెక్టర్కు రా, లైవ్డ్-ఇన్ ఆథెంటిసిటీని తీసుకొచ్చాయి. ఇక ఆయన నడక, బాడీ లాంగ్వేజ్ మొత్తం యాదగిరి అటిట్యూడ్ను స్ట్రాంగ్గా ప్రొజెక్ట్ చేస్తూ, ఫస్ట్ లుక్తోనే క్యారెక్టర్పై క్యూరియాసిటీని పెంచాయి.

## సుడిగాలి సుధీర్ (గోట్)

### నుంచి లిరికల్ వీడియో



ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోన్న ఈ చిత్రం ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన టీజర్కు, సాంగ్స్కు అనూహ్య రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం నుంచి రైజ్ ఆఫ్ గణ అనే లిరికల్ వీడియోను సోమవారం విడుదల చేసింది చిత్రయూనిట్. ఇటీవల సీఎమ్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓ ఈవెంట్లో ఈ వీడియో సాంగ్ను విడుదల చేశారు. లియోన్ జేమ్స్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ సంగీతం అందించారు. చిత్రంలో హీరో క్యారెక్టరైజేషన్ను తెలిపే విధంగా ఎంతో పవర్ఫుల్ మాస్గా ఈ సాంగ్గా ఉండబోతుంది. పాటలో ఉన్న విజువల్స్, సాహిత్యం కూడా అందర్ని ఆకట్టుకుంటుంది. నిర్మాత మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. టెక్నికల్గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది.

## ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ "స్కై"



మురళీ కృష్ణంరాజు, శృతి శెట్టి, ఆనంద్ ప్రధాన పాత్రల్లో వేలార్ ఎంటర్ టైన్ మెంట్ స్టూడియోస్ బ్యానర్ పై నాగిరెడ్డి గుంటక, శ్రీలక్ష్మి గుంటక, మురళీ కృష్ణంరాజు, పృధ్వీ పెరిచర్ల నిర్మిస్తున్న సినిమా "స్కై". పృధ్వీ పెరిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంతో శివ ప్రసాద్ అనే కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఇండస్ట్రీకి పరిచయమవుతున్నారు. "స్కై" సినిమా ఫిబ్రవరి 6న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "స్కై" సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే - ఫ్రెండ్స్ మధ్య జరిగే సరదా సన్నివేశాలతో ట్రైలర్ మొదలవుతుంది. హీరో హీరోయిన్స్ మధ్య పరిచయం ప్రేమగా మారడం, వారి ప్రేమలోని ఎమోషన్ ఆకట్టుకునేలా చిత్రీకరించారు. హీరోయిన్ క్యారెక్టర్ స్ట్రాంగ్ గా డిజైన్ చేసినట్లు ట్రైలర్ తో తెలుస్తోంది. హీరో పర్సనల్ లైఫ్ ఫ్లాష్ బ్యాక్ హార్ట్ టచింగ్ గా ఉంది. కొన్ని అపార్థాలతో హీరో హీరోయిన్ ప్రేమలోనూ కొన్ని విబేధాలు వస్తాయి. ఈ జంట ఎలా తిరిగి ఒక్కటయ్యారు ?, హీరో పర్సనల్ లైఫ్ లో తండ్రితో ఉన్న ఫ్లాష్ బ్యాక్ ట్రాజెడీ ఏంటి? అనేది తెరపై చూడాలి.

### నాకు 'పద్మశ్రీ' పురస్కారం రావడం

## నా అదృష్టం

### రాజేంద్ర ప్రసాద్



భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారత ప్రభుత్వం పద్మ అవార్డు గ్రహీతల పేర్లు విడుదల చేయడం జరిగింది. వారిలో ఒకరు మన తెలుగువారు నటకిరీటి రాజేంద్రప్రసాద్ ఉండటం మనందరికీ గర్వకారణం. ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా జిల్లా నుండి తెలుగు చిత్ర పరిశ్రమకు వచ్చి 1977లో స్నేహం అనే చిత్రంతో మొదలుకొని నేటి వరకు ఎన్నో చిత్రాలలో పాత్రలో పోషిస్తూ తనదైన గుర్తింపు పొందారు. తనకు పద్మశ్రీ అవార్డు రావడంతో ఈ విధంగా రాజేంద్రప్రసాద్ స్పందించారు. "నా ప్రాణానికి ప్రాణమైన తెలుగు ప్రేక్షక దేవుళ్ళందరికీ నమస్కారం. నా జీవితంలో ఎంతో సంతోషకరమైన రోజు. భారత ప్రభుత్వం నాకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది అని తెలిసినప్పటినుండి నా కళ్ళు ఆనందంతో నిండిపోయాయి. ఒక నటుడిని గుర్తించి ఇంతటి గొప్ప గౌరవాన్ని అందించిన భారత ప్రభుత్వానికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. అలాగే నా పేరుని ఈ పురస్కారానికి సిఫార్సు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, పెద్దలందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు. కానీ నిజం చెప్పాలంటే అవార్డు నాది కాదు, మీది. 48 ఏళ్లుగా నన్ను ఒక నటుడి గానే కాకుండా, మీ ఇంట్లో ఒక మనిషిగా, మీలో ఒకటిగా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు. నేను నవ్వించిన, ఏడిపించిన, మా రాజేంద్రప్రసాద్ అని మీరు చూపించిన ఆప్యాయత నాకు దక్కిన నిజమైన అదృష్టం అంటూ ముగించారు.

## ఓం శాంతి శాంతి శాంతి

### ' లో శాంతి క్యారెక్టర్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది- ఈషా రెబ్బా



మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్ లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్ టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః. ఈషా రెబ్బా హీరోయిన్ గా నటిస్తున్నారు. ఎ.ఆర్. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఓం శాంతి శాంతి శాంతిః జనవరి 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈషా రెబ్బా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**కొంత గ్యాప్ తర్వాత మీ నుంచి సినిమా వస్తుంది.. ఈమధ్య కథల విషయంలో సెలెక్టివ్ గా ఉంటున్నారా?**

కొంచెం గ్యాప్ వచ్చిన మాట నిజమే. నా లాస్ట్ మూవీ సినిమా సరిగ్గా వర్కౌట్ కాలేదు. నాలి చెప్పిన కథ, పాత్ర సినిమాలో ఫైనల్ గా ఉంటుందని నమ్మకం కుదిరిన తర్వాతే చేద్దామని అనుకున్నాను. అలా నమ్మకంగా కుదిరిన కథ ఇది.

ఇది రీమేక్ కదా ఈ అవకాశం వచ్చినప్పుడు ఎలా అనిపించింది?

చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమా ఒరిజినల్ నాకు చాలా ఇష్టం. అందులో హీరోయిన్ క్యారెక్టర్ నాకు చాలా నచ్చుతుంది. ఇది అందరూ యూనివర్సల్ గా కనెక్ట్ అయ్యే స్టోరీ. మన తెలుగు నేటివిటికి తగ్గట్టు కథలో పాత్రల్లో చాలా మార్పులు చేశారు. ఇందులో ఉండే ఎమోషన్స్ అందరు కూడా కనెక్ట్ అయ్యేలాగా ఉంటాయి. సినిమా చూస్తున్నప్పుడు రీమేక్ అనే ఫీలింగ్ రాదు. ఇందులో అన్ని క్యారెక్టర్స్ కి ఆడియన్స్ రిలేట్ అవుతారు.

-నాకు శాంతి క్యారెక్టర్ చేయడం చాలా ఎక్సైటింగ్ గా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ చేయాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నాను. కెరీర్ లో ఒక్కసారైనా ఇలాంటి పాత్ర వస్తే చేయాలని అనుకునేదాన్ని. ఈ సినిమాతో ఆ కోరిక తీరింది. ఈ సినిమాకి హండ్రెడ్ పెర్సెంట్ ఎఫర్ట్ పెట్టాను.

-ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇందులో మెయిన్ కాన్ఫ్లిక్ట్ ని చాలా ఫన్నీగా అలాగే ఎంటర్టైనింగ్ గా చెప్పడం జరిగింది. ఎక్కడ కూడా మెసేజ్ ఇచ్చినట్లుగా ఉండదు.

**ట్రైలర్ లో చెంప దెబ్బలు కనిపించాయి.. నిజంగానే కొట్టారా?**

కొంచెం యాక్షన్ ఉన్న సినిమాలని ఇష్టపడతాను. ఇందులో చెంప దెబ్బలు ఉన్నాయి. ఒక దెబ్బ చెంపకి తగిలేలా ఉండాలి. చట్నీ చెంపకి అంటుకునేలా ఒక సీన్ ఉంది. అది రావాలంటే ఖచ్చితంగా కొట్టాల్సిందే. ఆ రకంగా నిజంగానే గట్టిగా ఒక చెంప దెబ్బ తగిలింది( నవ్వుతూ). ఆ సీన్ లో నా కళ్ళల్లో వచ్చిన నీళ్లు రియల్. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్ ఉంది. ఆ సీన్ లో తరుణ్ కి నాకు ఇద్దరికీ దెబ్బలు తగిలాయి. కోవిడ్ సమయంలో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నాను.

**గోదారి యాస పలకడం ఎలా అనిపించింది?**

నాకు యాస విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే మా అమ్మగారిది రాజమండ్రి. నేను సమ్మర్ హాలిడేస్ కి ప్రతిసారి అక్కడికి వెళ్ళేదాన్ని. అయితే తరుణ్ గారికి యాస ఒక ఛాలెంజ్. ఆయన చాలా యాస కోసం చాలా శ్రమించారు. ఎందుకంటే ఇప్పటివరకు అయినా తెలంగాణ తప్పితే మరో యాస పాత్రలు చేయలేదు. ఈ సినిమాకు మాత్రం చాలా కష్టపడ్డారు. అవుట్ ఫుట్ చాలా అద్భుతంగా వచ్చింది. తెరపై మీకు ఓంకార్ నాయుడు పాత్ర మాత్రమే కనిపిస్తుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044